


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త




epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఒంగోలు

: fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

16-10-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 255 పేజీలు: 12 వెల: 6.50






GST కార్డ్: మీరు ఎంత ఆదా చేశారో తెలుసుకోండి

GST 2.0 సంస్కరణల ఉత్సవ్ కార్యక్రమం మరియు
అభివృద్ధి కార్యక్రమాల కోసం కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్‌కు విచ్చేస్తున్న..

గౌ॥ భారత ప్రధాని

## శ్రీ నరేంద్ర మోదీ గారికి

గౌ॥ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

## శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు

## మరియు ఆంధ్ర రాష్ట్ర ప్రజల సహృదయ సుస్వాగతం!

16 అక్టోబర్ 2025, సాయంత్రం 4 గంటలకు రాగమయూరి గ్రీన్‌హిల్స్‌లో

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ బహిరంగ సభ

### ప్రధాని పాల్గొనే కార్యక్రమాలు

గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారిచే రూ.13,429 కోట్లు విలువైన ప్రాజెక్టుల
శంకుస్థాపన । ప్రారంభోత్సవాలు । జాతికి అంకితం

### శంకుస్థాపనలు

- కర్నూలులో రూ.2,886 కోట్ల విద్యుత్ ప్రాజెక్టులు
- కర్నూలు జిల్లా, ఓర్వకల్లులో రూ.2,786 కోట్ల పారిశ్రామిక కేంద్రం
- కడప జిల్లా, కొప్పర్తిలో రూ.2,136 కోట్ల పారిశ్రామిక కేంద్రం
- రూ.677 కోట్లతో చేపడుతున్న రైల్వే ప్రాజెక్టులు
- రూ.964 కోట్లతో చేపడుతున్న సబ్బవరం-షీలా నగర్ రోడ్డు

### ప్రారంభోత్సవాలు

- రూ.1,142 కోట్లతో చేపట్టిన 6 రహదారి ప్రాజెక్టులు
- కృష్ణాజిల్లా, నిమ్మలూరులో రూ.362 కోట్లతో చేపట్టిన రక్షణ పరికరాల ఉత్పత్తి ప్రాజెక్టు
- రూ.200 కోట్లతో చిత్తూరులో చేపట్టిన ఇండేన్ బాట్లింగ్ ప్లాంట్

### జాతికి అంకితం

- రూ.546 కోట్లతో చేపట్టి పూర్తిచేసిన రైల్వే ప్రాజెక్టులు
- రూ.1,730 కోట్లతో నిర్మించిన 422 కి.మీ.ల శ్రీకాకుళం-అంగుల్ సహజ వాయు పైప్‌లైన్

జారీచేసినవారు: సంచాలకులు, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

జీఎస్టీ లాభాలకు ధన్యవాదాలు - ప్రధాని, ముఖ్యమంత్రి కృషికి అభినందనలు

16-10pg2exHMNWJQEK 2_16-10pg2exHMNWJQEK.qxd 10/16/2025 12:28 AM Page 1





బుధవారం శ్రీశైలంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు



శ్రీశైలంలోని బహిరంగ సభ ప్రాంతంలో టిడిపి, జనసేన, బిజెపి పతాకాలు



ముస్తాబైన ప్రధాని మోడీ బహిరంగసభ వేదిక

# బెంగళూరులో గుంతల రోడ్లు ట్రాఫిక్ జామ్

## ఆస్తిపన్ను కట్టేదిలేదంటూ ప్రజల ఆగ్రహం

**బెంగళూరు, అక్టోబర్ 15:** భారీ వర్షాలు, నిర్వహణ లోపాలతో కర్ణాటక రాజధాని బెంగళూరులో గుంతల మయమైన రోడ్లపై సర్వత్రా చర్చ జరుగుతోంది. నిత్యం ట్రాఫిక్ జామ్‌లు, గుంతలు నిండిన రోడ్ల మీద ప్రయాణంలో ప్రజల నుంచి తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. అధ్వాన్నంగా మారిన రహదారులు, మౌలిక సదుపాయాలపై నగరవాసులు ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తున్నారు. గుంతల రోడ్లతో విసిగిపోయిన స్థానికులు కర్ణాటక సర్కార్‌పై విమర్శలు చేస్తున్నారు. ఇకపై తాము ఆస్తి పనులు చెల్లించేది లేదంటూ తెగేసి చెబుతున్నారు. ప్రజలబెదిరింపుల నేపథ్యంలో ఈ సమస్యపై కర్ణాటక డిప్యూటీ సిఎం డికె శివకుమార్ స్పందించారు. రోడ్లపై గుంతలు పూడ్చే పనులు వేగంగా జరుగుతున్నట్లు తెలిపారు. అంతేకాదు నగరంలో ట్రాఫిక్‌సమస్యను సరిచేసేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పోస్ట్ చేశారు. బెంగళూరు నగరంలో ట్రాఫిక్ సజావుగా సాగేలా ప్రాధాన్యత ఇస్తున్నాం. నగరంలోని వివిధ ప్రాంతాల్లో గుంతలు పడిన రోడ్లను తారుతో పూడ్చే పనులు వేగంగా జరుగుతున్నాయి అని ఎక్స్ పోస్టులో డికె రాసుకొచ్చారు. గుంతల రోడ్లు, చెత్తకుప్పలు దర్శనమిస్తున్న బెంగళూరు దుస్థితి గురించి తీవ్ర చర్చ నడుస్తోంది. బెంగళూరును సందర్శించిన ఓ విదేశీ అతిథి తనకు ఎదురైన ప్రశ్నను బయోకాన్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందార్ షా నెటిజన్లతో పంచుకున్నారు. బెంగళూరు రోడ్లు మాత్రమే కాదు వీధుల్లో పేరుకున్న చెత్తను గురించి చైనానుంచివచ్చిన ఆ సందర్శకురాలు వేసిన ప్రశ్నను భారతీయుల దృష్టికి తీసుకువస్తున్నట్లు తెలిపారు.

# ప్రధాని మోడీ రాక నేడే

>> పీఠంలో కొలువైన భ్రమరాంబిక దేవిని ప్రధాని మోడీ దర్శించుకుంటారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ప్రధాని పర్యటన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. భారీ బహిరంగ సభను నిర్వహించనుంది. 2024 ఎన్నికల తర్వాత అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కూటమి నేతృత్వంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడినతర్వాత ఎపిలో ప్రధాని విశాఖ, అమరావతి ప్రాంతాల్లో పర్యటించారు. గురువారం రాయలసీమ ప్రాంతంలో ప్రధాని పర్యటన జరగనుంది.

**సభకు భారీ ఏర్పాట్లు**

జిఎస్‌టి 2.0 నిర్ణయంపై రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగ నుంచి భారీ ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార కార్యక్రమం చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ఈ ప్రచారంలో భాగమైంది. యోగా డే సందర్భంగా ప్రభుత్వం ఏ స్థాయిలో ప్రచారం చేపట్టిందో... ఇప్పుడు సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమాన్ని అంతే ప్రతిష్టాత్మకంగా తీసుకుంది రాష్ట్ర ప్రభుత్వం. మండలాల వారీగా, జిల్లాల వారీగా జరుగుతున్న కార్యక్రమాల పర్యవేక్షణకు.. మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేకంగా ఓ డ్యాష్ బోర్డు ఏర్పాటు చేసుకుని మరీ జిఎస్‌టి సంస్కరణలపై ప్రచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం, కూటమికిచెందిన మూడు పార్టీలు చేపట్టాయి. ప్రస్తుతానికి 90 వేలకుపైగా ఈవెంట్లను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించారు. సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమం సూపర్ సక్సెస్ అయిన క్రమంలో కర్నూలులో ప్రధాని హాజరు కానున్న భారీ బహిరంగ సభను అంతే సక్సెస్ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసింది. వివిధ శాఖల సమన్వయంతో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా.. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటోంది రాష్ట్ర ప్రభుత్వం. గత 15 రోజుల నుంచి వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు నిరంతరం కర్నూలు సభను మానిటర్ చేస్తున్నారు.

సభకు వచ్చే వారికి భోజన సౌకర్యం మొదలుకుని... పార్కింగ్, సభలో సీటింగ్ ఏర్పాట్లు, మంచినీటి సరఫరా, తిరిగి వెళ్లేటప్పుడు కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా... అసౌకర్యం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం భారీ ఎత్తున ఏర్పాట్లు చేసింది. ఇక ఉమ్మడి కర్నూలు జిల్లాల నుంచి భారీ ఎత్తున ప్రజలు ఈ సభకువస్తారని అంచనా. లక్షలాది సంఖ్యలో ప్రజలు వచ్చే అవకాశం ఉన్నందున దానికి తగ్గ ఏర్పాట్లు, బందోబస్తు చేపట్టారు. సభకు వచ్చే వారికి ప్రయాణ సౌకర్యం కల్పించారు. అలాగే భారీ బందోబస్తు చేశారు. సుమారు 1800 మంది బలగాలతో ప్రధాని సభకు బందోబస్తు పెడుతున్నారు. ఇక ట్రాఫిక్ జాలు కాకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ డైవర్షన్లు పెట్టారు.

**ముఖ్యమంత్రి మానిటరింగ్... మంత్రుల మకాం**

ఇక ప్రధాని పర్యటనను సూపర్ సక్సెస్ చేసేందుకు సిఎం ప్రత్యేక దృష్టి సారించారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తూనేఉన్నారు. అలాగే జిఎస్‌టి సంస్కరణ లపై క్షేత్ర స్థాయిలో జరుగుతున్న ప్రచారానికి సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉన్నారు. సభకు సంబంధించిన ఏర్పాట్లతో పాటు శ్రీశైల క్షేత్రాన్ని ప్రధాని సందర్శి స్తుండటంతో ఆ దేవాలయంలో ఏర్పాట్లను.. ప్రధాని దృష్టికి తీసుకురావాల్సిన అంశాలపై అధికారులతో ముఖ్యమంత్రి, డిప్యూటీ సిఎం ఎప్పటికప్పుడుచర్చిస్తూనే ఉన్నారు. ఇక కర్నూలు జిల్లాలో మంత్రులు దాదాపు వారంరోజులనుంచి మకాంవేశారు. సభ ఏర్పాట్లపై దగ్గరుండి పర్యవేక్షి ంచారు. శాఖల వారీగా బాధ్యతలు పంచుకుంటూ, సమిష్టిగాసభకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షి ంచు కుంటూ వారం రోజుల నుంచి కర్నూలులోనే ఉన్నారు మంత్రులు.

**రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్న ప్రధాని**

కర్నూలు, నంద్యాల జిల్లాలో ప్రధాని పర్యటన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ భారీ ఎత్తున ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలను చేపట్టనున్నారు. మొత్తంగా రూ.13,429 కోట్ల మేర అభివృద్ధి పనులకు మోడీ శ్రీకారం చుట్టనున్నారు. వీటిల్లో కొన్ని శంకుస్థాపనలు, కొన్ని ప్రారంభోత్సవాలు ఉండగా.. ఓ రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తున్నారు ప్రధాని. రూ.9449 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు చేస్తుండగా... రూ.1704 కోట్ల విలువైన ప్రాజెక్టులను మోడీ ప్రారంభించనున్నారు. ఇక రూ.2276 కోట్ల విలువైన ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తున్నారు.

**అభివృద్ధి కార్యక్రమాల వివరాలివి:**

- విద్యుత్ ట్రాన్స్ మిషన్ వ్యవస్థకు శంకుస్థాపన-రూ. 2886కోట్లు
- ఓర్వకల్లు- కొప్పర్తి పారిశ్రామిక కారిడార్ శంకుస్థాపన రూ. 4922 కోట్లు
- కొత్త వలస- విజయనగరం మధ్య 4వ లైన్ శంకుస్థాపన రూ.493 కోట్లు
- పెందుర్తి - సింహాచలం నార్త్ మధ్య రైల్ ఫ్లైఓవర్ లైన్ శంకుస్థాపన రూ.184 కోటు
- సబ్బవరం- షీలానగర్ జాతీయ రహదారి శంకుస్థాపన రూ.964 కోట్లు
- రేణిగుంట-కడప-మదనపల్లె రోడ్డు ప్రారంభం రూ. 82 కోట్లు
- కడప-నెల్లూరు చునియంపల్లి రోడ్లు ప్రారంభం రూ. 286 కోట్లు
- కనిగిరి బైపాస్ రోడ్ ప్రారంభం రూ.70 కోట్లు
- గుడివాడ-నూజెండ్ల వద్ద 4లేన్ల రోడ్డు ఓవర్ బ్రిడ్జి ప్రారంభం రూ.98 కోట్లు
- కళ్యాణదుర్గం- రాయదుర్గం- మొలకలమూరు రోడ్డు ప్రారంభం రూ.13 కోట్లు
- పీలేరు నుండి కలసూర్ సెక్షన్ వరకు నాలుగు లేన్ల రోడ్ ప్రారంభం రూ.593 కోట్లు
- నిమ్మకూరులోని తీనిలిలో అడ్వాన్స్‌డ్ నైట్ విజన్ ప్రారంభం రూ.362 కోట్లు
- చిత్తూరులోని ఇండేన్ బాట్లింగ్ ప్లాంట్ ప్రారంభం రూ. 200 కోట్లు
- కొత్తవలస -కొరాపుట్ రైల్వే డబ్లింగ్ పనులను జాతికి అంకితం రూ. 546 కోట్లు
- శ్రీకాకుళం అంగుల్ నాచురల్ గ్యాస్ పైప్‌లైన్ జాతికి అంకితం రూ.1730 కోట్లు

**ప్రధాని పర్యటన ఇలా:**

ఢిల్లీ నుంచి నేరుగా కర్నూలు ఎయిర్ పోర్టుకు ప్రధాని చేరుకుని అక్కడి నుంచి శ్రీశైల దేవస్థానానికి చేరుకుంటారు. భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లకు ప్రధాని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం శ్రీశైలంలోని శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శిస్తారు. అనంతరం ప్రధానమంత్రి మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో కర్నూలు సభకు చేరుకుని సభలో పాల్గొంటారు. అనంతరం ప్రధాని హెలీకాప్టర్ ద్వారా కర్నూలు ఎయిర్ పోర్టుకు చేరుకుని.. ఢిల్లీకి

# చిత్తడి నేలల్లో టూరిజం కారిడార్

>> రాష్ట్రాల కంటే మనం ముందున్నాం. రాష్ట్ర పరిధిలో ఒకేసారి 16 చిత్తడి నేలలకు టెక్నికల్, గ్రీవెన్స్ కమిటీ ఆమోదం లభించింది. వీటిని అధికారికంగా గుర్తిస్తూ నోటిపై చేయబోతున్నాం. దక్షి ణ భారత దేశ చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున ఒకేసారి చిత్తడి నేలలకు గుర్తింపు ఇచ్చి చరిత్ర సృష్టించబోతున్నాం. అందులో సోంపేట, తవిటి మండలాల పరిధిలో 5 వేల ఎకరాల్లో విస్తరించి ఉన్న పెద్ద బీల, చిన బీల, తుంపర, చిత్తడి నేలలను ఒక కారిడార్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. 2018లో పోరాట యాత్ర సందర్భంగా సోంపేట ప్రాంతంలో చిత్తడి నేలలను పరిశీలించాను. పర్యవేక్షణ లేక పేద బీల, చిన బీల ప్రాంతం ఆక్రమణలకు గురైన విషయం స్థానికులు నా దృష్టికి తీసుకువచ్చారు. అధికారంలోకి వస్తే ప్రకృతి ప్రసాదితమైన ఆ చిత్తడి నేలలకు రక్షణ కల్పించడంతోపాటు అభివృద్ధి చేయాలని భావించాము. అటవీ, పర్యావరణ శాఖ మంత్రిగా సోంపేట చిత్తడి నేలలకు అధికారిక గుర్తింపు తీసుకువచ్చే చర్యల్లో భాగస్వామి కావడం ఆనందంగా ఉంది. పెద బీల, చిన బీల, తుంపర కలిపి వేలాది ఎకరాల్లో విస్తరించి ఉన్న చిత్తడి నేలల గుర్తింపు ప్రక్రియ పూర్తయిన అనంతరం ఆ ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తాం. ఎకో టూరిజం అభివృద్ధి చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. అనంతపురం జిల్లా పరిధిలోని వీరాపురం, రాజమండ్రి సమీపంలోని పుణ్యక్షేత్రంలో విస్తరించి ఉన్న చిత్తడి నేలలు అరుదైన పక్షి జాతులకు నెలవుగా ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో ప్రత్యేక పక్షుల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా చర్యలు తీసుకుంటాం. రాష్ట్రంలోనే అతిపెద్ది చిత్తడినేలగా రాంసర్(అంతర్జాతీయ) గుర్తింపు పొందిన కొల్లేరు లాంటి సరస్సుల పరిరక్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. కొల్లేరు చిత్తడి నేల పరిరక్షణ కోసం అటవీశాఖ వన్యప్రాణి విభాగం ఆధ్వర్యంలో కొల్లేరు లేక్ మేనేజ్మెంట్ అథారిటీ ఏర్పాటు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించాను. రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిన మిగిలిన చిత్తడి నేలలకు కూడా అంతర్జాతీయ గుర్తింపు లభించేందుకు కృషి చేయాల్తి అని చెప్పారు. నాలుగు గ్రేడుల పంచాయతీల విధానం కచ్చితంగా గ్రామీణ ప్రజలకు మేలు చేస్తుందని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తెలిపారు.. రూర్బన్ పంచాయతీలు గుర్తించినవాటిలో పట్టణ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పిస్తాము. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. స్థానిక సంస్థల పాలనలో పారదర్శకత తీసుకువచ్చేలా సంస్కరణలు తీసుకువచ్చాము. వీటిని క్షేత్ర స్థాయిలో అమలు చేయడంలో సిబ్బంది పాత్ర కీలకం" అన్నారు. పంచాయతీలను నాలుగు గ్రేడులుగా వర్గీకరించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే వెసులుబాటు కలుగుతుందని అసోసియేషన్ ప్రతినిధులు చెప్పారు. 10 వేల మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పన చేపట్టడంతో అందరూ సంతోషంగా ఉన్నామని, మరింత ఉత్తేజంతో విధులు చేపడతామని వివరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేసిన పలు అంశాలపై ఉప ముఖ్యమంత్రి స్పందించి... వాటిపై పరిశీలన చేసి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు. ఎపి పంచాయతీ వ్యవస్థలో సంస్కరణలు చేపట్టి నాలుగు గ్రేడులుగా పంచాయతీలను వర్గీకరించడం శుభ పరిణామమని ఎపి పంచాయతీ సెక్రెటరీస్ అసోసియేషన్ తెలిపింది. ఈ రోజు సాయంత్రం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో అసోసియేషన్ ప్రతినిధులు ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్‌తో సమావేశమయ్యారు. పంచాయతీ పరిపాలన వ్యవస్థలో పునర్వ్యవస్థీకరణ చేపట్టినందుకు కృతజ్ఞతలు తెలియచేశారు.

# ఎపి పర్యటనపై ప్రధాని మోడీ తెలుగులో ట్వీట్

**విజయవాడ,అక్టోబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ పర్యటనపై ప్రధాని నరేంద్ర మోడీ "ఎక్స్" వేదికగా తెలుగులో ట్వీట్ చేసారు. రేపు, అక్టోబర్ 16న నేను ఏపీలో ఉంటా.. శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో ప్రార్థనలు చేస్తా.. కర్నూలులో 13,400 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొంటా.. ఈ పనులు విద్యుత్, రైల్వేలు, పెట్రోలియం, రక్షణ, పరిశ్రమలతోపాటు మరిన్ని రంగాలను సంబంధించినవి అంటూ ప్రధాని మోడీ ట్వీట్ చేసారు.

# విశాఖ ఉక్కుప్లాంట్‌కు ఊరట

## షేర్లుగా విద్యుత్తు బకాయిలు మారుస్తూ ఉత్తర్వులు

**విజయవాడ,అక్టోబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ ఉక్కు ప్లాంటుకు ఊరట లభించింది. ప్లాంట్‌కు సంబంధించి ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వైజాగ్ స్టీల్స్ చెల్లించాల్సిన రూ.2400 కోట్ల విద్యుత్ బకాయిలు షేర్లుగా మార్పు చేసింది. ఇందుకు సంబంధించి ఉక్కు మంత్రిత్వశాఖ ప్రతిపాదన చేసింది. ఇందుకు ఏపీ ప్రభుత్వ సుముఖతను వ్యక్తం చేసింది. మొత్తం 7 శాతం బకాయిలను షేర్ కేపిటల్‌గా మార్చేందుకు నిర్ణయం తీసింది. ఈ మేరకు పరిశ్రమల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

# బాలసరస్వతీ దేవి ఇక లేరు

>> తెలుగు వారికి సుపరిచితం. సినిమాలలో తొలి నేపథ్య గాయనిగానూ ఆమె ఎంతో పేరు తెచ్చుకున్నారు. తెలుగు, తమిళం, కన్నడ, హిందీతో సహా పలు భాషల్లో ఇప్పటివరకు 2000కు పైగా పాటలు ఆలపించి లలిత సంగీత సామ్రాజ్ఞిగా పేరు పొందింది బాల సరస్వతి దేవి. స్వప్నసుందరి, పిచ్చిపుల్లయ్య, పెళ్ళిసందడి, శాంతి, షావుకారు, దేవదాసు, లైలా మజ్ను, భాగ్యలక్ష్మి ్మ, మంచి మనసుకు మంచి రోజులు తదితర చిత్రాల్లో ఘంటసాల, ఏ.ఎం.రాజా, సౌందర్‌రాజన్, పిఠాపురం నాగేశ్వరరావు, జిక్కి, ఏపి కోమల లాంటి వారితో కలిసి ఆమె పాటలు పాడారు. రావు బాల సరస్వతి అసలు పేరు సరస్వతి. తల్లి తండ్రుల పేర్లు విశాలాక్షి , కావేటి పార్థసారధి. ఆమె తండ్రి గాయకులు, ప్రధానంగా వీణ, సితారు వాయించేవారు. చెన్నైలో కొంత కాలం ఉండి అనంతరం గుంటురుకి మారారు. ఆలకూరు సుబ్బయ్య వద్ద బాల సరస్వతి 1939లో కర్ణాటక సంగీతం మూడు సంవత్సరాలు అభ్యసించారు. ఆపైన బాల సరస్వతిని ఆమె తండ్రి ముంబై తీసుకెళ్లి, హిందుస్తానీ సంగీత ప్రముఖులైన ఖేల్కర్, సినీ సంగీత దర్శకులు వసంత్ దేశాయ్ వద్ద అభ్యాసం చేయించారు. కాగా రావు బాలసరస్వతి దేవి మరణం పట్ల సినీ,రాజకీయ ప్రముఖులు, సంగీత అభిమానులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నారు. తెలుగు సినీ చరిత్రలో ఒక అద్భుతమైన అధ్యాయం ముగిసినట్లైందని పేర్కొన్నారు.

# ఇక క్షేత్రస్థాయి తనిఖీలు

>> మరింతగా పెరుగుతుంది. ఈ అవకాశాలను రాష్ట్రం అందిపుచ్చుకోవాలి. దీని కోసం రాష్ట్రాన్ని, అమరావతి సహా వివిధ ప్రాంతాలను సిద్దం చేస్తున్నాం. క్వాంటం వ్యాలీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఇక విప్లవాత్మక అంశాలుగా మారబోతున్నాయి. నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేసి అంతర్జాతీయ ప్రమాణాలు సాధించటంలో మన పరిశ్రమలు మెరుగైన ఫలితాలు సాధించాలి. ప్రభుత్వం, పరిశ్రమలు, పరిశోధనలు, ఎకో సిస్టం ఉంటేనే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఉత్పత్తులు అందించగలం. దీంట్లో భాగంగానే అమరావతి నగరం క్వాంటం కంప్యూటింగ్ హబ్‌గా అభివృద్ధి చెందుతుంది. క్వాంటం కంప్యూటింగ్ ద్వారా రియల్ టైమ్ డేటాను విశ్లేషించి క్షేత్రస్థాయిలో అమలు చేస్తాం" అని చంద్రబాబు చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో ఒక ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయడమే లక్ష్యమన్నారు. విశాఖలో డేటాసెంటర్ గూగుల్‌తో ఎపి ఒప్పందం చేసుకున్నాం, ప్రపంచంలోనే ఈ నగరం అతి ఎఐ హబ్‌గా మారుతుంది. ఒక వైపు సందప సృష్టిస్తూనే.. పేదల అభివృద్ధికి కృషి చేస్తున్నాం. పి4 కింద పేదరికాన్ని రూపుమాపేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. ఓవైపు సంపద సృష్టి.. మరోవైపు పేదల జీవన ప్రమాణాల్ని మెరుగుపర్చేందుకు కృషి చేస్తున్నాం. వెల్తీ, హెల్తీ, హ్యాపీ సొసైటీగా ఎపిని మారుస్తాం. ప్రజల జీవన ప్రమాణాలను పెంచటమే లక్ష్యం. డేటా లేక్ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమాచారం, పౌరసేవలు ఇలా అన్నిటినీ అనుసంధానం చేశాం. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం డిజినెర్వ్ సెంటర్ ప్రాజెక్టులోనూ టాటాతో కలిసి పనిచేస్తున్నాం. ప్రస్తుతం కుప్పంలో అమలు అవుతోంది. దీనికి సంజీవని అని పేరు పెట్టాం. సంజీవని ద్వారా ప్రపంచంలో ఉన్న వైద్య చికిత్సల టెక్నాలజీని ఒక చోటకు తెచ్చి రాష్ట్రంలోని అందరి ఆరోగ్యాన్ని పరిరక్షించాలన్నది మా లక్ష్యమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్ చలానాల పేరిట వాహనదారులను ఇబ్బందులు పెట్టవద్దని సిఎం సూచించారు.

రాష్ట్రంలోని కొన్ని అంశాలను రాజకీయంగా ఉపయోగించుకుని నేరాలు చేసేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని.. ఈ తరహా వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిఎం సూచించారు. పిపిపి విధానంలో మెడికల్ కళాశాలలు నిర్మిస్తుంటే ..ప్రైవేటు పరం చేస్తున్నారంటూ దుష్ప్రచారం చేస్తున్నారని సిఎం ఆక్షేపించారు. పిపిపి ద్వారా వచ్చే మెడికల్ కాలేజీల్లో పేద విద్యార్థులకు అదనంగా మరిన్ని సీట్లు అందుబాటులోకి రావటంతో పాటు పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యం కూడా లభిస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెంచేందుకు కూడా కొందరు కుట్రలు చేశారని.. సకాలంలో సాంకేతికత వినియోగించి వారి బండారం బయట పెట్టామన్నారు. ఇప్పుడు నకిలీ మద్యం తయారు చేసి తిరిగి ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమీక్షకు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, ఐటీ, ఆర్టిజిఎస్, ఎక్సైజ్, భూగర్భ జల వనరుల శాఖ అధికారులు హాజరయ్యారు.

# యూనిఫాంతో షూ వేసుకురాలేదని విద్యార్థినికి పనిష్మెంట్

## అవమానభారంతో విద్యార్థిని అనుమానాస్పద మృతి

**రాంచీ, అక్టోబరు 15:** చెప్పులు వేసుకుని స్కూల్‌కు వచ్చిన విద్యార్థిని చెంపపై ప్రిన్సిపాల్ కొట్టింది. నాటి నుంచి మానసికంగా కుంగిపోయిన ఆ బాలిక ఆసుపత్రిలోచికిత్స పొందుతూ మరణించింది. జార్ఖండ్‌లోని గర్వా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బార్‌గఢ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని స్కూల్‌లో దివ్య కుమారి 12వ తరగతి చదువుతున్నది. సెప్టెంబర్ 15న ఆ విద్యార్థిని బూట్లకుబదులుగా చెప్పులు ధరించి స్కూలుకు వచ్చింది. అసెంబ్లీకి అలాగే హాజరైంది. డ్రెస్ కోడ్ పాటించని విద్యార్థిని దివ్య కుమారిని, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ద్రౌపది మింజ్ అందరి ముందు తిట్టింది. అంతేగాక ఆమె చెంపపై కొట్టింది. దీంతో కుటుంబ సభ్యులు డాల్టన్‌గంజ్‌లోని ఆసుపత్రిలో దివ్యకు ప్రాథమిక చికిత్స అందించారు. ఆ తర్వాత రాంచీలోని రిమ్స్‌కు ఆమెను రిఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతున్న దివ్య అక్టోబర్ 14న మరణించింది.

# రాష్ట్రంలో అద్భుతాలు

>> కృత్రిమ మేధస్సును (ఏఐ)ని స్వీకరించాలి, పాఠ్యాంశాలను పునర్వ్యవస్థీకరించాలి. మన యువతను కొత్త అవకాశాలకు సిద్ధం చేయాలి. గతంలో ఐటీ విప్లవం వల్ల భారత్ లాభపడింది. త్రీరీ విప్లవం హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల రూపురేఖలు మార్చింది. ఇప్పుడు కృత్రిమ మేధస్సు (ఏఐ)తో కొత్తతరం నగరాలు అభివృద్ధి చెందబోతున్నాయి. అందుకే విద్యకు అంతటి ప్రాధాన్యమైన పాత్ర ఉంది. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ విషయన్ని గ్రహించారు. అందుకే విద్య, ఐటీని ఒకే మంత్రిత్వ శాఖ కిందకు తెచ్చి, ఆ బాధ్యతలను నాకు అప్పగించారు. ఈ రెండు రంగాల్లో క్షేత్రస్థాయి అత్యుత్తమ ఫలితాలను తేవడమే నా లక్ష్యం. ఆంధ్రప్రదేశ్‌లో మరో ముఖ్యమైన శాఖ రియల్ టైం గవర్నెన్స్ (ఆర్టీజీ). దీనిద్వారా కృత్రిమ మేధస్సు ఆధారిత పద్ధతులను అమలుచేయడం ద్వారా రైతులు, కూలీలు వంటి వర్గాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి వినియోగిస్తున్నాం. తద్వారా సమా జంలో వెనుకబడిన వర్గాల వారి ఆదాయం పెంచడమే లక్ష్యం మని అన్నారు. గ్రేటర్ విశాఖ ఎకనమిక్ కారిడార్ ను 1ట్రిలియన్ డాలర్ ఎకానమీ చేయాలన్నదే మా లక్ష్యం. ఇందుకోసం ప్రత్యేక అధికారులను నియమించి, ఇంటిగ్రేటెడ్ ప్రణాళికలు (ఎయిర్ పోర్టు, రైల్వే, రహదారులు) రూపొందిస్తున్నాం. హైదరాబాద్ అభివృద్ధికి 30ఏళ్ల పడితే, పదేళ్లలోనే విశాఖను అదేతరహాలో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. విశాఖ,అమరావతి, రాయలసీమ ఎకనమిక్ కారిడార్ లను ప్రపంచస్థాయి అత్యుత్తమ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ లో ఎపి నెం.1గా నిలబడుతుంది. ఎంఓయులను పట్టించుకోకుండా నేరుగా ఎగ్జిక్యూషన్ కే వెళ్తున్నాం. ఆర్సెలర్ మిట్టల్ తో ఇప్పటికీ ఎంఓయు లేదు, నవంబర్ లో భూమి పూజ చేస్తున్నాం. చాలామంది దావోస్ వెళ్లి ఏంచేశారని అడిగారు. దావోస్ లో గూగుల్ క్లౌడ్ సిఇఓను సిఎంకలిశారు. నేను ముంబాయి వెళ్లినపుడు టిసిఎస్ చైర్మన్ చంద్రశేఖరన్‌తో పలు ప్రాజెక్టుల పురోగతిపై చర్చించాను. పెట్టుబడుల కోసం క్రియాశీలకంగా ముందుకెళ్తున్నామన్నారు.

# వారం - వర్జ్యం

16-10-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
దశమి ఉ.10.38
ఆశ్లేష మ.12.45
వర్జ్యం : రా.1.22-3.03
దు.ఉ.9.56-10.43, 2) మ.2.39-3.26
శుభసమయం: ఉ.8.15-9.00
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం** : పనులు నిదానంగా పూర్తి చేస్తారు. కోర్టు కేసులు ఓ కొలిక్కి వస్తాయి.

**వృషభం**: దూరప్రాంత ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**మిథునం**:సంఘ సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**కర్కాటకం** : సన్నిహితులతో కలిసి విందు, వినోదాలలో పాల్గొంటారు.

**సింహం**:బాధ్యతలు సమర్థవంతంగా పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**కన్య** : సంతానం కోసం అధికంగా ఖర్చు చేస్తారు. నూతన ప్రయతాలు కలిసివస్తాయి.

**తుల** : బంధు మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. స్థలాలు కొనుగోలు.

**వృశ్చికం**: నూతన పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**ధనుస్సు**: సంఘంలో గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతాయి. వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**మకరం**:కొత్త కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేయటానికి విఫల యత్నం చేశారు.

**కుంభం**:ఆరోగ్య విషయంలో మెలుకువ అవసరం. చర్చాగోష్టులలో పాల్గొంటారు.

**మీనం** : పుస్తక పఠనం యందు ఆసక్తి కలిగియుంటారు.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# గోవా మాజీ సిఎం రవినాయక్ కన్నుమూత

**పనాజి, అక్టోబరు 15:** గోవా రాజకీయాల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, మాజీ సీఎం రవి నాయక్ ఆకస్మికంగా కన్నుమూశారు. ఆయన గుండెపోటుతో తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నాలుగు దశాబ్దాలుగా గోవా రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన రవి నాయక్ మృతితో రాష్ట్రంలో విషాద ఛాయలు అలముకున్నాయి. రవి నాయక్ మరణం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గోవా మంత్రి రవి నాయక్‌జీ మరణవార్త నన్ను కలచివేసింది. అనుభవజ్ఞుడైన పరిపాలనాదక్షుడిగా, గోవా అభివృద్ధికి పాటుపడిన అంకితభావం గల ప్రజాసేవకుడిగా ఆయన చిరకాలం గుర్తుండిపోతారు. ముఖ్యంగా అణగారిన వర్గాల సాధికారత కోసం ఆయన ఎంతో తపన పడ్డారు. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, మద్దతుదారులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా నివాళులర్పించారు.

గోవా సీఎం ప్రమోద్ సావంత్ కూడా రవి నాయక్ మృతిపై సంతాపం ప్రకటించారు. మా సీనియర్ నేత, కేబినెట్ మంత్రి రవి నాయక్ మరణం తీవ్రంగా బాధించింది. ముఖ్యమంత్రిగా, మంత్రిగా అనేక కీలక శాఖల్లో ఆయన దశాబ్దాల పాటు అందించిన సేవలు రాష్ట్రంపై చెరగని ముద్ర వేశాయి. ఆయన నాయకత్వం, వినయం, ప్రజా సంక్షేమానికి చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. రవి నాయక్ తన రాజకీయ ప్రస్థానాన్ని 1980లలో మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీ (ఎంజీపీ)తో ప్రారంభించారు. ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరి కీలక నేతగా ఎదిగారు. ఆయన రెండుసార్లు గోవా ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 1991లో, ఆ తర్వాత 1994లో సీఎంగా పనిచేశారు. 1998 నుంచి 1999 వరకు లోక్‌సభ సభ్యుడిగా కూడా సేవలందించారు. 2022 గోవా అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆయన బీజేపీలో చేరారు. ప్రమోద్ సావంత్ నేతృత్వంలోని ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో బలమైన సంబంధాలు కలిగిన నేతగా, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తిగా ఆయనకు మంచి పేరుంది.

# మన్యంలో మళ్లీ రగులుతున్న పోలవరం

## నిర్వాసితులకు పూర్తి స్థాయిలో న్యాయం చేయాలంటూ ఆందోళన

**చింతూరు అక్టోబర్ 10 ప్రభాతవార్త:** మన్యంలో మళ్లీ పోలవరం రగులుతుంది. పోలవరం బ్యాక్ వాటర్‌తో ఈ ఏడాది పంటలు పండే పరిస్దితి కూడా లేకుండా పోయింది. నాలుగు నెలల పాటు రహదారులు నీటమునిగి ప్రజలు అవస్దలు పడ్డారు. వ్యవసాయం చేయాల్సిన సమయంలో చేయాటనికి వాతావరణం అనుకూలించక, పోలవరం బ్యాక్ వాటర్‌తో పంటభూములు నీటమునిగి వ్యవసాయం దాదాపు కనుమరుగు అయ్యే పరిస్దితి. దాంతో రోజు వారి కూలీలకు కూలి దొరకని పరిస్దితి. కాస్తో కూస్తో ఆర్దికంగా ఉన్న కుటుంబాలు గ్రామాలను వదిలి వేరే ప్రాంతాలకు తరలిపోతున్నాయి. సామాన్యులు, మద్య తరగతి కుటుంబాలు పోలవరం పరిహారం కోసం ఎదురుచూస్తు కాలం వెళ్ళ దీస్తున్నారు. బుధవారం చింతూరు ఐటిడిఎలో జిల్లా కలెక్టర్ గ్రీవెన్సె నిర్వహిస్తున్న సమయంలో కడుపు మండిన ముంపు గ్రామాల ప్రజలు తమ సమస్యను జిల్లా కలెక్టర్ ఎయస్ దినేష్‌కుమార్, చింతూరు ఐటిడిఎ పివో శుభం నోక్వాల్‌కు తెలియజేయటానికి తరలివచ్చిన సుమారు 2వేల మంది చింతూరులో భారీ ర్యాలీ నిర్వహించారు. ఐటిడిఎ ముందు బైటాయించారు. ఐటిడిఎ కార్యాలయం గెట్లను మూసేసిన పోలీసులు ఆందోళకారులు ఎవరు లోపలి రాకుండా గెట్ల వద్ద అడ్డుకున్నారు. బుధవారం ఎండ తీవ్రత కూడా ఎక్కువగా ఉండటంతో జిల్లా కలెక్టర్ బయటకు రావాలని నినాదాలు చేసిన ఆందోళకారులు గెట్లను నెట్టివేసి గ్రీవెన్స్ సెల్ లోపలికి ప్రవేశించే ప్రయత్నం చేశారు. ఐటిడిఎ కార్యాలయం లోపలి గేట్లు మూసివేన పోలీసులు ఆందోళకారులను నిలువరించారు. విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్ళటంతో బయటకు వచ్చిన ఆయన ఆందోళకారులతో మాట్లాడి వారి సమస్యలు విన్నారు. బాధితులు తమకు పోలవరం పరిహారం త్వరగా ఇచ్చి గ్రామాలను ఖాళీ చేయించి తమకు పునరావాసం కల్పించాలని, ఈ ఏడాది వేసిన పంటలు వరదలు, బ్యాక్ వాటర్ కారణంగా కుళ్ళిపోయాయని, తమకు పంట నష్ట పరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఇంకా లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు ఉందని ,వాణిజ్య పంటలు వేసుకునే కాలం కూడా వెళ్ళిపోయిందని, ఈ ఏడాది తమకు పంటలు పండే అవకాశం లేదని, తమ భాధను అర్దం చేసుకోని తమకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు వివరించారు. దాంతో స్పందించిన కలెక్టర్ పోలవరం ప్రాజెక్టు ఉన్నతాధికారు లతో మాట్లాడి మొదటి దశగా 41.15కాంటూరు ఉన్నవాటిని పర్వేలు పూర్తి చేసి న్యాయం చేయటానికి ప్రయత్నం చేస్తామని హామి ఇచ్చారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
ఒంగోలు
: fb.com/vaartha Digital
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
16-10-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 255 పేజీలు: 12 వెల: 6.50

గోవా మాజీ సిఎం రవినాయక్ కన్నుమూత 2లో
పోర్టులు, రైల్వే ద్వారా సంపద సృష్టి: సిఎం చంద్రబాబు 10లో

# ఇక క్షేత్రస్థాయి తనిఖీలు



గురువారం జరిగిన ఆర్టిజిఎస్, గవర్నెన్స్‌పై సమీక్షలో సిఎం చంద్రబాబు

### ప్రభుత్వ పథకాల అమలుతీరును స్వయంగా పరిశీలిస్తా
### ప్రజలు మెచ్చేలా సుపరిపాలన అందిస్తున్నాం
### వన్ గవర్నమెంట్-వన్ సిటిజన్ విధానం అమలు
### ఆర్టీజిఎస్, గవర్నెన్స్‌పై సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ ,అక్టోబరు15, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం అమలు చేస్తోన్న పథకాలు, కార్యక్రమాల అమలు తీరు తెలుసుకునేందుకు నవంబరు నెల నుంచి క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రతీ పౌరుడికీ సంక్షేమ ఫలాలు ఎలా అందుతున్నాయో అనే అంశాన్ని తనిఖీ చేస్తానని సిఎం అన్నారు. బుధవారం సచివాలయంలోని ఆర్టిజిఎస్ కేంద్రంలో ప్రభుత్వ సేవల్లో సంతృప్త స్థాయి సహా రియల్ టైమ్ గవర్నెన్స్ పనితీరుపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజలు మెచ్చేలా సుపరిపాలన అందిస్తున్నామని.. పాలనలో సుస్థిర విధానాలను అమలు చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గతనెల 22వ తేదీ నుంచి నిర్వహిస్తున్న సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా జిఎస్టీ 2.0 సంస్కరణలతో ప్రజలకు కలిగిన ప్రయోజనాలు, లబ్ధి తదితర అంశాలపై ప్రజల నుంచి సేకరించిన ఫీడ్ బ్యాక్ వివరాలను సిఎం పరిశీలించారు. నిత్యావసరాలు, ఇతర ఉత్పత్తులపై పన్నులు తగ్గిన అంశంపై గిరిజన ప్రాంతాల్లో మరింత అవగాహన కల్పించాలని సిఎం సూచించారు. దీపావళి పండుగ తర్వాత కూడా సూపర్ జిఎస్టీ ద్వారా పన్నుల తగ్గింపు, తద్వారా ధరలు తగ్గిన అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పేర్కొన్నారు. జిఎస్టీ 2.0 సంస్కరణల వల్ల కలిగే లబ్ధిని స్లైడ్స్ ద్వారా సినిమా థియేటర్లలో ప్రదర్శించాలని సిఎం సూచించారు. వివిధ శాఖలు అందించే ప్రభుత్వ సేవలపై టెక్నాలజీ డేటా ఆడిటింగ్ ద్వారా సంతృప్త స్థాయిని అంచనా వేస్తామని సిఎం స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో వాస్తవాలకు అధికారులు ఇచ్చే సమాచారానికి పొంతన ఉండాలని సిఎం అన్నారు. సామాన్యుడికి మెరుగైన సేవలు అందించటమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. వన్ గవర్నమెంట్ వన్ సిటిజన్ అన్న విధానంతో సమర్ధవంతంగా ప్రజలకు సేవలందిస్తామని అన్నారు.
దీనిపై నవంబరు మొదటి వారంలో మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్ల పనితీరును మదింపు చేస్తామని సిఎం అన్నారు. ఇన్సిడెంట్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా వేర్వేరు ఘటనల్ని సమన్వయంతో పర్యవేక్షించటంతో పాటు త్వరితగతిన బాధితులకు స్వాంతన కలిగించేలా చర్యలుతీసుకోవాలని సూచించారు. సంపద సృష్టి జరగాలంటే ఆర్థిక వృద్ధి అవసరం. గత 10 యేళ్లలో 11వ ఆర్థిక వ్యవస్థ నుంచి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాం. త్వరలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించ బోతున్నాం. అప్పుడు సంపద >>2


బుధవారం శ్రీశైలం ప్రాంతంలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న పోలీసు ఉన్నతాధికారులు

## ప్రధాని మోడీ రాక నేడే

- కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పర్యటన
- మల్లన దర్శనం, ప్రత్యేక పూజలు
- పిఎం టూర్ ప్రాంతాల్లో భారీ భద్రత
- ఏర్పాట్లు పర్యవేక్షించిన మంత్రులు, డిజిపి
- పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు



**విజయవాడ, కర్నూలు, శ్రీశైలం, అక్టోబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** జిఎస్టి సంస్కరణలతో ప్రజలకు ధరల భారాన్ని తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేపడుతోంది. జిఎస్టి సంస్కరణల నిర్ణయాన్ని స్వాగతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రచార కార్యక్రమాన్ని పండుగలా జరుపుతోంది. దసరా నుంచి దీపావళివరకు సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పేరుతో ఈ ప్రచారాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోంది. ఈవేడుకల్లో పాల్గొనేందుకు గురువారం ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రానికి రానున్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు చెక్ పోస్టు సమీపంలో జరిగే బహిరంగ సభలో ప్రధాని పాల్గొననున్నారు. అలాగే సభకు వచ్చే ముందు శ్రీశైలం దివ్యక్షేత్రానికి వెళ్లి జ్యోతిర్లింగ మూర్తి శివుణ్ణి, శక్తి >>2



## 2030 కామన్వెల్త్ క్రీడలు అహ్మదాబాద్‌లో..
### నవంబరు 26న అధికారిక ప్రకటన

గ్లాస్గో,(యుకె), అక్టోబరు 15: కామన్వెల్త్‌క్రీడలు 2030లో భారత్‌లోని అహ్మదాబాద్‌లో నిర్వహించాలని క్రీడల ఎగ్జిక్యూటివ్ బోర్డు నిర్ణయించింది. అయితే ఇదే క్రీడలు 2030లో నిర్వహించేందుకు నైజీరియాలోని అబూజాలో నిర్వహిస్తామని పోటీపడుతున్న సంగతి తెలిసిందే. అయితే అహ్మదాబాద్‌లో అయితే అన్నివిధాలా సౌకర్యవంతంగా ఉంటుందని కామన్వెల్త్ ఎగ్జిక్యూటివ్ బోర్డు నిర్ణయించింది. గ్లాస్గోలో జరగనున్న వచ్చేనెల 26వ తేదీ సర్వసభ్యసమావేశంలో అధికారికంగా ప్రకటన వెలువడుతుంది. మొట్టమొదటిసారిగా ఈక్రీడలు 1930లో కెనడాలోని హ్యామిల్టన్‌లో జరిగాయి. 2010లో న్యూఢిల్లీలో ఈక్రీడల నిర్వహణ తర్వాత తాజాగా 20 ఏళ్లతర్వాత మళ్లీ భారత్‌లో జరుగుతున్నాయి. అలాగే 2036 ఒలింపిక్స్ నుకూడా అహ్మదాబాద్‌లోనే నిర్వహించాలని భారత్ భావిస్తోంది. భారత్, నైజీరియాలు రెండూ కూడా కామన్వెల్త్ 2030 క్రీడలు నిర్వహించేందుకు సంసిద్ధత వ్యక్తంచేయడంపట్ల ఎగ్జిక్యూటివ్‌బోర్డు హర్షం ప్రకటించింది.

## భారత్‌లో వెండికి తీవ్ర కొరత
### పారిశ్రామిక వినియోగం పెరగడమే కారణం!

**న్యూఢిల్లీ, అక్టోబరు 15:** భారత్ మార్కెట్‌లో వెండికి తీవ్ర కొరత ఏర్పడింది.పారిశ్రామిక యూనిట్లలో వినియోగం పెరగడం, పండుగల సీజన్ కావడంతో ఆర్డర్లు భారీగా రావడం వంటివాటికితోడు అంతర్జాతీయంగా కూడా సరఫరా కొరతవల్ల వెండికి ఏర్పడిన భారీ గిరాకీ అనుకోకుండాధరలను అమాంతం పెంచేసింది. ఇన్వెస్టర్ల డిమాండ్ భారీగా పరగడంతో కిలో వెండి బుధవారం ఎంసిఎక్స్‌స్పాట్ మార్కెట్‌లో కిలో ఒక్కింటికి రూ.1,75,364గా ట్రేడ్ అయింది. అలాగే డిసెంబరునాటికి ఎంసిఎక్స్ వెండి ఫ్యూచర్స్ కూడా 1,62,150గా ఉన్నాయి మార్కెట్‌దరకంటే 13,214 తక్కువగానే నమోదుకావడం గమనార్హం. భారత్‌లోని అనేక నగరాల్లో ముఖ్యంగా పారిశ్రామిక యూనిట్లు అత్యధికంగా ఉన్న నగరాల్లో వెండి గిరాకీ భారీగా ఉంటుంది. స్పాట్, ఫ్యూచర్ మార్కెట్‌దరలమధ్య 8శాతం తేడా కనిపిస్తోంది.



## నాటి మేటి గాయని రావు బాలసరస్వతీ దేవి ఇక లేరు
### తెలుగు, తమిళం, కన్నడం, హిందీ సహా పలు భాషల్లో నేపథ్యగాయనిగా ప్రసిద్ధి

**హైదరాబాద్, అక్టోబరు 15,ప్రభాతవార్త:** తెలుగు సినీ సంగీతప్రపంచంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది.తెలుగు చిత్రసీమ తొలి తరం నేపథ్య గాయనిగా ప్రసిద్ధి చెందిన రావు బాలసరస్వతిదేవి (97) బుధవారం ఉదయం హైదరా బాద్‌లో కన్నుమూశారు. హైదరాబాద్ మణి కొండలోని స్వగృహంలో బుధవారం ఉదయం 8 గంటలకు తుదిశ్వాస విడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. 1928 ఆగస్ట్ 29నజన్మించినబాలసరస్వతి గొంతు ఆకాశవాణి సంగీత కార్యక్రమాలతో >>2

## సోంపేట చిత్తడి నేలల్లో టూరిజం కారిడార్



### ఒకేసారి 16 చిత్తడి నేలల గుర్తింపు గర్వకారణం
### వీరాపురం పుణ్యక్షేత్రంలో ప్రత్యేక పక్షి సంరక్షణ కేంద్రాలు
### కొల్లేరు లేక్ మేనేజ్‌మెంట్ అథారిటీకి ప్రతిపాదనలు: డి.సిఎం పవన్

**విజయవాడ,అక్టోబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** చిత్తడి నేలల సంరక్షణ భావితరాల భవిష్యత్తుకు అవసరమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణ, భూగర్భ జలాల పెరుగుదల, పర్యాటక అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున చిత్తడి నేలల గుర్తింపు ప్రక్రియకు శ్రీకారం చుట్టామన్నారు., ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 16 చిత్తడి నేలలను గుర్తించి, వాటి పరిరక్షణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దక్షి ణ భారతదేశ చరిత్రలో ఒకేసారి ఇంత పెద్ద ఎత్తున చిత్తడి నేలలకు గుర్తించిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ చరిత్ర సృష్టించబోతోందని తెలిపారు. అందులో సోంపేట, తవిటి మండలాల పరిధిలో వేలాది ఎకరాల్లో విస్తరించి వున్న మూడు చిత్తడి నేలలను అనుసంధానిస్తూ భారీ పర్యాటక ప్రాజెక్టుకు రూపకల్పన చేయనున్నట్టు తెలిపారు. కొల్లేరు మాదిరిగా మరిన్ని చిత్తడి నేలలకు రాంసర్ గుర్తింపు దక్కేలా అటవీ శాఖ వన్యప్రాణి విభాగం ఆధ్వర్యంలో చర్యలు చేపడతామని చెప్పారు.మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పవన్ కళ్యాణ్ అధ్యక్షతన స్టేట్ వెట్ ల్యాండ్ అథారిటీ సమావేశం జరిగింది. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా చిత్తడి నేలల భౌగోళిక సరిహద్దుల గుర్తింపు, అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "సుప్రీం కోర్టు ఆదేశాలకు లోబడి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చిత్తడినేలల భౌగోళిక గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా 23,450 చిత్తడి నేలలు ఉన్నాయి. అందులో 99.3 శాతం నేలలకు డిజిటల్ సరిహద్దుల గుర్తింపు ప్రక్రియ పూర్తయ్యింది. వీటికి ఈ నెల 28 లోపు భౌతిక సరిహద్దుల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది. అందుకోసం అటవీ శాఖ, రెవెన్యూ, సర్వే విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి ఆ ప్రక్రియను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలన్నారు. పోరాటయాత్రలో సోంపేట చిత్తడి నేలలను పరిశీలించానన్నారు. చిత్తడినేలల గుర్తింపు, అభివృద్ధి ప్రక్రియలో అన్ని >>2

## మన్యంలో మళ్లీ రగులుతున్న పోలవరం
2లో

## పరకామణి చోరీ కేసు రికార్డులు హైకోర్టుకు
### రేపు సమర్పించనున్న సిఐడి అధికారులు, ఇక సూత్రధారులు బట్టబయలు!

**తిరుమల,అక్టోబరు 15ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి భక్తులు ఎంతో భక్తివిశ్వాసాలతో శ్రీవేంకటేశ్వరస్వామికి సమర్పించే కానుకల లెక్కింపు పరకామణి నుండి విదేశీ కరెన్సీని చోరీచేసినఘటనలో సిఐడిఅధికారులు హైకోర్టుకు సమర్పించనున్న రికార్డులు కీలకంకానున్నాయి. ఈ కేసుకు సంబంధించిన రికార్డులను సిఐడి డిజి రవిశంకర్ అయ్యన్నార్ తిరుమల వన్‌టౌన్ పోలీసుస్టేషన్ నుండి స్వాధీనం చేసుకున్న విషయంతెలిసిందే. హైకోర్టు ధర్మాసనం ఆదేశాలతో స్వయంగా సిఐడి డిజి రవిశంకర్ అయ్యన్నార్ తిరుమలకు చేరుకుని మంగళవారం టిటిడి పరకామణి భవనం,లోపల కరెన్సీనోట్లు, నాణేల లెక్కింపు ప్రక్రియ,భద్రత అంశాలపై గమనించారు. ఈ కేసుపై తిరుమల పోలీసు,విజిలెన్స్ అధికారులతో చర్చించారు. విచారణ చేపట్టారు. అయితే స్వాధీనం చేసుకున్న రికార్డులను రెండురోజుల్లో హైకోర్టుకు అప్పగిస్తామని డిజి అయ్యన్నార్ తెలిపారు. 2023 మార్చినెలలోని పరకామణిలో చోరీ కేసు వివరాలను తిరుమల పోలీసుల నుండి స్వాధీనం చేసుకున్న అయ్యన్నార్ తదుపరి కోర్టుకు సమర్పిస్తే సూత్రధారులెవరనేది తేల్చేయనుంది. ఇప్పుడు ఆ రికార్డుల్లోని కీలక ఆధారాలపై తదుపరి ఏం జరగనుందనే ఉత్కంఠ టిటిడిలో నెలకొంది.2023 మార్చిలో జరిగిన ఈ చోరీ కేసు విచారణ, పూర్తిస్థాయి దర్యాప్తు చట్టపరంగానే సాగించారా!లేక ఏదేని అక్రమాలు చోటుచేసుకున్నాయా అనేది ఇప్పుడు హైకోర్టు ధర్మాసనం వెలువడించే నిర్ణయంపై ఆధారపడనుంది. సిఐడి డిజి ప్రత్యేక బృందం రికార్డులు హైకోర్టుకు సమర్పించిన తరువాత ఏం జరగనుందినేది టిటిడిలో,పోలీసుశాఖలో ఉత్కంఠనెలకొంది.

## మావోయిస్టులకు మరో ఎదురు దెబ్బ
### 70 మంది అనుచరులతో లొంగుబాటలో ఆశన్న
### జగ్దేవ్‌పూర్‌కు రెండు బస్సుల్లో చేరుకున్న బృందం

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** ఆపరేషన్ కగార్‌తో కకావికలం అవుతున్న మావోయిస్టు పార్టీకి మరో ఎదురు దెబ్బ తగిలింది. పార్టీ కేంద్రకమిటీ సభ్యుడు, మహారాష్ట్ర అధిపతి మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ భూపతి 62 మంది అనుచరులతో మహారాష్ట్ర సిఎం దేవేంద్ర పడ్న వీస్ సమక్షంలో ఆయుధాలతో బుధవారం నాడు లొంగిపోగా ఆయన బాటలోనే మరో సీనియర్ నేత కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవ రావు అలియాస్ ఆశన్న 70 మంది అనుచరులతో ఆయుధాలతో గురువారం నాడు చత్తీస్‌ఘడ్ సిఎం విష్ణుదేవ్ సాయ్ ఎదుట లొంగి పోనున్నారు. ఇం దుకు సంబంధించి ఛత్తీస్‌ఘడ్‌లోని జగ్దల్‌పూర్‌లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. కాగా ఆశన్న బృందం రెండు బస్సుల్లో ఆయుధాలతో బుధవారం సాయంత్రం జగ్దల్‌పూర్‌కు చేరుకుంది.

## డబుల్ ఇంజిన్ బుల్లెట్ రైలుతో రాష్ట్రంలో అద్భుతాలు


బుధవారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి లోకేష్

- సమష్టి కృషివల్లే రాష్ట్రానికి గూగుల్ రాక
- ఉత్తరాంధ్రకు భారీ పెట్టుబడులు
- పేద విద్యార్థుల మేలుకే పిపిపి విధానం
- మీడియాతో మంత్రి లోకేష్

**విజయవాడ,అక్టోబరు 15, ప్రభాత వార్త ప్రతినిధి:** చరిత్ర సృష్టించాలన్నా, దాన్ని తిరగరాయాలన్నా చంద్రబాబుతోనే సాధ్యమని మంత్రి నారా లోకేశ్ అన్నారు. దేశంలోనే అతిపెద్ద ఏఫ్‌డీఐ సాధించామని తెలిపారు. 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడులతో గూగుల్ ఎఐ హబ్ ఏర్పాటు చేయబోతుందని వెల్లడించారు. అమరావతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రూపురేఖలు మార్చిందని, ఇప్పుడు గూగుల్ పెట్టుబడులతో విశాఖ రూపురేఖలు మారబోతున్నాయని మంత్రి నారా లోకేష్ అన్నారు. 'కేవలం డేటా సెంటర్ మాత్రమే కాదు. ఎఐకి సంబంధించిన అనేక కంపెనీలు విశాఖకు వస్తున్నాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కింద రాష్ట్రానికి పరిశ్రమలు తరలివస్తున్నాయి. గూగుల్ పెట్టుబడితో లక్షమందికి పైగా ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. సెప్టెంబర్ 2024లోగూగుల్ ప్రతినిధులు విశాఖ వచ్చినప్పుడు వారితో సమావేశమయ్యాను.వారికి డేటా సెంటర్ స్థలాన్ని చూపించాం. ఇది జరిగిన నెల రోజుల్లో యూఎస్ వెళ్లి గూగుల్ క్లౌడ్ నాయకత్వాన్ని కలిశా.నవంబర్‌లో గూగుల్ ప్రతినిధులు సిఎంను కలిశారు. ఇదే అంశంపై ప్రధాని నరేంద్ర మోడీ,కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు అనేకసార్లు భేటీ అయ్యారు. అనేక చర్చల తర్వాత ఇంత పెద్ద పెట్టుబడి సాధ్యమైంది. భారీ పెట్టుబడులపై అన్ని చోట్లా చర్చలు జరుగుతున్నాయి.విశాఖపట్నంలో ఏర్పాటుకానున్న ఏఐ హబ్ కేవలం భారతదేశానికి, ఆంధ్రప్రదేశ్‌కు సేవలు అందించడం మాత్రమే కాదు... ప్రపంచ వేదికపై భారత్ కీలకపాత్ర పోషించేలా చేస్తుంది, అందుకే యావత్ కేంద్ర, రాష్ట్ర నాయకత్వం ఈ ప్రాజెక్టు కోసం సమష్టిగా కలసి పనిచేసిందని రాష్ట్ర మంత్రి లోకేష్ అన్నారు. అంతర్జాతీయంగా అధునాతన సాంకేతికతలోవస్తున్న మార్పులకు అనుగుణంగా మన యువత నైపుణ్యం పెంచుకోవాలి, >>2

## మద్యం కొనాలంటే.. క్యుఆర్ కోడ్ తప్పనిసరి!

**విజయవాడ,అక్టోబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నకిలీమద్యం నివారణకు రాష్ట్రప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టింది. మద్యం దుకాణాలు, బార్లలో నిజమైన, నాణ్యమైన మద్యం అమ్మకాలు జరిగేలా ప్రత్యేక చర్యలు ప్రభుత్వం చేపట్టింది నకిలీ మద్యం నివారణకు పలు నిబంధనలను ఎక్సైజ్ శాఖ అమల్లోకి తీసుకొచ్చింది. ఇకపై ప్రతి మద్యం బాటిల్‌ను క్యూర్ ఆర్ కోడ్ ద్వారా స్కానింగ్ చేశాకే దుకాణం, బార్ యజమానులు అమ్మాలని నిబంధన విధించింది. ఈ మేరకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు. ఎపి ఎక్సైజ్ సురక్షా యాప్ ద్వారా మద్యం బాటిల్‌పై ఉన్న క్యూఆర్‌కోడ్‌ను తప్పనిసరిగా స్కాన్ చేయాలని నిబంధనల్లో పేర్కొంది. ప్రతి దుకాణం, బార్‌ల వద్ద ప్రత్యేకంగా బోర్డులు ప్రదర్శించాలని ఆదేశాలు జారీ చేసింది. 'ఇక్కడ విక్రయించే మద్యం క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా నిజమైనది, నాణ్యమైనదని ధృవీకరించాం' అని బోర్డులు పెట్టాలని నిబంధనల్లో తెలిపింది.వినియోగదారులకు విక్రయించే ముందు, అమ్ముతున్న ప్రతి మద్యం బాటిల్ ప్రామాణికతను ధృవీకరించాలని నిబంధన విధించింది ప్రభుత్వం. మద్యం బాటిల్‌పై సీల్, క్యాప్, హోలోగ్రామ్ స్థితి, ప్రామాణికతను తనిఖీ చేయాలని నిబంధనల్లో పేర్కొంది. ప్రతిదుకాణం, బార్‌లో 'డైలీ లిక్కర్ జెన్యునైనెస్ వెరిఫికేషన్ రిజిస్టర్' అమలు చేయాలని ఆదేశించింది. క్యుఆర్ కోడ్ తనిఖీ చేసిన సమయం, స్టాంప్, స్టేటస్ ఫలితాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించింది. ఎక్సైజ్ సిబ్బంది ప్రతి రోజూ మద్యం దుకాణం, బార్లలోర్యాండం విధానంలో తనిఖీలు చేయాలని, తనిఖీల వివరాలను దుకాణంలోని రిజిస్టర్లో నమోదు చేసి ఎక్సైజ్ అధికారి రోజూ సంతకంచేయాలని పేర్కొంది. బ్యాచ్ వెరిఫికేషన్ సర్టిఫికెట్‌పై లైసెన్స్‌దారు సంతకం చేయాలని నిబంధనల్లో పేర్కొంది. సర్టిఫికెట్‌ను డైలీ లిక్కర్ జెన్యూన్‌నెస్ వెరిఫికేషన్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని.. నకిలీమద్యం కనుక్కుంటే ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

వార్త

శారీరక సామర్థ్యం ద్వారా మనకు బలం రాదు, అణచిపెట్టలేనంతటి ఆత్మబలం ద్వారానే అది లభిస్తుంది.

-మహాత్మాగాంధీ

# కనకం ఇక గగనమే!

ఒక కిలో బంగారం మనం వద్ద ఉంటే 2030 నాటికి విలువతో రోల్స్ రాయిస్ కారు కొనచ్చు. 2040లో ఒక ప్రైవేట్ విమానమే కొన వచ్చు. ప్రముఖ వ్యాపారవేత్త సియట్, ఆర్పీజీ గ్రూప్ ఛైర్మన్ హర్ష గోయెంకా వివరించిన పసిడి పలుకులు ఇవి. రోజురోజుకీ పెరుగుతున్న బంగారం ధర విషయం లో వస్తున్న అంచనాలివి. ఇంట్లో బోలెడంత డబ్బు మూలుగుతూ, ఎడాపెడా చేతినిండా సంపాదిస్తున్న 'నియో రిచెస్' కయితే ఈ వ్యాఖ్యలు ఎంతో ఆనందంగా చెవిన తాకుతాయి. వారు జాగ్రత్తపరు లు కనుక వారికి అదృష్టం పట్టినట్లే!. తాజా పరిస్థితుల్లో బంగారం మీద పెట్టే పెట్టుబడులకు మంచి భద్రత ఉందన్న మాట ఎవరూ కాదనలేనిది. బంగారం పెరుగుతుందో పెరగదో, ఒక వేళ తగ్గుతుందా,ఎలాంటి పరిస్థితుల్లో తగ్గుతుంది, ఎప్పుడు జాగ్రత్త పడాలి, ఎలా జాగ్రత్త పడాలి? అన్న అంశాలపై పూర్తి అంచనా ,విశ్లేషణలు అవసరం. అప్పుడే బంగారం లాంటి నిర్ణయాలు తీసుకోవచ్చు. వీటిపై ఎవరూ ఏమీ చెప్పలేకపోతున్నారు. మార్కెట్ విశ్లేషకుల సమీక్షల ప్రాతిపదికగా బంగారం పెరుగుతుందనో, తగ్గుతుందనో ఊహించడ మంటే అదొక లాటరీ భావనే. కొందరైతే సోషల్ మీడియాలో వస్తున్న కొన్ని విశ్లేషణలు గమనిస్తే కిలో బంగారం ఖరీదు బాగా తగ్గుతుంది. కనుక అంతవరకు ఆగితే ఒళ్లంతా బంగారమేనని విశ్లేషిస్తున్నారు. ఒకవేళ తగ్గితే ఆడవారికి ఊరటే. మరో పక్కన ఆకాశం పైకెగురుతున్న ధర నేలచూపులు చూసే అవకాశమే ఉండదని నిట్టూరుస్తున్నారు. అందుకోలేని ధరల గురించి చెప్పు కుని బాధపడాల్సిందే! ప్రధానంగా దుబాయ్ వంటి అరబ్ దేశాలలో, భారతదేశంలో మహిళలు బంగారాన్ని ఆభ రణాలుగా చేయించుకుని ధరించేందుకు మోజు పడ తారు. అలా బంగారాన్ని దాచుకున్న వాళ్ళకి ఇప్పుడు ఇంటి నిండా సంపదే! ఎందుకంటే కాస్త బంగారం ఉన్నా ప్రత్యామ్నాయ పెట్టుబడులకు ఉపయోగపడుతు న్నాయి. వాటిపై బ్యాంకు రుణాలిస్తున్నాయి. మానవారి అవసరాలు తీరుతున్నాయి. ఏదైనా వ్యాపారాల్లో పెట్టుబడి పెట్టాలన్నా వారిని బంగారమే నిలబడుతోంది. బంగారం మీదవచ్చే రుణ పరపతి కూడా ముఖ్యమే! సామాన్యులకు దూరమవుతున్న బంగారం సంపన్నులకు చేరువవుతోందని చెప్పలేం. ఇప్పుడు కనీవినీ ఎరుగని రీతిలో పసిడి ధరలు రికార్డుల్ని తిరగ రాస్తోంది. దేశీయ మార్కెట్లో బంగారం ధర చుక్కలు తాకుతోంది. అంతర్జాతీయ పరిణామాలు, పండగ, పెళ్లిళ్ల సీజన్ కలిసొచ్చి పసిడి దూసుకెళ్తోంది. బుధవారం నాడు హైదరాబాద్లో రూ.1.30 లక్షలు దాటింది. మంగళవారం ఒక్కరోజే తులం రేటు దాదాపు రూ.3వేలు ఎగబాకింది. ఫలితంగా తులం బంగారం రూ.1.30 లక్షలు దాటి సరికొత్త రికార్డు సృష్టించింది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం 99.3 శాతం స్వచ్ఛత కల 30 వేల ఎనిమిది వందల చేరింది మరోవైపు వెండి ధర కూడా 1లక్షా 55వేలు తగ్గింది పండుగ సీజన్ సందర్భంగా జువెలరీలు రిటైలర్ నుంచి డిమాండ్ పెరగడంతో ఈ పెరుగుదలకు కారణం అని చెప్తున్నారు. మార్కెట్ వర్గాల అంచనా ప్రకారం హైదరాబాద్ బులియన్ మార్కెట్లో తులం బంగారం ధర రూ. 2,720 పెరిగి మునుపెన్నడూ లేనివిధంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,30,830కి ఎగబాకింది. 22 క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర రూ.1,21,150 గా ఉంది. ఇక హైదరాబాద్లో కిలో వెండి ఒక్కరోజులోనే రూ.3వేలు పెరిగి రూ.1,86,200కి చేరింది. ఏడాది క్రితం ఇదే రోజున 78వేలు ఉన్న 10 గ్రాముల బంగారం రేటు తాజాగా రూ.1.3 లక్షలకు చేరింది.2022లో పోలిస్తే మొత్తం పెరుగుదల 140 శాతానికి చేరుకుంది. ధనత్రయోదశి రోజున బంగారం, వెండి కొనుగోళ్లు శుభప్రద మని దేశ ప్రజల విశ్వాసం. అయితే మార్కెట్లో ఇప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా ఆనాటికి రేట్లు ఇంకా పెరిగిపోవచ్చన్న అంచనాలున్నాయి. ఇదే జరిగితే 24 క్యారెట్ గోల్డ్ 10గ్రాములు రూ.1లక్షా 50వేలు దాటిపోవచ్చునన్నది బులియన్ వర్గాల అంచనా. అటు వెడి ధర కూడా భారీగా పెరుగుతోంది. హైదరాబాద్ మార్కెట్లో కిలో వెండి ధర రూ.1,85,763గా ఉంది. అంతర్జా తీయ విపణిలోనూ పసిడి ధర విపరీతంగా పెరుగుతోంది. ఔన్సు ధర 4.115 డాలర్లుగా ఉంది. ఔన్సు వెండి ధర 51డాలర్లు దాటింది. అమెరికా షట్డౌన్ ఎత్తివేతపై అని శ్చితి, యూఎస్ చైనా వాణిజ్య ఉద్రిక్తతలు వంటి పరిణా మాలతో బంగారంలో పెట్టుబడులకు మదుపర్లు మొగ్గు చూపుతున్నారు. ఈ క్రమంలోనే గోల్డ్ వెండికి గిరాకీ విపరీతంగా ఉంటోంది. సెప్టెంబరులో గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ల (గోల్డ్ ఈటీఎఫ్)లో నిధుల ప్రవాహం పెరిగింది. ఆగస్టులో వీటిలోకి రూ. 2,190 కోట్ల పెట్టుబడులు రాగా, సెప్టెంబరులో ఈ మొత్తం నాలుగింతలై రూ. 8.363 కోట్లకు చేరింది. మరోవైపు, ధనత్రయోదశితో పాటు రాబోయే పెళ్లిళ్ల సీజన్ నేపథ్యంలో దేశీయ మార్కెట్లో పసిడికి మరించి డిమాండ్ ఉంటుందని మార్కెట్ సిద్ధమవుతోంది. భౌతిక రాజకీయ ఆర్థిక అనిశ్చిత పరిస్థితుల కారణంతో ఈ ఏడాది ఇంతవరకు బంగారం ధర 67 శాతం పెరిగింది. మార్కెట్ అనిశ్చితులు ఇలాగే ఉంటే బంగారం మోజు తగ్గించుకోవడమే శ్రేయస్కరం. ఒకప్పుడు షేర్మార్కెట్ మీద ఇలాంటి అంచనాలతో జనం పెట్టుబడిపెట్టేవారు. బంగారాన్ని ఆ ఇంటి ఇల్లాలు ఆభరణంగా దాచుకుంటే సరే.ఎప్పటికీ దాని మన్నిక మారాదు. కాని పెట్టుబడుల కని బంగారం కొంటే ఒకవేళ కొన్ని విశ్లేషణలకు లోబడి ఏమాత్రం ధర తగ్గినా మనిషి దిగాలుపడతాడు.

విజయం వల్ల లాభాలు ఆశించేవారు ఆ విజయాన్ని పొందేందుకు తిప్పలు పడక తప్పదు.



డబ్ల్యు ఎమర్సన్

నౌకకు అండగా నిల్చే నీళ్లే ఒక్కోసారి నౌకను తలకిందులు కూడా చేయగలవు.



తిరుక్కురళ్

# ప్రజావాక్కు



### సమాజం ఆలోచించాల్సిన సమయం

హర్యానాలో ఐపీఎస్ అధికారి ఆత్మహత్య ఘటన మనసును కలిచివేసింది. ఒక ఉన్నతాధికారి ఇంతటి పరిస్థితుల్లో జీవితం ముగించుకోవడం మన సమాజం, ప్రభుత్వ వ్యవస్థల పనిచేసే స్థితిపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఇది పరిపాలనా వ్యవస్థలో ఉన్నఒత్తిళ్లు,రాజకీయ జోక్యాలు, అన్యాయాల వల్ల ఏర్పడిన దుస్థితిని ప్రతిబింబిస్తుంది. ఈ ఘటనపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పందన సమయోచితంగా అనిపించింది. ఆయన హర్యానా ప్రభుత్వ వైఖరిని విమర్శిస్తూ, బాధిత కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం మద్దతుగా నిలవడం మానవతాదృక్పథాన్ని సూచిస్తోంది.ఇలాంటి సందర్భాల్లో ప్రభుత్వాలు కేవలం పరామర్శలు కాకుండా,వ్యవస్థలో మార్పు తీసుకురావడానికి కృషి చేయాలి. ఇది సమాజం మొత్తం ఆత్మ పరిశీలన చేయాల్సి న సమయం.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### గురుకుల విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలి

రాష్ట్ర గిరిజన శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న గురుకుల డిగ్రీ కళాశాలలో డిగ్రీ మేను, మెస్ హల్ చిన్న తరగతి విద్యార్థులతో కాకుండా వేర్వేరుగా ఉండాలి. హైస్కూల్, ఇంటర్ మీడియట్, డిగ్రీ వేరు వేరుగా ఉండాలి. ఈ డిగ్రీ కళాశాలలుసాంక్షన్ ఒక చోట తరగతులు మరో చోట జరగడం వలన సాంకేతిక సమస్యలు వస్తున్నాయి. సిబ్బంది విభజనచేసి డిగ్రీమేను,మెస్ తరగతులుసాంక్షన్ అయినా సొంత స్థలంలో ఉండేవిధంగా ప్రభుత్వం కృషి చేయాలి. రాష్ట్ర గిరిజన గురుకుల డిగ్రీసెక్రటరీ తగిన చొరవ తీసుకొని పేదగిరిజన విద్యార్థులకు న్యాయం చేయాలి.

- రాపాక రవీందర్, జనగాం

### మూగ జీవులపై ప్రేమ చూపండి

మూగ జీవులను రక్షించండి అంటూ గోలపెడుతున్న ఈ మానవతావాదులు, ఈ జంతు ప్రేమికులకు ఆ వీధి కుక్కల విహారం వల్ల ఎంత మంది పసిపిల్లల ప్రణాలకు హానికరం వస్తోందో, ఎంతమంది రేబిస్ వాత పడి బాధ పడుతున్నారో కనబడుట లేదా. ఇటువంటి సమయంలో సుప్రీం కోర్ట్ వారి వాత కొంతవరకూ ఎంతో సమంజసం. జంతు జాలంపై మక్కువ చూపేవారిని ఒక డాగ్స్ క్లబ్గా ఏర్పడి చక్కగా చూసుకోమంటే ఒక్కడు మళ్ళీ కనపడడు.

- జి. సీతారామయ్య, హైదరాబాద్

### ఇవేస్ట్ సంక్షోభం

ప్రస్తుతం మన దేశం ఎదుర్కొంటున్న అత్యంత ఘోరమైన ప్రమాదం ఇవేస్టసంక్షోభం. సాంకేతిక విప్లవం మన జీవితాన్ని సులభతరం చేసినా, అదే విప్లవం ఇప్పుడు మన ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని ముప్పు పొంచే స్థితికి తెచ్చింది. స్మార్ట్ఫోన్లు, టీవీలు, ల్యాప్టాప్లు వంటి పరికరాల తక్కువ జీవితకాలం, నిరంతర సాంకేతిక నవీకరణలతో వీటన్నీ వేగంగా ఎలక్ట్రానిక్ వ్యర్థాలుగా మారుతున్నాయి.తాజా గణాంకాల ప్రకారం, చైనా, అమెరికా తరువాత భారతదేశం ప్రపంచంలో మూడవ స్థానంలో ఉంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అంచనా ప్రకారం 2024-25 నాటికి ఇవేస్ట్ ఉత్పత్తి దాదాపు 14 లక్షలమెట్రిక్ టన్నులకు చేరింది. వీటిలో సుమారు 70 మాత్రమే అధికారికంగా రీసైకిల్ అవుతుండగా, మిగతా వ్యర్థాలు అసంఘటిత రంగంలోప్రమాదకరంగా కాల్చబడుతున్నాయి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రజల కోసం పోరాటం

వెనిజులా సామాజిక కార్యకర్త మారియాకు నోబెల్ శాంతి బహుమతి లభించడం ప్రజాస్వామిక వాదులందరి విజయం అయితే తన చారిత్రక ఆనవాళ్లను తన వారసత్వపు విలువల నుండి పాఠాలునేర్చిన మారియా వెనిజులాలో ప్రభుత్వం అనుసరిస్తున్న నియంతృత్వ వైఖరికి వ్యతిరేకంగా పోరాటం చేస్తూ ప్రజాస్వామిక పవనాలు స్వేచ్ఛగా వీచే విధంగా పోరాటం చేస్తున్నారు.ఆమెఒక్కరి ఆధిపత్యంమాత్రమే చెల్లుబాటు కావాలె అని కోరుకోలేదు. ఆమె సమూహ అధికారాన్ని కోరుకున్నారు. వెనిజులాలో ఆమె వాళ్ళ ప్రజల మధ్యనే ఉండి ప్రజాస్వామిక సామ్యవాదం సాధించే దిశగా పోరాటం చేస్తున్నారు.

-భారత అవినాష్, జనగామ

### అన్నిటికి అమెరికానే ఆధారమా?

మన దేశంలో విద్య నుండి ఉద్యోగం వ్యాపారం అన్నీ రంగాలు అమెరికా పై ఆధారపడుతున్నాయి. మన దేశంలో చదివి విదేశంలోఉద్యోగం.మన దేశంలో గ్రాడ్యుయేట్ అమెరికాలో ఉన్నత విద్య.అమెరికాలో వరుడితోనే వివాహం.ఇలాప్రతిదీ అమెరికాపై ఆధార పడుతున్నాం. వ్యాపార ఎగుమతులు దిగుమతులకు కూడా ఆ దేశంపైనే విపరీతంగా ఆధార పడిన మనం ఇప్పుడు తగిన మూల్యం చెల్లించుకోకతప్పదు అనే పరిస్థితిలోఉన్నాం. కావునా ఇకనైనా అమెరికా పై అతిగా ఆధార పడవద్దు. ప్రపంచంలో అనేక దేశాలున్నాయి అని గ్రహించాలి.

- పి.సాయినాథ్, కర్నూలు

మనవి **ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఆహార భద్రతతోనే దేశ సంక్షేమం

**కేవలం కడుపు నింపే ఆహారంపై కాకుండా, సమతుల్యమైన, విభిన్నమైన ఆహార ప్రాధాన్యతకు దృష్టి సారించాలి. ఇందులో పండ్లు, కూరగాయలు,చిక్కుళ్ళు,పాలఉత్పత్తులు చేర్చబడాలి. ముఖ్య మైన విటమిన్లు, మినరల్స్‌తో ఆహార పదార్థాలను సుసంపన్నం చేయడం ద్వారా లోపాలను నిర్మూలించవచ్చు. పోషకమైన ఆహారం అందరికీ అందుబాటులోకి రావాలంటే వ్యవసాయ ఉత్పాదకతను పెంచాలి, పేదరికం, అసమానతలను లక్షిత జోక్యాలతో తగ్గించాలి. పోషకాహారానికి సంబంధించిన అవగాహన, విద్యను విస్తరించడం చాలాకీలకం. అలాగే సరైన ఆహార నాణ్య తను నిర్ధారించడం, ఆహార వ్యర్థాలను తగ్గించడం, వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడం వంటివి ఈ సంక్లిష్ట సమస్యను పరిష్క రించడానికి అత్యవ సరం. ప్రొటీన్లు అధికంగా ఉండే సోయాబీన్స్, కాయధాన్యాలు, మాంసం, గుడ్లు, పాల ఉత్పత్తులు మొదలైన ఆహార ఉత్పత్తులను అందరికీ అందుబాటులోకి తీసుకు రావడం ద్వారా పోషకాహార లోపాన్ని సమర్థవంతంగా నియంత్రించవచ్చు.**

డి.మోహన్‌రావు

గాలి, నీరు తర్వాత మానవ మనుగడకు అత్యంత ఆవశ్యకమైన మూడవ వనరు ఆహారం. ప్రతి పౌరుడికి వైవిధ్యమైన పోషకారం అందుబాటులో ఉంచడం, సరైన పోషణ, ఆర్థిక స్థోమత, ఆహార భద్రత కల్పించవలసిన బాధ్యత ప్రతి దేశంపై ఉంది. ప్రపంచవ్యాప్తంగా జనాభాకు సరిపడా ఆహారం ఉత్పత్తి అవుతున్నప్పటికీ, ఆకలి కేకలు మాత్రం ఆగడం లేదు. ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని కొనుగోలు చేయలేక, తక్కువ ఖరీదైన, అనారోగ్యకరమైన ఆహారాలపై ఆధారపడుతున్నారు. ఈ పరిస్థితికి అనేక అంశాలు దోహదపడుతున్నప్పటికీ, వాతావరణ అననుకూలత, సంఘర్షణలు, ఆర్థిక మాంద్యం, అసమానతలు, ఆహార వ్యర్థం వంటివి ప్రధానంగా పరిగణించవచ్చు ఐక్యరాజ్యసమితి విడుదల చేసిన 'ప్రపంచ ఆహార పోషకాహార స్థితి సోఫీ 2025' నివేదిక ప్రకారం, 2024లో ప్రపంచ జనాభాలో 8.2 శాతం అంటే దాదాపు 67.3 కోట్ల మంది దీర్ఘకాలిక ఆకలితో సతమతమవుతున్నారు. 2030 నాటికి ఈ సంఖ్య 51.2 కోట్లకు తగ్గవచ్చని అంచనా. ఇందులో 60 శాతం మంది ఆఫ్రికాలో కేంద్రీకృతం కావచ్చు అని నివేదిక పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా 280 కోట్లకు పైగా ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని పొందలేని స్థితిలో ఉన్నారు. ఈ పరిస్థితి పోషకాహార లోపానికి ప్రధాన కారణంగా పరిణమించింది. ప్రతీ ఒక్కరూ సరిపడా ఆహారం తీసుకునే హక్కును మానవ హక్కుగా గుర్తించారు. ఈ సందర్భంగా, వ్యవసాయ ఆహార ఉత్పత్తిని వృద్ధి చేయడం, అందరికీ ఆహార భద్రత కల్పించడం, పోషకాహార లోపాన్ని తగ్గించడం, దానివల్ల సంభవించే మరణాలను నివారించడం, ఆహార వ్యర్థాన్ని కనిష్ఠం చేయడం వంటి లక్ష్యాలను చేరుకోవడానికి ప్రతి దేశం కృషి చేయాలి. ఈ దిశగా ప్రభుత్వేతర ప్రయత్నాలకు కూడా ప్రోత్సాహం అందించాలి. సోఫీ నివేదిక తెలిపిన దాని ప్రకారం మన దేశంలో 17.20 కోట్ల మంది పోషకాహార లోపంతో బాధ పడుతున్నారు. 2006లో 24.3 కోట్ల మందితో పోలిస్తే ఇది మెరుగుదల అయినప్పటికీ,మనదేశం ఇప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా 48వ స్థానంలో, ఆసియాలో 7వ స్థానంలో ఉంది. సుమారు 42.9మంది ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని పొందలేకపోతున్నారు. ఆహార ధరలు, కొనుగోలు శక్తి మధ్య ఉండే అంతరం పెరగడమే దీనికి కారణం, ఇది దీర్ఘకాలిక ఆహార అభద్రతను సూచిస్తోంది. పోషకాహార లోపం ఇతర లక్షణాలను పరిశీలిస్తే, 18.7 శాతం మంది అంటే సుమారు 2.1 కోట్ల మంది పిల్లలు తక్కువ బరువుతో ఉన్నారు. అలాగే సుమారు 3.74 కోట్ల మంది పిల్లలు వయస్సుకు తగ్గ ఎత్తు లేకపోవడం దీర్ఘకాలిక పోషకాహార లోపానికి నిదర్శనం. 15-49 ఏళ్ల మహిళల్లో 53.7శాతం అంటే సుమారు 20.3కోట్ల మందికి రక్తహీనత పీడిస్తోంది. ఈ విషయంలో మనదేశం ప్రపంచంలోనే నాల్గవ స్థానంలో ఉంది.ఒకవైపు పోషకాహార లోపం తీవ్రంగా ఉండగా, మరో వైపు అధిక పోషకాహారం సమస్య కూడా పెరుగుతోంది. అధిక బరువు ఉన్న పిల్లలు 42 లక్షల మంది ఉన్నారు. గత దశాబ్దంలో స్థూలకాయం ఉన్న పెద్దల సంఖ్య రెట్టింపు అయి, ఇప్పుడు 7.14 కోట్లకు చేరుకుంది. వయస్సుకు తగ్గ ఎత్తు లేకపోవడం వలన మానసిక అభివృద్ధి కుంటుపడి, విద్యా విషయక పనితీరు తగ్గుతుంది. మరోవైపు, ఎత్తుకు



తగ్గ బరువు లేకపోవడం రోగనిరోధక శక్తిని బలహీనపరిచి, వ్యాధుల తీవ్రతను పెంచుతుంది. ఇక అధిక బరువు వలన హృదయ సంబంధ వ్యాధులు, మధుమేహం, క్యాన్సర్లు వచ్చే ప్రమాదం ఎక్కువవుతుంది. సరసమైన, ఆరోగ్యకరమైన ఆహారాల అందుబాటు లోపం దేశం అంతటా విస్తరించి ఉంది. దేశజనాభాలో 60శాతం పైగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. వ్యవసాయ ఉత్పాదకత తగ్గడం, జనాభా పెరుగుదల వలన వ్యవసాయ భూములు తగ్గిపోవడం వంటి సవాళ్లను ఈ రంగం ఎదుర్కొంటోంది. అభివృద్ధి చెందుతున్న దేశాలలో 70 శాతం కంటే ఎక్కువ మంది పల్లెల్లో నివసిస్తున్నారు. అయినా అనేక కారణాల వల్ల వ్యవసాయం కుంటుపడింది. ఆఫ్రికాలోని కొన్ని దేశాలలో కరవు నిత్యం తాండవిస్తూనే ఉంది. ఆసియాలో దాదాపు 60 శాతం జనాభా పోషకాహార లోపంతో బాధపడుతున్నారు.అదే ఆఫ్రికాలో ఆ శాతం 75 దాటింది. ఆర్థిక సమస్యల కారణంగా దేశంలోని అనేక కుటుంబాలలో, ముఖ్యంగా పిల్లలకు, పోషకాహారం అందుబాటులో ఉండటం లేదు. పోషకాహార లోపం, ఆహార అభద్రత ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాలలో కేంద్రీకృతమై ఉన్నాయి. పోషకాహార వైరుధ్యానికి మూల కారణాలను పరిశీలిస్తే దేశం ఆహార ఉత్పత్తిలో ముందంజలో ఉన్నప్పటికీ, మెజారిటీ ప్రజలు పోషక విలువలున్న పండ్లు, కూరగాయలు, పప్పులు, పాల ఉత్పత్తులు వంటి ఆరోగ్యకరమైన ఆహారాన్ని కొనుగోలు చేయలేకపోవడమే మనదేశంలో పోషకాహార వైరుధ్యాన్ని సూచిస్తోంది. పేదరికం కారణంగా కోట్ల మంది ప్రజలు కేవలం అధిక క్యాలరీలున్న బియ్యం, గోధుమల వంటి ప్రధాన ఆహారధాన్యాలపై మాత్రమే ఆధారపడక తప్పడం లేదు. దీనివల్ల వారికి తగినన్ని విట మిన్లు, ఖనిజాలు అందక 'దాగిఉన్న ఆకలి'అనే సమస్య ప్రబలుతోంది. ముఖ్యంగా లింగ అసమానత వలన,కుటుంబంలో మహిళలు,బాలికలకు ఆహారపంపిణీలో వివక్ష ఏర్పడి వారి ఆరోగ్యం దెబ్బతింటోంది. మరోవైపు, అపరిశుభ్రత, సరియైన పారిశుధ్య లోపంవల్ల ప్రజలు తరచుగా వ్యాధుల బారినపడుతూ, తీసుకునే ఆహారంలోని పోషకా లను శరీరం సరిగా గ్రహించలేకపోతోంది.ఆహారం, పోషక భద్రతకు సంబంధించిన పథకాలు మనదేశంలో అత్యంత కీలకమైనవి. వాటిలో ప్రధానమైనవిపరిశీలిస్తే జాతీయ ఆహార భద్రతాచట్టం ప్రధానమైంది. దీనికింద పేదవారికి చౌకదుకాణాల ద్వారా చాలా తక్కువ ధరకే ఆహార ధాన్యాలను అందిస్తున్నారు. పీఎం పోషణ్ పథకం బడికెళ్ళే పిల్లలందరికీ ఉచితంగా వేడి భోజనం అందిస్తోంది. పోషణ్ అభియాన్ అనేది పిల్లలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులలో పోషకాహార లోపాన్నితగ్గించడానికి దృష్టి సారించిన జాతీయ మిషన్. మనదేశం ఎదుర్కొంటున్న పోషకాహార వైరుధ్యాన్ని పరిష్కరించడానికి సమగ్రమైన, బహుళ అంచెల వ్యూహాలు తప్పనిసరి. కేవలం కడుపు నింపే ఆహారంపై కాకుండా, సమతుల్యమైన, విభిన్నమైన ఆహార ప్రాధాన్యతకు దృష్టి సారించాలి. ఇందులో పండ్లు, కూరగాయలు,చిక్కుళ్ళు,పాలఉత్పత్తులు చేర్చబడాలి. ముఖ్యమైన విటమిన్లు, మినరల్స్‌తో ఆహార పదార్థాలను సుసంపన్నం చేయడం ద్వారా లోపాలను నిర్మూలించవచ్చు. పోషకమైన ఆహారం అందరికీ అందుబాటులోకి రావాలంటే వ్యవసాయ ఉత్పాదకతను పెంచాలి, పేదరికం, అసమానతలను లక్షిత జోక్యాలతో తగ్గించాలి. పోషకాహారానికి సంబంధించిన అవగాహన, విద్యను విస్తరించడం చాలాకీలకం. అలాగే సరైన ఆహార నాణ్య తను నిర్ధారించడం, ఆహార వ్యర్థాలను తగ్గించడం, వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడం వంటివి ఈ సంక్లిష్ట సమస్యను పరిష్కరించడానికి అత్యవ సరం. ప్రొటీన్లు అధికంగా ఉండే సోయాబీన్స్, కాయధా న్యాలు, మాంసం, గుడ్లు, పాల ఉత్పత్తులు మొదలైన ఆహార ఉత్పత్తులను అందరికీ అందుబాటులోకి తీసుకురావడం ద్వారా పోషకాహార లోపాన్ని సమర్థవంతంగా నియంత్రించవచ్చు. ●

# నైపుణ్యలేమితో యువత ఇబ్బందులు!

బి.మధుసూదన్ రెడ్డి

పదిహేను నుంచి ఇరవైనాలుగేళ్ల ఏండ్ల వయస్సు కలిగిన ప్రపంచ యువత చదువులు, కొలువులు లేదా నైపుణ్యాభివృద్ధి శిక్షణల్లో తప్పనిసరిగా నిమగ్నం కావాలి. దానికి విరుద్ధంగా చదువులు, కొలువులు లేదా నైపుణ్య శిక్షణలు లేకుండా నేటి యువశక్తి నిర్వీర్యం కావడం ప్రపంచ మానవాళికే శాపంగా మారే ప్రమాదం ఉందని ఐఎల్ఓ అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. గత నాలుగు ఏండ్లుగా ప్రపంచ కార్మిక మార్కెట్లో యువత భాగస్వామ్యం పెరగడంతో పాటు రానున్న రెండేళ్ళలో కూడా మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. గ్లోబల్ ఎంప్లాయిమెంట్ ట్రెండ్స్ నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా కోవిడ్ అనంతరం 15 -24 ఏండ్ల యువత చదువు, కొలువు లేదా శిక్షణల్లో ఏదీ చేయకుండా ఖాళీగా ఉంటూ నేడు పెద్ద ప్రపంచ సమస్యగా మారుతున్నదని విశ్లేషిస్తున్నారు.ఎలాంటి ప్రయోజనకరమైన పనులకు దూరంగా నిష్క్రియాత్మకంగా తిరుగుతున్న యువతను"నాట్ ఇన్ ఎంప్లాయిమెంట్, ఎడ్యుకేషన్ ఆర్ ట్రేనింగ్, ఎన్ఈఈటీ (ఉద్యోగం, చదువు లేదా శిక్షణల్లో లేనివారు)" వర్గంగా భావించి అధ్యయనం చేశారు. 2023లో 13 శాతంగా నమోదైన నిరుద్యోగ రేటుతో 64.9 మిలియన్ల యువత ఉండగా 2019లో 13.8 శాతంగా గమనించబడింది. 2024లో నిరుద్యోగ రేటు 12.8 శాతానికి తగ్గవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా అరబ్ స్టేట్స్, తూర్పు ఆసియా, ఆగ్నేయ ఆసియా, పసిఫిక్ ప్రాంత దేశాల నిరుద్యోగ రేటు 2019తో పోల్చితే 2023లో అధికంగా కనిపించడం విచారకరం. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో గౌరవప్రదమైన ఉద్యోగాల కొరతతో నీట్ విభాగంలో యువత కొట్టుమిట్టాడుతున్నట్లు తెలుస్తున్నది.2023లో ప్రతి ఐదుగురిలో ఒక్కరు, అనగా దాదాపు 20 శాతం వరకు ప్రపంచ యువత నీట్ స్థాయిలో ఉన్నట్లు తెలుతున్నది. మహిళల్లో దాదాపు 33.33 శాతం వరకు, అనగా ప్రతిముగ్గురిలో ఒక్క మహిళ నీట్ దుస్థిలో ఉన్నట్లువిధితం అవుతున్నది. నీట్ కెటగిరిలో జింబాబ్వే యువత 32.2 శాతం, భారత్ 23.5 శాతం, నైజీరియా 13.9 శాతం, యూకే 12.8 శాతం, ఫ్రాన్స్ 11.8 శాతం, యూఎస్ 11.2 శాతం, జర్మనీ 7.5శాతం, చైనా 5.9 శాతం యువత ఉన్నట్లు గణాంకాలు వివరిస్తున్నాయి. గౌరవప్రదమైన, అర్హతకు తగిన ఉద్యోగ ఉపాధులు లేక ప్రపంచ యువత అయోమయం, నిరాశానిస్పృహల్లో మగ్గుతున్నారని ఐఎస్ఓ నివేదిక వెల్లడిస్తున్నది. యువకులతో పోల్చితే యువతులు ఉద్యోగ సాధనలో వెనుకబడి ఉండడం (2023లో మాత్రం యువకుల నిరుద్యోగ రేటు 12.9శాతం, యువతులకు 13 శాతం) గమనించారు. ప్రపంచవ్యాప్తంగా నీట్ యువతలో యువతులకు 28.1 శాతం, యువకులకు 13.1శాతం నిరుద్యోగ రేటు నమోదు అయ్యింది.2024లో ప్రపంచ నిరుద్యోగ రేటు కొంతపెరగవచ్చనే అంచనాలు మన కలవరానికి కారణం అవుతున్నాయి. అధిగమిస్తూ నేటి ప్రపంచ యువత తమ నైపుణ్యాలు పెంచుకుంటూ, ఉన్నత విద్యను అభ్యసిస్తూ ఆకర్షణీయ ఉద్యోగాల్లో స్థిరపడడానికి ప్రణాళికలు అమలు పరుచుకోవాలని, ప్రభుత్వాలు కూడా ఈ దిశగా పటిష్ట అడుగులు వేయాలని సూచిస్తున్నారు. 2023-24 వివరాల ప్రకారం 15 ఏండ్లు దాటిన యువత లేబర్‌ఫోర్స్ పారేటిసిపేషన్ రేటు 60.1 శాతంగా నమోదు కావడం గమనించాల్సిన అంశం. అధిక ఆదాయం కలిగిన అభివృద్ధి చెందిన దేశాల్లో 17 శాతం యువత తాత్కాలిక ఉద్యోగాల్లో ఉండగా, 76 శాతం యువత శాశ్వత ఉద్యోగాల్లో స్థిరపడ్డట్లు తెలుస్తున్నది. మధ్య ఆదాయ దేశాల్లో 17శాతం స్వయం ఉపాధుల్లో, 22 శాతం తాత్కాలిక ఉద్యోగాల్లో, 57శాతం శాశ్వత ఉద్యోగాల్లో పని చేస్తున్నట్లు తేలింది. రానున్న ఈ సంక్షోభాన్ని గుర్తించి నేటి యువతను సన్మార్గంలోకి తీసుకువచ్చి, ప్రపంచ మానవాళి అభివృద్ధికి దోహదపడే విధంగా మలుచుకోవడానికి అన్నివర్గాలు సమిష్టి కృషిచేయాలి.యువతలో నైపుణ్యం పెంపొందించే చదువులు అందుబాటులో ఉండాలి. ●


# అమ్మతనానికి అనేక సవాళ్లు!

యేచన్ చంద్ర శేఖర్

సృష్టిలో ప్రతి ప్రాణికీ జన్మప్రదాత అమ్మ. ప్రసవ వేదన పడేది అమ్మ. ప్రాణ ప్రతిష్ట పోసేది అమ్మ. ప్రతి స్త్రీ జీవితంలో మాతృత్వం అనేది ఒక దివ్య మధురానుభూతి. పెళ్ళైన ప్రతి జంట కాలానుగుణంగా తల్లిదండ్రులు కావాలని కలలు కనడం సర్వసాధారణం. అయితే, మారిన జీవనశైలి, ఉరుకులు పరుగుల పోటీ జీవితంలో మానసిక ఒత్తిడి, పర్యావరణ కాలుష్యం లాంటి కారణాలతో కొంత మంది జంటల ఈ కల అంత సులభంగా సాకారం కావడం లేదు. ఇటీవలి కాలంలో వంధ్యత్వ శాతంలో పెరుగుదల, గర్భధారణను ఆలస్యం చేస్తున్న జంటల సంఖ్య పెరుగుదల, పెరుగుతున్న అవగాహన కారణంగా ఇన్ విట్రో ఫెరిలైజేషన్ (ఐవిఎఫ్) ఇతర సహాయక పునరుత్పత్తి సాంకేతికతలకు (ఏఆర్టి) డిమాండ్ పెరుగుతోంది. కాగా,భారతదేశంలో వంధ్యత్వ సమస్యతో బాధపడుతున్న జంటల కోసం ఇన్‌విట్రో ఫెర్టిలైజేషన్ (ఐవిఎఫ్) అత్యంత ప్రజాదరణ పొందిన అధునాతన వంధ్యత్వ చికిత్స. భారతదేశంలో ప్రధానంగా ప్రైవేట్ రంగం ద్వారా వంధ్యత్వ చికిత్సలు అందుబాటులో ఉన్నప్పటికీ సామాన్యులకు వాటి లభ్యత గణనీయంగా తగ్గిపోతోంది. అధిక ఖర్చులు, ప్రభుత్వ రంగ సేవల కొరత,పట్టణ,గ్రామీణ మౌలిక సదుపాయాల మధ్య విస్తృత అంతరం దీనికి ప్రధాన కారణం. ఈ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఇటీవలి కాలంలో ప్రభుత్వ చొరవతో మారుతున్న నిబంధనలు, ప్రజలలో పెరుగుతున్న అవగాహనతో పరిస్థితిలో కొంత ఆశావహ మార్పు గోచరిస్తున్నప్పటికీ ముఖ్యమైన అడ్డంకులు అలాగే అపరిష్కృతంగా కొనసాగుతున్నాయి. ఇటీవలి గణాంకాల ప్రకారం, భారతదేశంలోని దదాపు 27.5 మిలియన్ల వంధ్య జంటలలో ఒక శాతం ఐవిఎఫ్ సహా సహాయక పునరుత్పత్తి సాంకేతికతను (అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ) ఆశ్రయిస్తారు. 2025లో భారతీయ ఐవిఎఫ్ మార్కెట్ వేగంగా వృద్ధి చెందుతుండగా, దేశవ్యాప్తంగా 2,500 కంటే ఎక్కువ సంతానోత్పత్తి కేంద్రాలు మెట్రో నగారాలలో (ఢిల్లీఎన్‌సిఆర్, ముంబై, అహ్మదాబాద్, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్, బెంగళూరు పూణే) కేంద్రీకృతమై ఉన్నాయి. ఇన్‌విట్రో ఫెర్టిలైజేషన్ (ఐవిఎఫ్) అనుసరించే చాలా మంది మహిళలలో గర్భధారణ విజయవంతం అయ్యేందుకు సాధారణంగా రెండు నుండి మూడు చక్రాలు (సైకిల్స్) అవసరం అవుతుంది. అయితే స్త్రీ వయస్సు, రోగ నిర్ధారణ, ఆరోగ్యపరిస్థితి వంటి అంశాలు చక్రాల సంఖ్యను గణనీయంగా ప్రభావితం చేస్తాయి. సగటున, ప్రతి ఐవిఎఫ్ చక్రం చికిత్సకు దాదాపు రూ.70,000 నుండి రూ.1,25,000 వరకు ఖర్చవుతుంది. కాగా ఈ మొత్తం ఆసుపత్రి నుండి ఆసుపత్రికి మారుతూ ఉంటుంది. భారతదేశంలో ప్రపంచస్థాయి సంరక్షణ,అధిక విజయ రేటును అందించే అనేక అగ్రశ్రేణి ఐవిఎఫ్ కేంద్రాలు గల ఉత్తమ



నగరాల్లో ఢిల్లీ ఒకటిగా నిలుస్తుంది. భారతదేశంలోని2022 సరోగసీ (నియంత్రణ)చట్టం దోపిడీని నిరోధించడమే లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, సంతానోత్పత్తి లేక నిరాశానిస్పృహలకు గురైన జంటలు,దుర్బల మహిళలను దోపిడీ చేసే అక్రమ శిశువుల అక్రమ రవాణా పథకాలు దేశంలో అప్పుడప్పుడూ బయటపడుతూనే ఉన్నాయి. ఐవిఎఫ్,సరోగసీ (అద్దె గర్భం) ముసుగులో పనిచేసే నేరపూరిత నెట్‌వర్క్‌లు తప్పుడు పత్రాలను సృష్టించి పెద్దమొత్తంలో డబ్బుకు అక్రమ రవాణా చేయబడిన శిశువులను విక్రయిస్తాయి. భారతదేశంలో పుట్టబోయే బిడ్డకు సరోగెట్ తల్లితో జన్యుపరమైన సంబంధం లేకుండా తల్లిదండ్రుల గుడ్డు, వీర్యకణాలను ఉపయోగించి ప్రయోగశాలలో పిండాన్ని తయారు చేసి తర్వాత ఆ పిండాన్ని సరోగెట్ తల్లి గర్భంలో ప్రవేశపెట్టే గెస్టేషనల్ సరోగసీ", సరోగెట్ తల్లి గుడ్డును తండ్రి వీర్యకణంతో ఫలదీకరణం చేసే ట్రెడిషనల్ సరోగసీ" పద్ధతుల ద్వారా తల్లిదండ్రులయ్యే అవకాశం ఉంది. అయితే, ట్రెడిషనల్ సరోగసీ పద్ధతిలో సరోగెట్ తల్లికి పుట్టే బిడ్డతో జన్యుపరమైన సంబంధం ఉండడంతో న్యాయపరమైన చిక్కులు ఉండే అవకాశం ఉంది. కాబట్టి ఈ విషయంలో ముందుగానే న్యాయపరమైన జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి. సరోగసీ (నియంత్రణ) చట్టం, 2021 వాణిజ్య సరోగసీని నిషేధించేందుకు, నైతిక ప్రమాణాలను స్థాపించడానికి మహిళలను ఆర్థిక దోపిడీ నుండి రక్షించడానికి రూపొందించబడింది. భారతదేశంలో వాణిజ్య సరోగసీ ప్రక్రియను నిషేధించినందున, ఇప్పుడు అది అక్రమ మార్గంలో దుర్వినియోగం అవుతోంది. సంతానం లేని భారతీయ జంటలకు పరోపకార ఏర్పాట్లకు పరిమితం చేయాల్సి న ఈ చట్టం, దోపిడీని తొలగించడానికి బదులుగా దుర్బల మహిళలకు మరింత ప్రమాదకరంగా పరిణమించింది.పారదర్శక నియంత్రణ లేకపోవడం వలన ప్రధానంగా స్వల్పాదాయ నేపథ్యం నమోదుకాని దాతల ద్వారా మహిళలు ఐవిఎఫ్ దుర్వినియోగానికి గురవుతుంటారు. తమ ఆర్థిక అవసరాలను తీర్చుకునేందుకు మహిళలు తమ అండాలను అమ్ముకునేలా మధ్యవర్తులు వారిని ప్రలోభపెట్టి బలవంతం చేస్తారు. పని పూర్తయినతరువాత కొందరు మధ్యవర్తులు క్లినిక్‌లుసదరు మహిళలకు ఎంతో కొంత ముట్టచెప్పి ఒప్పందం కుదుర్చుకున్న మొత్తాన్ని చెల్లించకుండా దాట వేస్తారు. గర్భధారణ విజయావకాశాలను పెంచడానికి, కొన్ని క్లినిక్‌లు బహుళ పిండ బదలీలను నిర్వహించడం,హార్మోన్ చికిత్సల దుష్ప్రభావాలను పూర్తిగా వివరించకపోవడం వలన పిండదాతలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉంటుంది. సరైన పరిహారం లభించని పిండదాతలు తరచుగా ఐవిఎఫ్ ప్రక్రియానంతరం ఉత్పన్నమయ్యే సమస్యలకు అవసరమైన తదుపరి సంరక్షణను భరించలేరు. సికింద్రాబాద్‌లోని యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ ద్వారా సరోగసీ ప్రక్రియ ద్వారా బిడ్డను పొందిన జంట అనుమానం వచ్చి డిఎన్ఏ పరీక్ష నిర్వహించగా, వారికి అందించబడిన బిడ్డతో వారికి జీవసంబంధమైన సంబంధం లేదని తేలింది. విషయాన్ని వారు జూలై 2025లో పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసుల విస్తృత దర్యాప్తులో అది బహుళ సంవత్సరాల రాకెట్టును బహిర్గతం చేసింది. పోలీసుల ప్రకారం, క్లినిక్ యజమాని ఐవిఎఫ్ బదులు సరోగసీకి జంటను ఒప్పించి, సరోగసీ నిర్వహించకుండానే రూ.35 లక్షలు వసూలు చేశారు.వాస్తవానికి, సరోగసీ ప్రక్రియలను నిర్వహించకుండానే తరచుగా పేదకుటుంబాల నుండి ఏజెంట్లద్వారా నవజాత శిశువులను కొనుగోలు చేసి సంతానం లేని జంటలకు లక్షాల్లో విక్రయించింది. ●



సత్యమేవ జయతే
భారత ప్రభుత్వం



# వృద్ధి. అవకాశం. శ్రేయస్సు.
# ఆంధ్ర ముందుంది

## ₹13,400 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం & జాతికి అంకితం





## శ్రీ నరేంద్ర మోదీ

**గౌ॥ ప్రధానమంత్రి**

వారి అమృత హస్తాల మీదుగా

**గురువారం, 16 అక్టోబర్, 2025 మధ్యాహ్నం 12:00 గంటల నుండి**

**రాగ మయూరి గ్రీన్ హిల్స్, నన్నూరు, కర్నూలు, ఆంధ్రప్రదేశ్**

### శంకుస్థాపన

- కర్నూలు-III పిఎస్ వద్ద పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల సమీకరణ కోసం ట్రాన్స్‌మిషన్ వ్యవస్థ బలోపేతం
- జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి కార్యక్రమం కింద ఓర్వకల్ పారిశ్రామిక ప్రాంతం
- జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి కార్యక్రమం కింద కొప్పర్తి పారిశ్రామిక ప్రాంతం
- NH-516C లోని సబ్బవరం నుండి షీలానగర్ సెక్షన్ వరకు 6 లేన్ల యాక్సెస్ కంట్రోల్డ్ గ్రీన్‌ఫీల్డ్ హైవే
- రెండు రైల్వే ప్రాజెక్టులు - కొత్తవలస మరియు విజయనగరం మధ్య 4వ రైలు మార్గం & పెందుర్తి మరియు సింహాచలం నార్త్ మధ్య రైలు ఫ్లైఓవర్ మార్గం

### ప్రారంభోత్సవం

- NH-71 లోని పీలేరు నుండి కాలురు సెక్షన్ (భాక్రపేట వరకు) నాలుగు లేన్లతో సహా ఆరు రోడ్లు & హైవేల ప్రాజెక్టులు
- కృష్ణా జిల్లా నిమ్మలూరు గ్రామంలో అడ్వాన్స్డ్ నైట్ విజన్ ప్రొడక్ట్స్ ఫ్యాక్టరీ
- చిత్తూరులో LPG బాట్లింగ్ ప్లాంట్

### జాతికి అంకితం

- శ్రీకాకుళం - అంగుల్ సహజ వాయువు పైప్ లైన్
- కొత్తవలస - బొడ్డవర సెక్షన్ & షిమిలిగూడ - గోరాపూర్ సెక్షన్ మధ్య రైలు మార్గాన్ని డబ్లింగ్ చేయడం

### ప్రయోజనాలు

- కర్నూలు నుంచి జాతీయ గ్రిడ్‌కు పునరుత్పాదక విద్యుత్తు సరఫరా, అనుసంధానం.
- రాయలసీమ ప్రాంతంలో కొప్పర్తి మరియు ఓర్వకల్లు వద్ద పారిశ్రామిక ప్రాంతాల అభివృద్ధి ద్వారా భారీ ఉపాధి కల్పన.
- విశాఖపట్నం, ఎస్ ఆర్ పురం, డి జి పేట, సి ఎస్ పురం, గుడివాడ, మరియు ఎన్. గుండ్లపల్లి పట్టణాలలో వివిధ రోడ్లు & హైవేలు ప్రాజెక్టుల ద్వారా రద్దీ తగ్గింది.
- ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు మరియు తెలంగాణల మధ్య వేగవంతమైన మరియు సులభతరమైన అంతర్‌రాష్ట్ర ప్రయాణం.
- తిరుపతి మరియు శ్రీ కాళహస్తి వంటి ప్రధాన పుణ్యస్థానాలకు మెరుగైన రాకపోకలు.
- కొత్తవలస - విజయనగరం మార్గంలో 4వ లైన్ ద్వారా విజయనగరం జిల్లాతో మరింత సౌకర్యవంతమైన రైలు అనుసంధానత వల్ల వాణిజ్య కేంద్రాలు, స్థానిక వ్యాపారానికి ఊతం.
- పెందుర్తి - సింహాచలం నార్త్ - దువ్వాడ రైలు కారిడార్ ద్వారా ఆర్థిక వృద్ధిని మరియు వేగవంతమైన రవాణాను పెంచడం.
- ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం జిల్లాలో గృహాలు, పరిశ్రమలు, వాణిజ్య యూనిట్లు, ఆటోమొబైల్ రంగాలు మరియు CNG స్టేషన్లకు పర్యావరణ అనుకూలమైన, తక్కువ ఖర్చుతో కూడుకున్న సహజ వాయువు సరఫరా.
- చిత్తూరులోని LPG బాట్లింగ్ ప్లాంట్ ద్వారా తక్కువ ధరలో అందుబాటులో ఉండనున్న గ్యాస్, దాదాపు 7.2 లక్షల మంది వినియోగదారులకు సేవలందించనున్న బాట్లింగ్ ప్లాంట్.

### వీరి సమక్షంలో

**శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్**
గవర్నర్, ఆంధ్రప్రదేశ్

**శ్రీ నారా చంద్రబాబు నాయుడు**
ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్

**శ్రీ కింజరపు రామ్మోహన్ నాయుడు**
కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి

**డా. చంద్రశేఖర్ పెమ్మసాని**
కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి

**శ్రీ భూపతి రాజు శ్రీనివాస వర్మ**
భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి

**శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్**
ఉప ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్

**శ్రీ బి.సి. జనార్ధన్ రెడ్డి**
రోడ్లు మరియు భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల మంత్రి, ఆంధ్రప్రదేశ్

**శ్రీ గొట్టిపాటి రవి కుమార్**
విద్యుత్ శాఖ మంత్రి, ఆంధ్రప్రదేశ్

**శ్రీ టి. జి. భరత్**
పరిశ్రమలు & వాణిజ్య శాఖ, ఆహార ప్రాసెసింగ్ మంత్రి, ఆంధ్రప్రదేశ్ & ఎమ్మెల్యే, కర్నూలు

**శ్రీ బస్తిపాటి నాగరాజు పంచలింగాల**
పార్లమెంట్ సభ్యులు, కర్నూలు

DD NEWS ఈ కార్యక్రమాన్ని DD న్యూస్ ప్రత్యక్ష ప్రసారంలో చూడండి.

6_6.qxd 10/15/2025 11:57 PM Page 1



# ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ



**అద్దంకి, ఆక్టోబరు 15, ప్రభాతవార్త**
8వ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం నిర్వహించే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షకు సంబంధించిన స్టడీ మెటీరియల్ విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కేఎస్‌లక్ష్మణ్‌రావు,ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంయుక్తంగా ప్రచురించిన మెటీరియల్ అద్దంకి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు అందజేశారు. ఈ సందర్భంగా జడ్‌పిహెచ్‌ఎస్ చక్రాయపాలెం విద్యార్థులకు ఎంఈఒ. కెవి శ్రీనివాస రావు చేతుల మీదగా పంపిణీ చేశారు. ఎన్ఎంఎంఎస్ పరీక్షకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు ఈ మెటీరియల్ ఎంతో ఉపకారంగా ఉంటుందని ఎంఈఒ తెలిపారు. అలాగే బుక్లెట్ ను ఉచితంగా అందజేయడం ద్వారా పేద విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అద్దంకి మండల యుటిఎఫ్ అధ్యక్షులు ఈ రామారావు,ప్రధాన కార్యదర్శి బి పూర్ణచంద్రరావు, పాఠశాల ఉపాధ్యాయులు అంకారావు, వీరాంజనేయులు, షంసుద్దీన్, శ్రీనివాసరావు, శ్రీనివాసరెడ్డి, హనుమంతరావు, రామ్మోహన్ పాల్గొన్నారు.

# హోలీ ఫేత్ హై స్కూల్‌లో

## ఏపిజె అబ్దుల్ కలాం జయంతి వేడుకలు





**అద్దంకి, ఆక్టోబరు 15,ప్రభాతవార్త**
అద్దంకి పట్టణంలోని హోలీ ఫేత్ హై స్కూల్ నందు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ కరెస్పాండెంట్ పి అరుణ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఎంతో పేదరికం నుండి దేశ అత్యున్నత స్థాయి నందుకొన్న మేధావి, ఇస్రో అంటే అబ్దుల్ కలాంగా క్షి పణి రంగంలో నిలిచిన గొప్ప వ్యక్తి అబ్దుల్ కలాం అని, అబ్దుల్ కలాం లాంటి వారి జీవితాలను నేటి విద్యార్థిని విద్యార్థులు చదువుకోవాలని అరుణ్ కుమార్ అన్నారు. అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు మాట్లాడుతూ భారతదేశ క్షి పణి పితామహుడు, మాజీ రాష్ట్రపతి,దృఢ సంకల్పానికి, నవీకరణకు,మానవత్వానికి జీవితాంతం చిరునామాగా నిలిచిన మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా అబ్దుల్ కలాంకి జేజేలు, జోహార్లు అని త్రిమూర్తులు అన్నారు. కలలు కనండి... సాకారం చేసుకోండి అని నేటి విద్యార్థిని విద్యార్థులకు పిలుపునిచ్చిన భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం వ్యక్తి కాదు గొప్ప శక్తి అని త్రిమూర్తులు అన్నారు. ఎం షణ్విత, ఎం ప్రేమ్చరణ్ నైన్త్ క్లాస్ విద్యార్థులు అబ్దుల్ కలాం జీవితం గురించి చక్కగా మాట్లాడారు. హోలీ ఫెయిత్ స్కూల్ పూర్వ విద్యార్థులైన మన్నం సాయిరాం, మన్నం ప్రేమ్ చందు వారి పేర్లతో వారి నాన్నగారైన మన్నం త్రిమూర్తులు అబ్దుల్ కలాంజ్ఞాపికను స్కూల్ కరెస్పాండెంట్ పి అరుణకుమార్‌కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్ నాగరాజు, స్వాతి లక్ష్మి, తిరుపతయ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వేలమూరిపాడు రోడ్డును పరిశీలించిన చిన్ని



**అద్దంకి ,అక్టోబరు 15, ప్రభాతవార్త**
అద్దంకి పట్టణములోని వేలమూరుపాడు రోడ్డులో జగనన్న కాలనీ వాసులకు ఇబ్బందికరంగా వున్న చెత్త డంపింగ్ ప్రాంతాన్ని స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్పొరేషన్ డైరెక్టర్ చిన్ని లక్ష్మి శ్రీనివాసరావు, శానిటరీఇన్స్పెక్టర్ బలరామిరెడ్డితో కలిసి పరిశీలించారు. జగనన్న కాలనీ వాసుల వినతి మేరకు వీరు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. చెత్త వేసేదానికి ఆ ప్రాంతంలో కంపోస్టల్ టిన్ ఏర్పాటు చేస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.

## నంద్యాల, కోడుమూరులలో మంత్రులు సమీక్షా సమావేశం





**అద్దంకి అక్టోబరు 15, ప్రభాతవార్త**
భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీపాటు సీఎం నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యామంత్రి నారా లోకేష్‌లు పాల్గొననున్న బహిరంగ సభ జనసమీకరణ విషయమై పలువురు రాష్ట్ర మంత్రులు నంద్యాల, కోడుమూరులలో సమీక్ష సమావేశం నిర్వహించారు. కర్నూలులో గురువారం జరగనున్న ఈ బహిరంగ సభ ఏర్పాట్లు, జనసమీకరణపై ఆయా ప్రాంతాల నేతలతో మంత్రులు సమీక్షించారు. ఈ సమావేశంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, ఫరూక్, నారాయణతోపాటు ఉమ్మడి ప్రకాశం జిల్లా శాసనసభ్యులు పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**అద్దంకి ,అక్టోబరు 15, ప్రభాతవార్త**
భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 94 జయంతి వేడుకలు స్థానిక రోటరీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాస్త్రవేత్తగా, దేశ రాష్ట్రపతిగా, దేశానికి చేసిన సేవలు కొనియాడారు. ఆయన జీవితం దేశ యువతకి స్ఫూర్తి దాయకమైనదని పేర్కొన్నారు. అగ్ని, పృథ్వి మిస్సైల్ రూపకల్పనలో ప్రముఖ పాత్ర పోషించి మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియాగా పేరు తెచ్చుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు బాచిన శివధర పూర్ణచంద్రరావు, సెక్రటరీ అహారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శివ నాగేశ్వరరావు మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సంతాపం



**మార్టూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త**
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, విజయ డెయిరీ పాల ఉత్పత్తిదారుల సంఘం చిమ్మిరిబండమాజీ అధ్యక్షులు గాడిపర్తి శివ నాగేశ్వరరావు మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సంతాపం తెలియజేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. శివ నాగేశ్వరరావు మృతి కుటుంబ సభ్యులకు, తెలుగుదేశం పార్టీకి కుటుంబ సభ్యులకు తీరని లోటని అన్నారు. ఆయన మరణం, తీవ్ర విచారకరమన్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యున్నతి కోసం విశేష కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు.

## వృద్ధులకు అన్నదానం చేసిన దాత రత్నకుమార్



**మార్టూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త**
వరల్డ్ ఫుడ్ డే సందర్భంగా వలపర్ల హైస్కూల్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు తానికొండ రత్నకుమార్ స్థానిక అమ్మ ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు, స్వీట్స్, సోప్స్, పేస్టులు, బ్రష్‌లు, కొబ్బరినూనె, అద్దాలు, దువ్వెనలు పంపిణీ చేసి అనంతరం అన్నదానం చేశారు. ప్రతి సారి ఏదో ఒక సందర్భంగా వృద్ధులకు అన్నదానంతో పాటు వారికి ఉపయోగపడే వస్తువులను కూడా అందజేస్తున్నరత్నకుమార్ మాస్టర్‌కు ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చంద్రమన్మధరావులు తెలియజేశారు.

# సంక్షేమ హాస్టళ్లకు శాశ్వత భవనాన్ని ఏర్పాటు చేయాలి

## - సీపీఎం ప్రాంతీయ కమిటీ కన్వీనర్ బడుగు వెంకటేశ్వర్లు



**హనుమంతునిపాడు, అక్టోబర్ 15, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన హనుమంతునిపాడు గ్రామంలో ఎస్సీ బాలుర వసతి గృహం అరకొర సౌకర్యాలతో నడుస్తుందని దీనికి శాశ్వత భవనాన్ని ప్రభుత్వం మంజూరు చేసి నిర్మాంచాలని సీపీఎం ప్రాంతీయ కమిటీ కన్వీనర్ బడుగు వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహం ఇనుప రేకుల నివాసంలో నడుస్తుందని ఎండల తీవ్రతకు ఒక విద్యార్థి కూడా హాస్టల్లో ఉండటానికి అవకాశం లేదన్నారు. మొత్తం 90 మంది విద్యార్థులు నాలుగు ఇరుకుగదుల్లో ఉంటున్నారని ఒక్కొక్క గదికి ఒక ఫ్యాన్ మాత్రమే ఉందని సరైనటువంటి వసతులు లేవన్నారు. స్టోర్ రూమ్స్ సైతం వర్షం వస్తే కారే పరిస్థితి ఉందని తెలిపారు. 90మంది విద్యార్థులకు రెండు బాత్రూములు మాత్రమే ఉన్నాయని స్నానాలు ఆరు బయట చేయాల్సి వస్తుందని 90 మంది విద్యార్థులకు సరిపడంత నీటి వసతి సెంటెక్స్ బాక్స్ లేదన్నారు. హాస్టల్ లోపల మురికి తోటి కాలువలు నిండి ఉన్నాయని పారిశుధ్యం సక్రమంగా లేదని దోమల బెడద తీవ్రంగా ఉంటుందన్నారు. వారానికి ఒకటి లేదా రెండు సార్లు మాత్రమే మంచినీళ్లు సాగర్ సప్లై జరుగుతుందని, ఆ నీళ్లను నింపు పెట్టుకొని వారంతరం వాడుకుంటున్నా దీని వల్ల జలుబు దగ్గు జ్వరాలు లాంటి అనారోగ్య కారణాలకు గురవుతున్నారని విద్యార్థులు తెలిపినట్టు చెప్పారు. పాఠశాలలు ప్లాంట్ వాటర్ తాగటం హాస్టల్లో వీధి పైప్‌లైన్ వాటర్ తాగటం వలన సమస్య అధికమవుతుందని హాస్టల్లో కూడా బబుల్ వాటర్ సప్లై చేయుటకు ప్రభుత్వం నిధులు కేటాయించాలని తెలిపారు. గత సంవత్సరం హాస్టల్లో టూటర్స్ ఏర్పాటు చేశారని ఈ సంవత్సరం ఆ సౌకర్యం ఇంకా ఏర్పాటు చేయలేదని టూటర్స్‌ను ఏర్పాటు చేసి మెరుగైన విద్యా సౌకర్యం అందించి హాస్టల్ విద్యార్థులు ఉన్నత విద్యకు దోహదపడే విధంగా శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. హాస్టల్‌కు హనుమంతునిపాడు హైస్కూల్ పక్కన పక్కా బిల్డింగ్ నిర్మాణం కొరకు ప్రభుత్వం స్థలం కేటాయించిందని నేటికి బిల్డింగ్ నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయింపు జరగలేదని దళిత విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడి సొంత బిల్డింగ్ ఏర్పాటు చేసి సౌకర్యవంతంగా హాస్టల్లో తీర్చిదిద్ది విద్యార్థులకు సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా వీరు డిమాండ్ చేశారు. గత సంవత్సర కాలంలో ఈ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని విద్యార్థులు తెలిపినట్లు చెప్పారు. విద్యార్థులకు ఇచ్చేటువంటి యూనిఫామ్ క్లాత్ వరకే ఇచ్చారని టైలరింగ్ అవసరమైనటువంటి కుట్టుకూలి విద్యార్థులు కుటుంబాలు భరించాయని ప్రభుత్వం కుట్టుకూలీ ఖర్చులు చెల్లించాలని ప్రతి నెల కాస్మోటిక్ ఛార్జీలు పెరిగిన ధలకు అనుగుణంగా పెంచి చెల్లించాలని కోరారు. నేటికి విద్యార్థల సమస్యలు పరిష్కారం కాకపోవడం హాస్టల్ పట్ల సంక్షేమం పట్ల ప్రభుత్వ వైఖరిని తెలియపరుస్తుందని ఆందోళన వ్యక్తపరిచారు. దళిత విద్యార్థుల పట్ల వివక్షత విడనాడి వారి భవిష్యత్తును తీర్చిదిద్దుటకు అవసరమైన చర్యలు తీసుకుని సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య, ఏలియ రాజుతో పాటు హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పొదిలిలో వైసీపీ కోటి సంతకాల సేకరణ

# కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అన్నా



**కొనకనమిట్ల, అక్టోబర్ 15, ప్రభాతవార్త**
ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగాఆ ఉత్తర్వులను రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ వైసీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పొదిలి నగర పంచాయతీ పరిధిలోని 20వ వార్డు ప్రకాష్ నగర్, పొదిలి మండలం ఉప్పలపాడు గ్రామంలో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే, వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు పాల్గొన్నారు. ప్రజల మద్దతు కోటి సంతకాల సేకరణ ఈ ప్రభుత్వానికి కనువిప్పు కావాలని మాజీ ఎమ్మెల్యే అన్నా అన్నారు. మార్కాపురంలో వైద్య కళాశాల ఉండటం ఈ ప్రాంత పేద రోగులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, కుసుకుర్తి ఆదెన్న, రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కేవీ రమణారెడ్డి, వెంకటేశ్వరరావు, గొలమారి చెన్నారెడ్డి, నూర్జహాన్ బేగం, మాజీ జడ్పీటీసీ సాయి రాజేశ్వరరావు, మాజీ ఎంపీపీ కే.నరసింహారావు, నాయకులు గుజ్జుల సంజీవరెడ్డి, ఫిరోజ్ పలువురు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాల్లో క్యూఆర్ స్కానింగ్ తప్పనిసరి

## - ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఎక్సైజ్ అధికారుల హెచ్చరిక



**సింగరాయకొండ, అక్టోబర్ 15, ప్రభాతవార్త**
ప్రతి మద్యం దుకాణాల్లో బాటిల్స్ పై ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి మాత్రమే విక్రయాలు జరపాలని ఒంగోలు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వెంకట్ ఆదేశించారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సింగరాయకొండ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 15 తి4 మద్యం దుకాణాల యజమానులు, నౌకర్నామలతో బుధవారం సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. శివకుమారి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఈసీ వెంకట్ మాట్లాడుతూ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా క్యూఆర్ కోడ్ స్కానింగ్ తప్పనిసరి కాగా, నాణ్యమైన మద్యం మాత్రమే విక్రయిస్తున్నట్లు ప్రతి దుకాణం వద్ద ప్రత్యేక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.అలాగే డైలీ లిక్కర్ వెరిఫికేషన్ రిజిస్టర్‌ను కచ్చితంగానిర్వహించాలన్నారు.నిబంధనలు పాటించని దుకాణాలపై ఎప్పుడైనా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం షాపుల్లో కల్తీ మద్యం విక్రయాలు అమ్మిన గుర్తించిన లైసెన్స్ రద్దుచేసి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది,బెల్టు షాపుల యాజమాన్యం పాల్గొన్నారు.

# చేతుల పరిశుభ్రతతోనే ఆరోగ్యం



**సింగరాయకొండ, అక్టోబర్ 15,ప్రభాతవార్త**
చేతుల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం అవుతుందని ఎంపీడీవో డి.జయమని అన్నారు. బుధవారం మండలపరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ప్రపంచచేతుల పరిశుభ్రత దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో డి.జయమణి మాట్లాడుతూ చేతులు కడగకపోవడం వల్ల అనేక వ్యాధులు సోకే ప్రమాదం ఉందని, భోజనం ముందు, మలమూత్ర విసర్జన తరువాత తప్పనిసరిగా చేతులను శుభ్రం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీవై ఎంపీడీవో ఆర్.రమేష్ బాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పీ.రమేష్ బాబు,నరేగా ఏపీఓ సుభాషిణి, ఏపీఎం భాగ్యలక్ష్మి, ।దిదీళీ సూపర్వైజర్ ఎస్కే.రిజ్వానా, స్వచ్ఛ భారత్ కోఆర్డినేటర్ చిమట సుధాకర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నల్లగండ్లలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన

# గ్రామ కమిటీ సభ్యులు మలపాటి మనోహర్‌రెడ్డి



**హనుమంతునిపాడు, అక్టోబర్ 15, ప్రభాతవార్త**
మండలంలోని నల్లగండ్ల గ్రామంలో ప్రభుత్వం ఇటీవల నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి సూచనలతో గ్రామ పార్టీ అధ్యక్షులు మారంరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన బుధవారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు మలపాటి మనోహర్‌రెడ్డి పాల్గొని రేషన్ లబ్దిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్దిదారులకు రేషన్ సరుకులు సక్రమంగా అందించడానికి అదే విధంగా ఎటువంటి అవినీతి అక్రమాలు జరగకుండా నిరోధించేందుకు ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తున్నట్లు విశ్వసనీయత పారదర్శక పాలనకు నిదర్శనంగా తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ విండో డైరక్టర్ వేశపోగు రాజేష్, మలపాటి రవీంద్రరెడ్డి, తెల్లగడ్డం శ్రీనివాసులు, యెండ్లూరి అశోక్, వేశపోగు సుకుమార్, మాలపాటి జనార్ధన్‌రెడ్డి, డీలర్ వెంకటరెడ్డి, గ్రామస్తులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జెడ్.మేకపాడులో పోషణ్ మాహ్ కార్యక్రమం



**పొన్నలూరు,అక్టోబర్ 15, ప్రభాతవార్త**
మండలంలోని జెడ్.మేకపాడు అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం పోషణ్ మాహ్ (పోషణ మాసం)కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ వై.సత్యవతి మాట్లాడుతూ ఆరు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నపిల్లలు, కౌమారదశలో ఉన్న బాలికలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులను లక్ష్యంగా చేసుకుని, ఈ కార్యక్రమం అమలులో భాగంగా ప్రతి అంగన్వాడీ కేంద్రాల్లో మంచి పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గర్భిణీలు, పాలు ఇచ్చే తల్లులు, మహిళలు పూర్తి స్థాయిలో పోషకాలు అందే ఆహారం తీసుకోవాలని, తద్వారా ఆరోగ్యకరమైన పిల్లలు పుట్టి రేపటి రాబోయే రోజుల్లో బావిభారత పౌరులు అవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, తల్లిదండ్రులు, ఆశ కార్యకర్తలు, గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు

# బాధ్యతగా విధులను నిర్వర్తించాలి



**తాళ్లూరు, అక్టోబర్ 15,ప్రభాతవార్త**
చివాలయం సిబ్బంది బాధ్యత గా విధులు నిర్వర్తించాలని ఎంపీడీవో పి. అజిత సూచించారు. మండలంలోని విఠలా పురం గ్రామ సచివాలయాన్ని బుధవారం ఆమె తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి నిర్ణీత సమయానికి ఎంతమంది హాజరయ్యారనే విషయాన్ని తెలుసుకున్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఖచ్చితంగా చర్యలు ఉంటాయని సిబ్బందిని హెచ్చరించారు. గ్రామాల్లో జరుగుతున్న వివిధ సర్వేలను సకాలంలో ప్రభుత్వ సూచనల అనుగుణంగా పూర్తి చేయాలని సూచించారు.అనంతరం ఎస్ డబ్ల్యూ పీసీ షెడ్‌ను పరిశీలించి, మరమ్మత్తులు చేయించాలని పంచాయతీ కార్యదర్శి షేక్ షహనాజ్ బేగంకి సూచించారకార్యక్రమంలో వీఆర్వో రమణారెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నకిలీ మద్యం అరికట్టాలి - వైఎస్సార్‌సీపీ నిరసన ర్యాలీ



**సింగరాయకొండ, అక్టోబర్ 15, ప్రభాతవార్త**
నకిలీ మద్యం వ్యాప్తిని అరికట్టాలని, బెల్ట్ షాపులను నిర్మూలించాలని కొండేపి నియోజకవర్గం ఇంచార్జి, రాష్ట్ర పీఏసీ సభ్యుడు ఆదిమూలపు సురేష్ అన్నారు. నకిలీ మద్యం విక్రయాలకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో బుధవారం నియోజకవర్గ స్థాయి ధర్నార్యాలీని సింగరాయకొండలో నిర్వహించారు.స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని మండల వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుండి ప్లకార్డులతో ప్రారంభమైన ర్యాలీ ఎక్సైజ్ స్టేషన్ వరకు సాగింది. మాజీ మంత్రి, రాష్ట్ర పీఏసీ సభ్యుడు ఆదిమూలపు సురేష్, వైఎస్సార్‌సీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు, పీడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య ప్రధాన అతిథులుగా పాల్గొన్నారు.నేతలు మాట్లాడుతూ ప్రజారోగ్యాన్ని పక్కనబెట్టి నకిలీ మద్యాన్ని స్పిరిట్ రసాయనాలతో గ్రామాల నుండి పట్టణాల వరకు చలామణి అవనిచ్చి ప్రభుత్వం పేదల ప్రాణాలతో ఆటలాడుతోందని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. నాసిరకం మద్యం విక్రయాలు ప్రభుత్వం మోన ఆశీర్వాదంతోనే సాగుతున్నాయని, దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలి అని సురేష్ డిమాండ్ చేశారు.అనంతరం ఆయిదు ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎక్సైజ్ సీఐ ఎం.శివకుమార్‌కు నేతలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈసీ సభ్యుడు బత్తుల అశోక్ కుమార్ రెడ్డి, మండల కన్వీనర్ ఎం.వెంకట్రావు, మండల ప్రధాన కార్యదర్శి సాయి కోటి,నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కాలువలో పడిన మహిళ మృతదేహం గుర్తింపు



**బల్లికురవ, అక్టోబర్ 15, ప్రభాతవార్త**
ఈనెల 7వ తేదీన శావల్యాపురం మండలం గంటవారిపాలెం వద్ద అద్దంకి బ్రాంచి కాలువలో ప్రమాదవశాత్తు పడిపోయిన మహిళ మృతదేహాన్ని బుధవారం వైదన వద్ద గుర్తించినట్లు ఎస్సై నాగరాజు తెలియజేశారు. వివరాల్లోకి వెళ్తే.. వినుకొండ మండలం పిట్టబండగ్రామానికి చెందిన కర్రి పార్వతి(44), భర్త నాగరాజుతో కలిసి ఏడవ తేదీ సాయంత్రం సమయంలో శావల్యాపురం మండలం గంటవారిపాలెంలోని లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి గుడి వద్దకు నిద్ర చేయడానికి వెళ్లారు. ఆ రోజు రాత్రి ఆలయంలో నిద్రించి, మరుసటి రోజు ఉదయం సమయంలో గుడి పూజారి ఆమెను నిద్రలేపగా, ఆమె సమీపంలోని అద్దంకి బ్రాంచ్ కాలువ వద్దకు స్నానానికి వెళ్ళింది. ఆ సమయంలో ఆమె అనుమాన స్థితిలో కాలువలో పడి మునిగిపోయినట్ల, నీటి ప్రవాహానికి మృతదేహం మండలంలోని వైదన గ్రామ సమీపంలో కాలువ వంతెన వద్దకు కొట్టుకొని వచ్చినట్లు, మృతురాలి బంధువులు గుర్తించారు. కాలువ వెంట వెతుకుతుండగా 14వ తేదీ సాయంత్రం 5గంటల సమయంలో మృతదేహాన్ని గుర్తించి, స్థానిక పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్సై నాగరాజు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## బత్తుల నాగార్జునరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బలసాని యోహోషువ





**హనుమంతునిపాడు, అక్టోబర్ 15, ప్రభాతవార్త**
మండల పరిధిలోని నల్లగండ్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ బత్తుల నారాయణమ్మ గ్రామ కన్వీనర్ బత్తుల శ్రీనివాస్ రెడ్డి దంపతుల కుమారుడు యువ నాయకులు బత్తుల నాగార్జునరెడ్డి 37వ జన్మదిన వేడుకలు సందర్భంగా బుధవారం కనిగిరి పట్టణంలోని సీయోను ప్రార్ధన మందిరం నందు సంఘ కాపరి బలసాని రూబేను ఆధ్వర్యంలో 50 మంది పాస్టర్లతో కలిసి బలసాని యోహోషువ వారి కుటుంబ సభ్యులు కేక్ కట్ చేసి బత్తుల నాగార్జునరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాగార్జునరెడ్డి వారిని అభినందించారు.

# ఫోక్సో కేసులో ముద్దాయి అరెస్టు

## - ఏడేళ్ల చిన్నారిపై అఘాయిత్యంకు పాల్పడిన నిందితుడు సూరిబాబు

## - విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించిన డీఎస్పీ మొయిన్




**చీరాల టౌన్ ,అక్టోబర్ 15, ప్రభాతవార్త**
కామంతో కళ్ళు మూసుకుపోయి ఏడేళ్ల చిన్నారిపై అత్యాచారానికి పాల్పడిన 44 సంవత్సరాల వ్యక్తిపై ఫోక్సో కేసు నమోదు చేసి ఈపురుపాలె పోలీసులు అరెస్టు చేశారు.ఈ విషయం పై ఈపురుపాలెం పోలీసు స్టేషన్‌లో డీఎస్పీ మొయిన్ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఈ నెల 10వ తేదీన వేటపాలెం మండలం అక్కాయిపాలెం యానాది కాలనీలో మద్యం మత్తులో ఏడేళ్ల చిన్నారి బాలికపై అదే ప్రాంతానికి చెందిన బిట్ల సూరిబాబు మద్యం మత్తులో అత్యాచారానికి పాల్పడ్డాడు అన్నారు. అదే కాలనీలో నివసించే సూరిబాబు, చిన్నారికి తినుబండారాలు ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి పాడుబడిన ఇంటిలోకి తీసుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడ్డాడు అన్నారు. అయితే కూలి పనులకు వెళ్లి వచ్చిన తల్లిదండ్రులకు చిన్నారి బాలిక ఏడుస్తూ జరిగిన విషయం వివరించింది. దీంతో తల్లిదండ్రులు ఈపూరుపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వెంటనే స్పందించి చిన్నారి బాలికకు ఏరియా వైద్యశాలలో వైద్య పరీక్షలు నిర్వహించి సూరిబాబు పై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారన్నారు. కాగా బుధవారం మధ్యాహ్నం వేంటపాలెం మండలం కటారివారిపాలెం పరిసరాల్లోని జీడీ మామిడి తోటల్లో దాక్కున్న నిందితుడు సూరిబాబును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని కోర్టులో హాజరు పరుస్తామన్నారు. ఈ నేపథ్యంలో చిన్నారులు, మహిళల పట్ల అసభ్య ప్రవర్తనలకు పాల్పడే ఎవరిని విడిచిపెట్టేది లేదని చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ ఎండీ మొయిన్ హెచ్చరించారు. ఈ సమావేశంలో రూరల్ సీఐ శేషగిరిరావు, ఎస్సై చంద్రశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

7_7.qxd 10/15/2025 11:58 PM Page 1



## జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఘనంగా హ్యాండ్ వాష్ డే వేడుకలు



**సంతనూతలపాడు, అక్టోబర్ 15, ప్రభాతవార్త**
జన విజ్ఞాన వేదిక, జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట హైస్కూల్లో బుధవారం నాడు హ్యాండ్ వాష్ డే దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యాకమిటీ కన్వీనర్ బి.శ్రీనివాస రావు అధ్యక్షత వహించారు. ఈ ఏడాది దినోత్సవ థీమ్ 'క్లీన్ హ్యాండ్స్ ఆర్ విత్ఇన్ రీచ్' గా నిర్ణయించారు. చేతులు శుభ్రంగా కడుక్కోవడం ద్వారా జలుబు, జ్వరం, డయేరియా వంటి వ్యాధులను నివారించవచ్చని ముఖ్య అతిథులు పేర్కొన్నారు. విద్యార్థులు చేతులు కడుక్కోవడం యొక్క సరైన విధానాన్ని ప్రదర్శించి, పోస్టర్లు, నినాదాలతో శుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయులు పార్వతి శాంతి మాట్లాడుతూ భోజనం ముందు, టాయిలెట్ తర్వాత తప్పనిసరిగా చేతులు కడుక్కోవడం అలవాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వర్ణలత, అరుణ కుమారి, ముంతాజ్ బేగం, ఏ.శ్రీనివాసరావు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలు కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రావిపాడు గ్రామస్తులు




**కంభం, అక్టోబరు 15, ప్రభాతవార్త**
మండలంలోని రావిపాడు గ్రామంలో ఎవరైనా మృతిచెందితే అంత్యక్రియలు జరపాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని దశాబ్దాలుగా తమ గ్రామంలో అంత్య క్రియలు చేసుకోవాలంటే ప్రమాదకరమైన గుండ్లకమ్మ వాగును దాటి అంత్య క్రియలు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. అనారోగ్యంతో మృతి చెందిన అంజిరెడ్డికి బుధవారం బంధువులు అంత్యక్రియలు పూర్తి చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో ఉధృతంగా ప్రవహిస్తున్న గుండ్లకమ్మ వాగును దాటుతూ అంజిరెడ్డి మృతదేహాన్ని వాగు అవతలికి తీసుకువెళ్ళి అంత్యక్రియలు నిర్వహించాల్సి వచ్చింది. ఈ సమస్యపై ఇప్పటికే పలుమార్లు అధికారులకు, నాయకులకు విన్నవించినా ఎటువంటి ఉపయోగం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు తాము ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు ముక్తకంఠంతో అభ్యర్థిస్తున్నారు.

## వాసవి స్కూల్‌లో ఘనంగా ఏపిజె అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**మార్కాపురం రూరల్, అక్టోబరు 15, ప్రభాతవార్త**
మార్కాపురం పట్టణంలోని స్థానిక వాసవి విద్యానికేతన్ నందు ఏపిజె అబ్దుల్ కలాం జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంను ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు రంగయ్య మాట్లాడుతూ అబ్దుల్ కలామ్ గొప్ప మహనీయుడని, ఆయన మన భారతదేశం నందు జన్మించడం నిజంగా ఈ దేశానికే గర్వకారణమన్నారు. ఆయన భారత 11వ రాష్ట్రపతి అని, శాస్త్రవేత్త, ఇస్రోలో ఇంజనీర్‌గా పనిచేశారని తెలిపారు. "భారతదేశపు మిసైల్ మ్యాన్‌గా ఆయన పేరుగడించారని అన్నారు. 1969లో భారత అంతరిక్ష పరిశోధన సంస్థలో చేరి ఇస్రో మొట్టమొదటి స్వదేశీ ఉపగ్రహ ప్రయోగ వాహనం తయారీలో పని చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ రంజిత్, ఇన్చార్జి ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి



**మార్కాపురం రూరల్, అక్టోబరు 15, ప్రభాతవార్త**
భారతదేశానికి ఎంతో గౌరవం తీసుకువచ్చిన మాజీ రాష్ట్రపతి, భారతరత్న డా. ఏపిజె అబ్దుల్ కలాం జయంతి వేడుకలను బుధవారం ఇందిరా ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విహెచ్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ వెన్నా హనుమారెడ్డి కలాం చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డా॥ కలాం భారతదేశ మేధస్సుకు మూర్తిమత్వం. ఆయన జీవితం నిరుపేద కుటుంబం నుంచి ప్రారంభమై దేశ అత్యున్నత పదవికి చేరిన గౌరవప్రదమైన ప్రయాణం అని అన్నారు. క్షిపణి పితామహుడిగా, యువతకు మార్గదర్శిగా నిలిచారని తెలిపారు. ఆయన జీవితంలో ప్రతి అడుగు భారత యువతకు స్ఫూర్తిదాయకమని కలాం సేవలు దేశ చరిత్రలో చిరస్మరణీయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా శంకర్ బాబు, నర్సింగ్ ప్రిన్సిపాల్ విజయకుమారి, డీన్ డా.చంద్రరేఖ, డిప్లమా ఇన్‌చార్జ్ మాధవి, వివిధ విభాగాల హెచ్ఓడీలు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన జీవనానికి ఆహార భద్రత అవసరం



**గిద్దలూరు రూరల్, అక్టోబరు 15, ప్రభాతవార్త**
ప్రజలు ఆరోగ్యకరమైన జీవనాన్ని గడపాలంటే ఆహార భద్రత అవసరమని అందరికీ సురక్షితమైన, పోషకమైన ఆహారం అందుబాటులో ఉండాలని ప్రోత్సహించడానికి నేడు అక్టోబరు 16వ తేదీన ప్రపంచ ఆహార దినోత్సవాన్ని జరుపుకుంటారు. 1945లో ఐక్యరాజ్య సమితిలోని ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఏఓ) స్థాపించబడినందున ఈరోజును ప్రపంచ ఆరోగ్య దినోత్సవంగా ఎంచుకున్నారు. ఆకలిని నిర్మూలించడానికి, సుస్థిరమైన ఆహార వ్యవస్థలను ప్రోత్సహించేందుకు ప్రపంచ ఆహార దినోత్సవాన్ని ప్రత్యేకంగా ఎంచుకున్నారు. ఈ రోజున ప్రపంచ వ్యాప్తంగా ఆకలి మరియు పోషకాహార లోపం సమస్యలపై ప్రత్యేకంగా దృష్టిపెడుతుంది.

**ఆహార భద్రత, పోషకాహారం :**
ప్రతి ఒక్కరికి సరసమైన, సురక్షితమైన ,పోషకమైన ఆహారం అందేలా చేయడమే ప్రపంచ ఆహార దినోత్సవం ప్రధాన లక్ష్యం. మంచి ఆహార అలవాట్ల వలన కలిగే ప్రయోజనాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఆహార వృధాను అరికట్టడం, మన పొలాలలో, మార్కెట్లలో, మన భోజనంలో వైవిధ్యమైన పోషక ఆహారాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆహార దినోత్సవం సూచిస్తుంది.

**ఆహార దినోత్సవంపై అవగాహనలో ప్రపంచ వ్యాప్త సహకారం :**
ప్రపంచ వ్యాప్తంగా ప్రభుత్వాలు, ప్రభుత్వేతర సంస్థలు (ఎన్జీవోలు), స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు కలిసికట్టుగా ఈ ఆహార దినోత్సవం రోజున వివిధ కార్యక్రమాలలో పాల్గొని ఆహార దినోత్సవం యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించనున్నారు.

## ఆర్డిఎస్ఎస్ పనుల దృష్ట్యా నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**రాచర్ల, అక్టోబర్ 15, ప్రభాతవార్త**
మండలంలో జరుగుతున్న ఆర్డిఎస్ఎస్ పనుల దృష్ట్యా రాచర్ల, యడవల్లి విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో ఉన్న గ్రామాలకు నేడు విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని రాచర్ల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ కె బాల గురువయ్య బుధవారం తెలిపారు. రాచర్ల పరిధిలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, యడవల్లి గ్రామ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. విద్యుత్ వినియోగదారులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖ అధికారులకు, సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## మార్కాపురంలో తపాలా ఉద్యోగుల ధర్నా

**మార్కాపురం రూరల్, అక్టోబరు 15, ప్రభాతవార్త**
గ్రామీణ తపాలా ఉద్యోగుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవ యూనియన్ (ఏఐజీడీఎస్‌యు) జనరల్ సెక్రటరీ మహాదేవయ్యను విధుల నుండి తొలగించిన విషయం తీవ్ర కలకలం రేపింది. ఈ చర్యను నిరసిస్తూ మార్కాపురం కోర్టు సెంటర్ వద్ద తపాలా ఉద్యోగులు ఒక్కరోజు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం నాయకుడు రమణారెడ్డి మాట్లాడుతూ మహాదేవయ్య న్యాయంగా, పారదర్శకంగా ఉద్యోగుల హక్కుల కోసం పోరాడిన నాయకుడని, ఆయనను విధుల నుండి తొలగించడం 'హేయమైన చర్య' అన్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో దేశవ్యాప్తంగా తీవ్ర స్థాయిలో ఆందోళనలు కొనసాగుతాయి అని హెచ్చరించారు. ధర్నాలో బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్లు, తపాలా ఉద్యోగులు, పెద్ద ఎత్తున పాల్గొని మహాదేవయ్యకు మద్దతుగా నినాదాలు చేశారు. ఉద్యోగుల హక్కులను అణిచివేయాలనే కుట్రలో భాగంగానే ఈ తొలగింపు జరిగిందని వారు ఆరోపించారు. తపాలా వ్యవస్థలో పనిచేస్తున్న గ్రామీణ డాక్ సేవకుల అభ్యున్నతికి మహాదేవయ్య కృషిని గుర్తించి,ప్రభుత్వానికి సరిగ్గా స్పందించాలని ఈ ధర్నా ద్వారా పోరాటం కొనసాగిస్తామని వారు తెలిపారు.




# ప్రపంచం గర్వించే మేధావి అబ్దుల్ కలాం

### - అబ్దుల్ కలాంకు ఘన నివాళులర్పించిన వైసిపి శ్రేణులు





**యర్రగొండపాలెం, అక్టోబరు 15, ప్రభాతవార్త**
భారత దేశ రక్షణ రంగాన్ని అగ్రపథంలో నిలిపిన మహోన్నత వ్యక్తి, రాష్ట్రపతి పదవికే వన్నెతెచ్చిన మహనీయుడు డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం అని వైసీపీకి చెందిన పలువురు నాయకులు కొనియాడారు. యర్రగొండపాలెం పట్టణంలోని ఎమ్మెల్యే తాటిపర్తిచంద్రశేఖర్ క్యాంపు కార్యాలయం లో అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల పార్టీ అధ్యక్షులు ఏకుల ముసాలారెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మధ్య తరగతి కుటుంబంలో పుట్టిన అబ్దుల్ కలాం చిన్నవయసులోనే కుటుంబానికి ఆర్థికంగా తోడ్పాటు అందించడం కోసం సైకిలు తొక్కుతు వార్త పత్రికలను ఇంటింటికి వేసే వారని తెలిపారు. రామేశ్వరం నుంచి హస్తినాకు సాగిన ఆయన ప్రయాణంను ప్రతి భారతీయుడికి ఆదర్శమని కొనియాడారు. అబ్దుల్ కలాం ప్రొఫెసర్‌గా,రచయితగా,శాస్త్రవేత్తగా ఎదిగిన తీరు అపూర్వమని, ఏ రాజకీయ పార్టీలతో సంబందంలేని అబ్దుల్ కలాంను 2002లో జరిగిన రాష్ట్రపతి ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ రాష్ట్రపతి అభ్యర్థిగా కలాం పేరును ప్రతిపాదించగా ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలపడంతో రాష్ట్రపతిగా ఎన్నికైన గొప్పవ్యక్తి కలాం అని పెర్కొన్నారు. ఈ కార్యాక్రమంలో యర్రగొండపాలెం సర్పంచ్ అరుణ బాయి, రాష్ట్ర మహిళ విభాగపు కార్యదర్శి ఉడుముల అరుణా రెడ్డి, గంజివారిపల్లె సర్పంచ్ సుబ్బారెడ్డి, మొగుళ్ళపల్లి సర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి, చెన్నంపల్లి సర్పంచ్ సత్తిరెడ్డి, గురిజెపల్లి సర్పంచ్ ఫిలిప్, జిల్లా నాయకులు ఒబుల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇడుపూరు గ్రామంలో కిసాన్ గోష్టి కార్యక్రమం

### - రైతులకు శాస్త్రీయ సాగుపద్ధతులపై అవగాహన



**మార్కాపురం రూరల్, అక్టోబరు 15,ప్రభాతవార్త**
మార్కాపురం సబ్ డివిజన్ పరిధిలోని మార్కాపురం మండలం ఇడుపూరు గ్రామంలో ఆత్మ సంస్థ ఆధ్వర్యంలో కిసాన్ గోష్టి (రైతుల చర్చా కార్యక్రమం)ను బుధవారం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె) శాస్త్రవేత్త డాక్టర్ జి. రమేష్ పాల్గొని రైతులకు నూతన వ్యవసాయ సాగు పద్ధతులు, శాస్త్రీయ పద్ధతులు, ఎరువుల సముచిత వినియోగం, సేంద్రియ వ్యవసాయం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. రైతులు ఎదుర్కొంటున్న అనేక సందేహాలకు వారు నివృత్తి చేశారు. ఈ సందర్భంగా మార్కాపురం సబ్ డివిజన్ వ్యవసాయ సంచాలకులు డి బాలాజీ నాయక్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో అపరాలలో సంభవించే తెగుళ్ళు, చీడపీడల గురించి వివరించారు. వాటి నివారణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు, పురుగుమందుల వాడకంపై సూచనలు అందించారు. ఈ తరహా కార్యక్రమాలు రైతులకు శాస్త్రీయ దృక్పథం అందించడంలో, అధిక దిగుబడులు సాధించడంలో మేలు చేస్తాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెవికె ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జి రమేష్, శాస్త్రవేత్త టి వెంకటేశ్వర్ రెడ్డి, మార్కాపురం ఏడిఏ డి బాలాజీ నాయక్, మండల వ్యవసాయ అధికారి కే బుజ్జి భాయ్, ఆత్మ అసిస్టెంట్ టెక్నాలజీ మేనేజర్ వాణి, ఇడుపూరు గ్రామ వ్యవసాయ సహాయకులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## కాటంరాజు దేవాలయానికి బస్సు సౌకర్యం పునరుద్ధరించాలి

### - ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు



**మార్కాపురం రూరల్, అక్టోబర్ 15, ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా మార్కాపురం డివిజన్‌లోని శ్రీ వేణుతల కాటంరాజు దేవాలయానికి బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలంటూ ఆలయ కమిటీ సభ్యులు ఆర్టీసీ రీజనల్ మేనేజర్‌ను కోరారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్ నేతృత్వం లో బుధవారం ఒంగోలు ఆర్టీసీ కార్యాలయంలో రీజనల్ మేనేజర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గతంలో జమ్మనపల్లి-సుంకేశుల-కలనూతల-గుండంచర్ల-కాటంరాజు దేవాలయం-రంగాపురం వరకు నడిచిన బస్సు సేవలు హఠాత్తుగా నిలిపివేయబడ్డాయని తెలిపారు. ప్రస్తుతం బస్సు గుండంచర్ల వరకు మాత్రమే నడుస్తుండటంతో కాటంరాజు దువాలయం, రంగాపురం గ్రామాలకు వెళ్లే భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రతి గురువారం, ఆదివారం రోజుల్లో వందలాది భక్తులు దేవాలయాన్ని దర్శించేందుకు వస్తారని, వారిని దృష్టిలో ఉంచుకుని బస్సు సౌకర్యాన్ని తిరిగి ప్రారంభించాలని వారు విజ్ఞప్తి చేశారు. బస్సు కొనసాగింపును మార్కాపురం నుండి ప్రారంభిస్తే ప్రయాణికులకు మరింత అనుకూలంగా ఉంటుందని గంగరాజు యాదవ్ తెలిపారు. భక్తులకు బస్సు సౌకర్యం అందుబాటులో ఉందన్న విషయం గ్రామాల్లో ప్రచారం చేస్తామని కూడా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీనేత బంకా చిరంజీవి, ఆలయ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమం



**గిద్దలూరు, అక్టోబరు 15, ప్రభాతవార్త**
భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమాన్ని గిద్దలూరు నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అభివృద్ధి సంఘం అధ్యక్షులు గుడిసె మహబూబ్ బాషా ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. గిద్దలూరు పట్టణంలోని ఆలీంలు, హాఫీజ్లు, మరియు ముస్లిం జమాత్ అందరూ కలిసి ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుడిసె మహబూబ్ బాషా మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం సేవలో మన భారతదేశానికి చిరస్థాయిగా మిగిలిపోతాయని అన్నారు. ఆయన భారతదేశానికి మొట్టమొదట అగ్ని క్షిపణిని కనుగొన్న గొప్ప శాస్త్రవేత్తని అలాగే భారతదేశానికి రాష్ట్రపతిగా పనిచేసి ప్రపంచ దేశాలలోనే మంచి పేరును గడించి మన భారతదేశానికి గొప్ప పేరు ప్రతిష్టలు తెచ్చారని తెలిపారు. అబ్దుల్ కలాం సేవలు మరపురానివని ఆయన 94 జయంతి సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు లియాకత్ అలి, మౌలానా అబ్దుల్ హక్, మౌలానా అబ్దుల్ రషీద్, ఆఫీస్ ఉస్మాన్, మౌలానా గఫార్, చాంద్ భాషా, ఆలీబాబా, సయ్యద్ నాయబ్ రసూల్, జమాలుద్దీన్ మరియు ముస్లిం మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 161 మంది రైతులకు వెదురు మొక్కలు పంపిణీ చేసిన ఎంపిడిఓ ఎస్ వెంకట రామిరెడ్డి



**రాచర్ల, అక్టోబరు 15, ప్రభాతవార్త :**
సెర్ప్,ఇండస్ట్రీ వారు సంయుక్తంగా మంజూరు చేసిన వెదురు మొక్కలను మండలంలోని 161మంది రైతులకు ఎంపిడిఓ ఎస్ వెంకట రామిరెడ్డి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఎస్ వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ మండలంలో 161 మంది రైతులకు 9660 మొక్కలు మంజూరయ్యాయని ఒక్కొక్క రైతుకు 60 మొక్కల చొప్పున పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జాబ్ కార్డు ఉన్నవారే కాకుండా స్వచ్ఛందంగా రైతులు కావాలని అడిగిన వెదురు మొక్కలు అందివ్వడం జరుగుతుందని అన్నారు. మొక్కలు నాటిన మూడు సంవత్సరాలకు పంట సాగులోకి వస్తుందని అన్నారు. కాస్త ఓపికతో సాగు చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు వస్తాయన్నారు. మూడు సంవత్సరాల తర్వాత ఇండస్ట్రీ సిబ్బంది మార్కెటింగ్ సదుపాయం కూడా కల్పిస్తారని తెలిపారు. అనంతరం ప్రపంచ చేతుల శుభ్రత దినోత్సవం సందర్భంగా నాయకులు సంబంధిత అధికారులతో కలిసి చేతుల శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించి పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ షేక్ ఖాసింబి, ఇంచార్జి ఈఓఆర్‌డి అనిల్ కుమార్, మండల ఎంఈఓ వి గిరిధర శర్మ, ఉపాధి హామీ ఎపిఓ ఆర్ మహాలక్ష్మి మ్మ, వెలుగు ఏపిఎం కే నరేష్, మహిళా సమాఖ్య మండల సభ్యులు విజయలక్ష్మి మ్మ, నిర్మల, నాయకులు కాశిరెడ్డి, కళ్యాణ్ రెడ్డి, శ్రీనివాసులు, సాయి తదితరులు

# వైఎస్సార్‌సీపీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు అన్నా, ఉడుముల



**కొనకనమిట్ల, అక్టోబర్ 15, ప్రభాతవార్త**
ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగా ఆ ఉత్తర్వులను రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం, నిర్వహణ చేపట్టాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో మండల కేంద్రం కొనకనమిట్లలో గురువారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు, కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు మాట్లాడుతూ కోటి సంతకాల ప్రజా ఉద్యమం ఈ ప్రభుత్వానికి కను విప్పు కావాలన్నారు. ప్రజల మద్దతుతో మెడికల్ కళాశాల ప్రైవేటు పరాన్ని అడ్డుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు మోర శంకర్‌రెడ్డి, ఎంపీపీ మురళీకృష్ణ, జడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, సింగిల్ విండో మాజీ చైర్మన్ కామసాని వెంకటేశ్వరరెడ్డి, రాష్ట్ర ఐటీ వింగ్ కార్యదర్శి దొడ్డ ప్రసాద్‌రెడ్డి, నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఏలూరి సంజీవరెడ్డి, జిల్లా , నియోజకవర్గ మండల స్థాయి గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కొనకనమిట్లలో గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే



**కొనకనమిట్ల, అక్టోబర్ 15, ప్రభాతవార్త**
వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రతపై స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే కార్యక్రమం నిర్వహించారు. చేతులు ఏ విధంగా శుభ్రం చేసుకోవాలి, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అధికారులు,ఉద్యోగులు అందరూ చేతులు శుభ్రపరుచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఈశ్వరమ్మ, డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.శ్రీదేవి, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో బులెన్‌రావు, వెలుగు ఏపీఎం సుధాకరరావు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, వెలుగు సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలి

### - మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ



**హనుమంతునిపాడు, అక్టోబర్ 15, ప్రభాతవార్త**
సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని ఎంపీపీ గాయం సావిత్రి అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ గాయం సావిత్రి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి మాట్లాడుతూ మిట్టపాలెం గ్రామంలో బోరు లేక తాగునీటికి గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, గత ఐదు సమావేశాల నుండి మండల కేంద్రంలోని పశువైద్యశాల ప్రహరీ గోడ నిర్మించాలని విన్నవిస్తున్నప్పటికి అధికారులు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో హనుమంతునిపాడు గ్రామానికి ఇంటింటి కులాయి పైపులైన్ మంజూరు కాగా వాటికి సంబంధించిన వాటర్ పైపులు ఎక్కడ ఉంచారు అధికారులు తెలపడం లేదని అన్నారు. తదుపరి హౌసింగ్ ఏఈ అశోక్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మంజూరైన గృహాలు మార్చి వరకు లబ్దిదారులు నిర్మించుకోకుంటే మంజూరైన గృహాలు రద్దవుతాయని తెలిపారు. వ్యవసాయంలో ఆసక్తి ఉన్న ఎస్సీ, ఎస్టీలకు డ్రిప్ సిస్టం తీసుకోవాలనుకుంటే ప్రభుత్వం నుండి ఉచితంగా అందజేస్తున్నట్లు ఉద్యానశాఖ అధికారి విష్ణుప్రియ తెలిపారు. హనుమంతపురం పంచాయతీలో గత ప్రభుత్వంలో గృహాలు నిర్మించుకున్న లబ్దిదారులకు పెండింగ్‌బిల్లులు చెల్లించాలని సర్పంచ్ సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి అధికారులను కోరారు.ముందుగా డాక్టర్ బీఆర్‌అంబేద్కర్, మహాత్మాగాంధీ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రంగ సుబ్బరాయుడు, తహసీల్దార్ ఎస్‌కే నాగూర్ మీరా, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీకాంత్, పంచాయతీ రాజ్ ఏఈ బ్రహ్మయ్య, ఎంఈఓ2 రమణయ్య, వైస్ ఎంపీపీ బెంజిమెన్, రుద్రపాటి శోభ, ఎంపీటీసీ నారాయణస్వామి, తాని గుండాల తిరుపతిరెడ్డి, పలు శాఖల అధికారులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు కృషి చేయాలి



**రాచర్ల, అక్టోబర్ 15, ప్రభాతవార్త**
ప్రస్తుతం జరుగుతున్న పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు కృషి చేయాలని బంగారు బాల్యం జిల్లా నోడల్ అధికారి వి గిరిధర శర్మ అన్నారు. రాచర్ల ఆదర్శ, జడ్పీ ఉన్నత పాఠశాలల్లో జరుగుతున్న ఎఫ్ఏ-2 పరీక్షలను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు పరీక్షలను బాధ్యతగా నిర్వహించాలని అన్నారు. అనంతరం రాచర్ల జడ్పీ హైస్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా అబ్దుల్ కలాం

### - గ్రంధాలయంలో అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమం



**గిద్దలూరు రూరల్, అక్టోబరు 15, ప్రభాతవార్త**
గిద్దలూరు నగర పంచాయతీలోని శాఖ గ్రంథాలయం నందు అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమాన్ని లైబ్రరీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రామిరెడ్డి అధ్యక్షతన బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు మొర్రి పిచ్చయ్య హాజరయ్యారు. ముందుగా అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ అబ్దుల్ కలాం జీవిత చరిత్ర విద్యార్థులకు ఆదర్శ వంతంగా ఉందన్నారు. ఆయన పౌర పురస్కారాలైన పద్మభూషణ్, పద్మవిభూషణ్, భారతరత్నలతో సహా అనేక పురస్కారాలను అందుకున్నారన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులు మొర్రి పిచ్చయ్య మాట్లాడుతూ చదువుకోవడానికి పేదరికం అడ్డు రాదని, విద్య వలనే ఉన్నత శిఖరాలను అధిరోహించగలమని అబ్దుల్ కలాం నిరూపించారన్నారు. అబ్దుల్ కలాం భారతదేశానికి ఒక ప్రముఖ శాస్త్రవేత్త, మాజీ రాష్ట్రపతి, "మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా"గా ప్రసిద్ధి చెందారన్నారు. బాలిస్టిక్ క్షిపణి మరియు ప్రయోగ వాహన సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధికి ఆయన కీలక పాత్ర పోషించారన్నారని తెలిపారు. శివప్రసాద్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం నేటితరం విద్యార్థులకు ఆదర్శప్రాయులన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కిషోర్, కార్యదర్శి ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరు పట్టణ టీడీపీ కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమం

### - ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన టీడీపీ నాయకులు కృష్ణ కిషోర్ రెడ్డి




**గిద్దలూరు, అక్టోబరు 15, ప్రభాతవార్త**
గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి పాల్గొని ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి వాటిని పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గిద్దలూరు పట్టణంలోని పలువురు మహిళలు,ప్రజలు ఈ కార్యక్రమం లో పాల్గొని తమ సమస్యలను తెలిపారు. ఈ కార్యక్రమంలో యంగ్ ప్రొఫెషనల్ మహమ్మద్ ఫౌజన్, మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శాణేశా వలి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్తా బాలఈశ్వరయ్య, పట్టణ కౌన్సిలర్లు లోక్కు రమేష్, బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, మండల, పట్టణ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు..

## చేతుల పరిశుభ్రతపై అవగాహన

**వేటపాలెం, అక్టోబర్ 15, ప్రభాతవార్త**
పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో వేటపాలెం మండల ప్రాథమిక పాఠశాల, సర్వోదయ కాలనీ విద్యార్థులు, పెద్దలకు చేతులు పరిశుభ్రతపై అవగాహన కల్పించి, వారికి సబ్బులు, వాటర్ బాటిల్, పౌష్టికాహారం అందించడం జరిగింది. అధ్యక్షులు పత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు చిన్న తనం నుండే చేతులు భాగా కడుక్కొనిఆహారం తీసుకోవడం అనేది అలవర్చుకోవాలని,ఈ ప్రాంతం వెనుకబడిన ప్రాంతం అయినందున తాగునీరుపై కూడా శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘసభ్యులునున్నశివప్రసాద్‌రావు, శరత్‌బాబు, లక్ష్మణ్,శ్రీమన్నారాయణ, ప్రధానోపాధ్యాయురాలు డి.శివపార్వతి, గిరిజ, నరసింహారావు, కోడె రంగారావు, జయశ్రీ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



Main tab page 111_Main tab page 111.qxd 10/16/2025 12:21 AM Page 1



## దేవాలయాల అభివృద్ధి, జాతరలకు తగుచర్యలు: కలెక్టర్



**ఒంగోలు, ప్రభాతవార్త**

జిల్లాలోని దేవాలయాల అభివృద్ధితో పాటు ఆ దేవాలయాల ప్రాశస్త్యం, చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, జాతర్లు, ఉత్సవాలు గురించి ప్రజలకు తెలిసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ రాజాబాబు, దేవాదాయ శాఖ అధికారులతో సమావేశమై ఆ శాఖ ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలపై అసిస్టెంట్ కమీషనర్, జిల్లా కలెక్టర్‌కు వివరిస్తూ జిల్లాలో దేవాదాయ శాఖ పరిధిలో మొత్తం 1,001 దేవాలయాలు, సత్రాలు ఉన్నాయని, అందులో 12 పురాతన, చారిత్రక దేవాలయాలు ఉన్నాయని, 38,866.95 ఎకరాల భూమి దేవాదాయ శాఖ పరిధిలో ఉందని తెలపడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని దేవాలయాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలన్నారు. ఆ దేవాలయాల ప్రాశస్త్యం, చరిత్ర, జాతర్లు, ఉత్సవాలు గురించి ప్రజలకు తెలిసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, దేవాదాయ అసిస్టెంట్ కమీషనర్‌ను ఆదేశించారు. తొలి విడతలో జిల్లాలో సుమారు 20 పురాతన, చారిత్రక దేవాలయాలను గుర్తించి ఆ దేవాలయాల ప్రాశస్త్యం, చరిత్రతో పాటు ఆ దేవాలయాల పరిధిలో నిర్వహించే ఉత్సవాలు, జాతర్లు ప్రజలకు తెలియజేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు ఆ ఉత్సవాలు, జాతరలు పెద్ద ఎత్తున నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో దేవాదాయ భూములు అన్యాక్రాంతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ పానకాలరావు, సూపరింటెండెంట్ శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలు ఎంపీ మాగుంట కీలక ప్రకటన



**ఒంగోలు, ప్రభాతవార్త**

ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి తన పుట్టిన రోజు సందర్భంగా కీలక ప్రకటన చేశారు. తన ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తదుపరి ఎన్నికలలో పోటీ చేయలేకపోవచ్చని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం నుంచి తన కుమారుడు మాగుంట రాఘవరెడ్డి పోటీ చేస్తారని ప్రకటించారు. తాను మొన్నటి ఎన్నికల్లోనే ఆఘువరెడ్డిని పోటీ చేయించాలని భావించానని, అయితే చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు తాను పోటీ చేశానని మాగుంట శ్రీనివాసులురెడ్డి తెలిపారు.

**వచ్చే ఎన్నికల్లోః**

ఒంగోలు నియోజకవర్గంలో ఇంత కాలం తన సోదరుడు మాగుంట సుబ్బరామిరెడ్డిని, తనను ప్రజలు ఆదరించారని, రాఘవరెడ్డిని కూడా ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం ప్రజలు ఆదరిస్తారని మాగుంట శ్రీనివాసులురెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. తాను రాజకీయంగా విశ్రాంతి తీసుకోవాలని నిర్ణయించుకున్నానని, అందుకే రాఘవరెడ్డిని ఎన్నికల బరిలో నిలపాలని నిర్ణయించుకున్నట్లు మాగుంట శ్రీనివాసులురెడ్డి తెలిపారు.

## అరకు ఇన్‌స్టంట్ కాఫీని విడుదల చేసిన ఆర్గానిక్ ఇండియా

*- 100శాతం అరబికా కాఫీ యొక్క శ్రావ్యమైన మిశ్రమం*

*- పర్యావరణ పరిరక్షణ, అరకు లోయ వారసత్వానికి నిదర్శనం*




**ఒంగోలు, ప్రభాతవార్త**

టాటా ఉత్పత్తి అయిన ఆర్గానిక్ ఇండియా, ఇటీవల అరకు ఇన్‌స్టంట్ కాఫీని విడుదల చేసింది. ప్రీమియం 100శాతం అరబికా కాఫీతో తయారు చేయబడిన సర్టిఫైడ్ ఆర్గానిక్ కాఫీ మిశ్రమం ఇది. అత్యంత సహజమైన అరకు భూముల నుండి తీసుకోబడిన ఈ ఉత్పత్తినైతికంగా సాగు చేసిన సేంద్రీయ పదార్థాల వేడుక. పర్యావరణం మరియు స్థానిక సమాజాలసాధికారత పట్ల బ్రాండ్ యొక్క అచంచలమైన నిబద్ధతకు ఈ ఆవిష్కరణ ఒక నిదర్శనం. నిబద్ధతతో రూపొందించబడిన ఈ ఇన్‌స్టంట్ కాఫీ కేవలం పానీయం కంటే ఎక్కువ ఇది ప్రతి కప్పులోకలిపిన స్వచ్ఛత, స్థిరత్వం సంస్క ృతి యొక్కమిశ్రమం. ఆర్గానిక్ ఇండియా అరకు కాఫీ 100శాతం ప్రీమియం అరబికా బీన్స్‌తో తయారు చేయబడింది, ఇది రుచికరమైన ఫ్రూటీ మరియు చాక్లెట్ నోట్‌తో గొప్ప, మృదువైన సువాసనను అందిస్తుంది. అరకు లోయలో ఎత్తైన ప్రాంతాలు అంటే సుమారు 3000 అడుగుల ఎత్తులో పెరిగిన ఈ ఉత్పత్తి దాని విభిన్న మూలం నుండి దాని ప్రత్యేకగుర్తింపును పొందింది. ఈ ప్రాంతం యొక్క సారవంతమైన నేల, చల్లని వాతావరణం మరియు సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు ప్రకృతి, కాఫీరెండింటినీ ఆరాధించే వారికి దీనిని ఒక ప్రత్యేకమైన ఎంపికగా చేస్తాయి. అరకు లోయనుండి కాఫీని సేకరించడం ద్వారా, బ్రాండ్ ఉత్పత్తినిపెంచుతోంది, ఇది స్థానిక గిరిజన రైతులకు వారి గొప్పవ్యవసాయ వారసత్వాన్ని ప్రోత్సహించడమే కాకుండా సంరక్షించడం ద్వారా ప్రయోజనం చేకూరుస్తుంది. ఈ ఆవిష్కరణ గురించి టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్, ప్యాకేజ్డ్ బేవరేజెస్, ఇండియా, దక్షిణాసియా అధ్యక్షుడు పునీత్ దాస్ మాట్లాడుతూ టాటా ఉత్పత్తి, ఆర్గానిక్ ఇండియా, ఆర్గానిక్ ఇండియా నిజంగా వినియోగదారులకు మాత్రమే కాకుండా పర్యావరణం దానిలో భాగమైన సమాజాలకు కూడా ప్రయోజనం చేకూర్చే ఉత్పత్తులను అభివృద్ధి చేయడంనమ్ముతుంది. పర్యావరణ పరిరక్షణ పట్ల బ్రాండ్ యొక్క నిబద్ధతకు ఒక ఉదాహరణ, అరకు ఇన్‌స్టంట్ కాఫీ. ఈ ఉత్పత్తి కాఫీప్రియులకు అరకు లోయ రైతుల పనితనంను వేడుక జరుపుకునే ప్రత్యేకమైన మిశ్రమాన్ని అందిస్తుంది అని అన్నారు. ఈ ఉత్పత్తి 50 గ్రాముల ధ రరూ.500. ఆర్గానిక్ ఇండియావెబ్‌సైట్, అమెజాన్ మరియు ఆర్గానిక్ ఇండియా స్టోర్‌లతోసహా వివిధ ఇకామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులో ఉందన్నారు.

ప్రకాశం
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## ఆంధ్రప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ మహిళా విభాగం ఎంపికలో పాల్గొన్న శిద్దా సుధీర్



**ఒంగోలు, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ (ఏపీ ఛాంబర్స్) మహిళా పారిశ్రామికవేత్తల విభాగం (సెంట్రల్ జోన్) నూతన కార్యవర్గం. భాద్యతల స్వీకరణ కార్యక్రమం గుంటూరులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు డిప్యూటీ మేయర్ షేక్ సజీల, గుంటూరు కమిషనరేట్, సెంట్రల్ జీఎస్టీ కమిషనర్ సుజిత్ మల్లిక్, ఐ.ఆర్.ఎస్. ఏపీ ఛాంబర్స్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కరరావు, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ బి. రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు రావురి, వైస్ ప్రెసిడెంట్ (సెంట్రల్ జోన్) శిద్దా సుధీర్ కుమార్, చైర్మన్ (సెంట్రల్ జోన్) వి. సతీష్ బాబు, మరియు వైస్ చైర్మన్ (సెంట్రల్ జోన్) జి. విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# ఏపీలో నకిలీ బీరు కలకలం

**- సోషల్ మీడియాలో హల్చల్**

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. టీడీపీ కూటమి వర్సెస్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్న పరిస్థితికి మారింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అన్ని చేశామని భావించింది. కానీ వైసీపీ ప్రభుత్వంపై కూటమి ప్రత్యేక ప్రచారం చేసింది. దీనిని ప్రజలు బలంగా నమ్మారు. కానీ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం లైట్‌గా తీసుకుంది. అయితే ఎన్నికల్లో ఘోరపరాజయం చవిచూసింది వైఎస్సార్‌సీపీ. ఇప్పుడు దానినుంచి గుణపాఠాలు నేర్చుకుంది వైసీపీ. అందుకే కూటమికి వ్యతిరేకంగా ఏ చిన్న ప్రచారాన్ని విడిచిపెట్టడం లేదు. ఈ క్రమంలోనే కల్తీ మద్యం కుంభకోణం ఒకటి భయటపడింది. రాష్ట్ర ప్రభుత్వ పెద్దలే కల్తీ మద్యం చేస్తున్నారని వైసీపీ ఆరోపిస్తుంది. కానీ ఈ రాజకీయ కుట్రలో వైసీపీ భాగమైందని కూటమి ఆరోపిస్తుంది. ఈ క్రమంలో తాజాగా ఒక సారి కొత్త ప్రచారం వెలుగులోకి వచ్చింది. ఇప్పటి వరకు మద్యం కల్తీ జరిగిందని ఆరోపించింది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. తాజాగా బీరులో కూడా కల్తీ జరుగుతుందని ఓ వీడియోను సోషల్ మీడియాలో వైరల్ చేస్తుంది. సాధారణంగా విస్కీతో పాటు బ్రాంది, మద్యం బాటిళ్లలో మాత్రమే కల్తీ జరుగుతుందన్న అనుమానాలు ఉన్నాయి. నకిలీ కార్కింగ్‌తో పాటు మిక్సింగ్ మద్యాన్ని ఖాళీ సీసాలో వేసి చలామణి చేస్తున్నారన్న అనుమానాలు ఉన్నాయి. అధికారంలోకి వస్తే నాణ్యమైన మద్యాన్ని పాత ధరలకు అందిస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఆ హామీకి తగ్గట్టుగానే కూటమి ప్రభుత్వం ప్రైవేటు మద్యం దుకాణాలు ఏర్పాటు చేసి పాత ప్రీమియం బ్రాండ్లు అందిస్తుంది. అయితే ఆ



ప్రీమియం బ్రాండ్ల సీసాల్లో నకిలీ మద్యం విక్రయిస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్‌తో పాటు కొన్ని మీడియ సంస్థల్లో కథనాలు వచ్చాయి. అవి విపరీతంగా వైరల్ అయ్యాయి. ఈ నకిలీ మద్యంతో సంబంధాలు ఉన్న తెలుగుదేశం పార్టీ నేతలను సస్పెండ్ చేసింది హైకమాండ్. అది మొదలు టీడీపీనే టార్గెట్ చేస్తుంది వైసీపీ. అయితే ఈ నకిలీ దందా అనేది ఇప్పటిది కాదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి దీని సంకేతాలు ఉన్నాయని టీడీపీ చెప్తుంది. ప్రధాన నిందితుడితో ఒక వీడియోను భయటపెట్టింది. నకిలీ మద్యం మీ పాపమంటే నీ పాపమంటే టీడీపీ వర్సెస్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వాదోపవాదాలు చేసుకుంటుంది. సరిగ్గా ఇటువంటి సమయంలో మరో వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఒంగోలు నగరంలో నకిలీ బీరు బాటిల్ అని కలకలం సృష్టిస్తుంది. నగర శివారులోని కొప్పోలు జాతీయ రహదారికి సమీపాన ఉన్న ఒక వైన్ షాపులో ఒక కస్టమర్ మద్యం కొనుగోలు చేసేందుకు వెళ్లాడు. అనుమాన వచ్చిన అతడు ప్రభుత్వం విడుదల చేసిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షించాడు. తొలుత మాన్షన్ హౌస్ లిక్కర్ తీసుకుని క్యూఆర్ కోడ్ స్కాన్ చేయగా.. మద్యం బాటిల్ వివరాలు వచ్చాయి. ఆ తరువాత బీరు బాటిల్ మీద ఉన్న క్యూ ఆర్ కోడ్‌కు స్కాన్ చేశాడు. ఎరర్ వచ్చింది. ఈ మొత్తం వ్యవహారాన్ని వీడియో తీసిన కస్టమర్ ఒంగోలులోని వైన్ షాపులో నకిలీ బీరు విక్రయిస్తున్నారని మందు బాబులు జాగ్రత్తగా ఉండాలని సోషల్ మీడియాలో పెట్టాడు. ఈ వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా స్రోల్ అయింది. నకిలీ బీరు తాగుతున్నామంటూ మందుబాబులు ఆందోళనకు గురయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్‌లో కేవలం నకిలీ లిక్కర్‌ను మాత్రమే గుర్తించే సౌకర్యం ఉందని, బీరు బాటిల్‌ను గుర్తించే సౌకర్యం లేదని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్‌ను కేవలం లిక్కర్ బాటిల్ స్కానింగ్‌కు మాత్రమే ఉపయోగించాలని అధికారులు సూచించారు. బీరు బాటిళ్ల మీద కంపెనీకి చెందిన క్యూఆర్ కోడ్ మాత్రమే ఉంటుందని, ప్రభుత్వ యాప్‌కు దీనికి సంబంధం లేదని ఎక్సైజ్ అధికారులు అంటున్నారు.

# ప్రధాని మోడీ పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత


*- అడవి ప్రాంతాల్లో ముమ్మరంగా కూంబింగ్*

*- శ్రీశైలం వెళ్లే వాహనాల నిలిపివేత*

*- దోర్నాలకు నలువైపులా నుంచి వచ్చే వాహనాలకు ఆంక్షలు*

**ఒంగోలు, ప్రభాతవార్త ప్రతినిధి**

భారత ప్రధాని నరేంద్రమోదీ పర్యటన నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రతను యంత్రాంగం ఏర్పాటు చేసింది. శ్రీశైలం పుణ్యక్షేత్రానికి గురువారం రానున్న ప్రధానికి భారీ స్థాయిలో స్వాగత సత్కారాలు అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. రెండు రోజుల ముందునుండే భారత ప్రధాని పర్యటన ఖరారు అయినప్పటి నుంచి పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లలో నిమగ్నమయింది. ఒకప్పుడు మావోయిస్టులకు షెల్టర్ జోన్ అయిన నల్లమల అటవీ ప్రాంతంలో



పోలీసులు, గ్రేహౌన్స్ పార్టీలు ముమ్మరంగా కూంబింగ్ చర్యలు చేపట్టారు. పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకగడ్బంధీ చర్యలు చేపట్టారు. దోర్నాల నుండి శ్రీశైలం వెళ్ళే ఘాటురోడ్డు పొడవునా పోలీసులు పహారా ఏర్పాటు చేశారు. ఘాటురోడ్డు పరిసర ప్రాంతాల్లోని



కొండలు, గుట్టల్లో కూంబింగ్ చర్యలు ముమ్మరం చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పి హర్షవర్ధన్ రాజు తగిన నిఘాను కొనసాగిస్తున్నారు. భద్రతా కారణాల దృష్ట్యా వాహనాల రాకపోకలపై కూడా పూర్తి స్థాయిలో ఆంక్షలు విధించారు. బుధవారం మధ్యాహ్నం నుంచి పోలీసులు పూర్తిగా దోర్నాల నుంచి శ్రీశైలం వరకు ఉన్న ఘాటురోడ్డును తమ ఆధీనంలోకి తీసుకొని రాకపోకల ఆంక్షలు విధించారు. ప్రధాని పర్యటన ముగించుకుని వెళ్ళిపోయేంతవరకు కూడా ఈ భద్రత చర్యలు కొనసాగనున్నాయి. గురువారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు శ్రీశైలం వైపు వెళ్ళే వాహనాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. దోర్నాల మార్గం ద్వారా శ్రీశైలం చేరుకునే యాత్రికులు తమ పర్యటన ప్రణాళికను వాయిదా వేసుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు ట్రాఫిక్ పోలీసులు పర్యటన ముగిసేంతవరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. గుంటూరు నుండి హనుమాన్ జంక్షన్ మీదుగా శ్రీశైలం వెళ్ళే వాహనాలను నిలిపివేశారు. మార్కాపురం నుంచి దేవరాజు గట్టు మీదుగా శ్రీశైలం వెళ్ళే వాహనాలపై కూడా ఆంక్షలు విధించారు. మార్కాపురం సబ్ డివిజన్‌లోని పెద్దారవీడు, దోర్నాల, శ్రీశైలం పరిధిలో పూర్తిగా వాహనాల రాకపోకల ఆంక్షలు విధించారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతను కట్టుదిట్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆ దిశగా ఎప్పటికప్పుడు భద్రత చర్యలను పర్యవేక్షిస్తుంది. ప్రధాని శ్రీశైలం పర్యటన ఓ చారిత్రాత్మక ఘట్టంగా భావించి ఎటువంటి సంఘటన చోటుచేసుకోకుండా ఏర్పాట్లను చేశారు. రూ.13,800కోట్ల పనులకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్న ప్రధానికి భారీ స్వాగతం పలికేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవణ్ కళ్యాణ్ అధికార యంత్రాంగం అంతా సిద్ధంగా ఉంది. మునుపెన్నడూ లేని విధంగా భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. గురువారం మధ్యాహ్నం 3గంటల వరకు ఎటువంటి వాహనాల రాకపోకలు దోర్నాల వైపు ఉండవని, ఈ పర్యటనకు ప్రతిఒక్కరు సహకరించాలని పోలీసు యంత్రాంగం ప్రజలను కోరారు. మార్కాపురం డిఎస్పి నాగరాజు నేతృత్వంలో నలుగురు సిఐలు, 11మంది ఎస్సైలు, 250మంది పోలీసు సిబ్బంది, కూంబింగ్ పార్టీలు, స్పెషల్ పార్టీలు ప్రధాని పర్యటన నేపథ్యంలో భద్రత చర్యల్లో నిమగ్నమయ్యారని దోర్నాల నుండి శిఖరం వరకు భారీ స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డిఎస్పి నాగరాజు తెలిపారు.

# గూగుల్ క్లౌడ్ పెట్టుబడులతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి శ్రీకారం



*- ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి*

**కనిగిరి, అక్టోబర్ 15, ప్రభాతవార్త**

నవ్యాంధ్రప్రదేశ్‌ను సాంకేతికతంగా ప్రపంచ పటంలో నిలిపే దిశగా గూగుల్ క్లౌడ్ సంస్థ భారీ పెట్టుబడులు పెట్టడం రాష్ట్ర భవిష్యత్తుకు గేమ్ చేంజర్ అవుతుందని ఎమ్మెల్యే డాక్టర్ మక్కు ఉగ్ర నరసింహారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఐటీ మంత్రి నారా లోకేష్ కృషి ఫలితంగా ప్రపంచ ప్రసిద్ధిగాంచిన గూగుల్ సంస్థ రాష్ట్రానికి రావడం చారిత్రాత్మకమని ఆయన అన్నారు. 12 నెలల పాటు నిరంతరం శ్రమతో 2 లక్షల మందికి ఉపాధి కల్పించే 1.33 లక్షల కోట్లు పెట్టుబడులు సాధించడం రాష్ట్రానికి మైలు రాయిగా నిలుస్తుందని తెలిపారు. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ స్థాపనతో టెక్ అభివృదనఇదకి గేమ్ చేంజర్‌గా మారినట్లు ఇప్పుడు గూగుల్ విశాఖకు రావడం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నూతన దిశ చూపనుందన్నారు. గూగుల్ క్లౌడ్ సంస్థ దేశంలోనే తొలి సారిగా ఏఐ హబ్, డేటా సెంటర్, సబ్ సీ కేబుల్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్ర ఆర్థిక, సాంకేతిక రంగాలు బలోపేతం కానున్నాయని తెలిపారు. ఈ కేంద్రం ద్వారా వ్యవసాయం, వైద్యం, విద్య గ్రామీణ ఆర్థిక వ్యవస్థ రంగాలకు ప్రోత్సాహం లభిస్తుందని ఎమ్మెల్యే చెప్పారు. ప్రపంచ స్థాయి డిజిటల్ కనెక్టివిటికి విశాఖ కేంద్ర బిందువుగా మారనుందని ఆయన అభిప్రాయపడ్డారు. గూగుల్ వంటి అంతర్జాతీయ సంస్థకు అడ్డుపడటం తప్పుడు ప్రచారం చేయడం రాష్ట్ర హితానికి విరుద్ధమని వైసీపీ నేతలు వైఖరిని ఆయన తప్పుపట్టారు.

# ఘనంగా ఎంపీ మాగుంట పుట్టిన రోజు వేడుకలు







**ఒంగోలు, ప్రభాతవార్త**

ఒంగోలు నగరంలో పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి జన్మదిన వేడుకలను అభిమానులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లాలోని పలు ప్రాంతాలను పార్టీ నేతలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఒంగోలులో రాంనగర్-2వ లైనులో మాగుంట కార్యాలయంలో మాగుంట అభిమానులు నిర్వహించిన జన్మదిన వేడుకలలో మాగుంట అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్‌లో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాగుంట కుటుంబ సభ్యులు మాగుంట రాఘవరెడ్డి, మాగుంట నిఖిల్‌బాబు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్, ఉడా చైర్మన్ షేక్ రియాజ్, పారిశ్రామికవేత్త శిద్దా సుధీర్‌కుమార్, ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ చైర్మన్ నూకసాని బాలాజీ, బాచిన చెంచు గరటయ్య, పీడీసీసీ బ్యాంకు చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, అయినాబత్తిన ఘన వ్యాం, తాతా ప్రసాద్, కుప్పా రంగసాయి, బెల్లం సత్యనారాయణ, సరస్వతి విద్యాసంస్థల అధినేత రమణారెడ్డి, ఆత్మకూరి బ్రహ్మయ్య, కండే శ్రీను, నరసింహం, కూరపాటి శ్రీనివాసరావు, జిల్లా అధికారులు తదితర నాయకులు ఈ వేడుకలో పాల్గొని మాగుంటకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.



## మాగుంట శ్రీనివాసులురెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న యారవ శ్రీనివాసులు



పామూరు, అక్టోబర్ 15, (ప్రభాతవార్త
ఒంగోలు స్థానిక ఎంపీమాగుంట శ్రీనివాసులురెడ్డి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నిర్వహించిన మాగుంట జన్మదిన వేడుకల్లో పాల్గొని గజమాలతో ఘనంగా సన్మానించిన కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవరమా శ్రీనివాసులు .ఆయన మాట్లాడుతూ ప్రకాశంజిల్లా అభివృద్ధి ప్రధాత నిస్వార్థపరుడు నిరాడంబరుడు, మనిషికి అవసరంలో ఆదుకునే మనిషి ఎన్నో సంవత్సరాల నుంచి జిల్లాలో ఎనలేని సేవలు అందిస్తూ జిల్లా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకొని, అలాగే ఆరోగ్యంగా ఉండాలని, దిశా నిర్దేశం చేయాలని కోరుకుంటున్నాని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పామూరు మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొల్ల నరసింహారావు, టౌన్ అధ్యక్షులు అమీర్‌బాబు, వార్డు మెంబర్ పిడుగు శ్రీనివాసులు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాగుంట శ్రీనివాసులురెడ్డి జన్మదినం సందర్భంగా టీడీపీ నాయకుల శుభాకాంక్షలు





కనిగిరి, అక్టోబర్ 15, (ప్రభాతవార్త
ప్రకాశం జిల్లా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి బుధవారం పుట్టిన రోజు సందర్భంగా కనిగిరి టౌన్, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు మాట్లాడుతూ మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రజా సేవలో నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రజల అభివృద్ధి కోసం తన కృషి అభినందనీయమని పేర్కొన్నారు.కనిగిరి నియోజకవర్గ అభివృద్ధిలో ఆయన సహకారం ఎంతో ఉందని, పార్టీకి, ప్రజలకు మధ్య బలమైన అనుబంధాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. నాయకులు తమ సందేశంలో ఆయనకు దీర్ఘాయుష్షు, ఆరోగ్యసంపద కలగాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా టౌన్ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, తెలుగు యువత అధ్యక్షులు అచ్చాల రవి,సీనియర్ నాయకులునాశెట్టి తిరుపతిరావు, మండల టీడీపీ అధ్యక్షుడు కొండా కృష్ణారెడ్డి, ముస్లిం మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ షేక్ ఖాజా, టౌన్ ప్రధాన కార్యదర్శి నాగ పాతూరు, వార్డు అధ్యక్షులు పిల్లి కిరణ్ కుమార్‌రెడ్డి, రాముసుబ్బారెడ్డి,కో క్లస్టర్ ఇన్‌చార్జి ఉండేలశ్రీనివాసులురెడ్డి,యూనిట్ ఇన్‌చార్జి నీలిశెట్టి అంజినాయుడు, బూత్ ఇన్‌చార్జి ఖలీలుస్, టీడీపీ యూత్ కార్యదర్శి మైదాను మురళి, జానీ తదితరులు పాల్గొని మాగుంట శ్రీనివాసులురెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

# సాయి అయాన్ మొదటి పుట్టిన రోజు

- దద్దాల నారాయణయాదవ్ ఆశీర్వాదం



కనిగిరి, అక్టోబర్ 15, (ప్రభాతవార్త
కనిగిరి టౌన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నాయకుడు షేక్ బాజీ- కుసుమ దంపతుల కుమారుడు సాయి అయాన్ మొదటి పుట్టిన రోజు సందర్భంగా బాజీ దంపతులు కనిగిరి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ నారాయణ యాదవ్ చిన్నారి సాయి అయాన్‌కు ఆశీర్వదించి బాజీ కుటుంబ సభ్యులకు పట్టు వస్త్రాలు బహుకరించారు. కుటుంబ సభ్యులు ఈ సత్కారానికి ధన్యవాదాలు తెలిపారు.

# చేతుల పరిశుభ్రతతోనే ఆరోగ్య రక్షణ

- జనవిజ్ఞాన వేదిక అవగాహన కార్యక్రమం



కనిగిరి, అక్టోబర్ 15, (ప్రభాతవార్త
ప్రపంచ చేతులు శుభ్రపరుచుకునే దినోత్సవం సందర్భంగా జన విజ్ఞాన వేదిక ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం కనిగిరి పట్టణంలోని ఎంపీపీఎస్ ఉర్దూ పాఠశాల, 8వ, 9వ వార్డులలోఅంగన్‌వాడీ కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జాతీయ ఉపాధ్యక్షులు షేక్ గయాజ్ భాష, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేటీసీ పాపారాయుడు పాల్గొని విద్యార్థులు, తల్లిదండ్రులకు సూచనలు ఇచ్చారు. వారు మాట్లాడుతూ చేతుల పరిశుభ్రతను కచ్చితంగా పాటించడం ద్వారా డయేరియా, టైఫాయిడ్, వైరల్ ఇన్ఫెక్షన్లు, కోవిడ్-19 వంటి అనేక వ్యాధులను నివారించవచ్చునని తెలిపారు. భోజనం చేయడానికి ముందు, మరుగుదొడ్డికి వెళ్లిన తర్వాత బయట నుంచి వచ్చినప్పుడు సబ్బుతో కనీసం 20 సెకన్ల పాటు చేతులు కడుక్కోవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేతులు కడుక్కోవడంపై డెమో కార్యక్రమాలు, పోస్టర్లు, నినాదాల ప్రదర్శనలు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పరిశుభ్రత ప్రాధాన్యంపై ప్రత్యేక అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక సభ్యులు, కనిగిరి గ్రంథపాలకుడు షేక్ షరీఫ్, ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.జైనాబి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కె.సుమతి, మహిళా పోలీసు పి.మల్లీశ్వరి, ఏఎన్ఎం బి.గౌస్ బి, అంగన్‌వాడీ టీచర్లు పి.అనూరాధ, షేక్ రిజ్వానా, ఆశా వర్కర్లు బి.ద్వారక, షేక్ రెహానా, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్య ప్రైవేటీకరణపై వైఎస్సార్‌సీపీ రణభేరి

- కనిగిరి నుంచి కోటి సంతకాల ఉద్యమానికి శ్రీకారం





కనిగిరి, అక్టోబర్ 15, (ప్రభాతవార్త
రాష్ట్రంలో వైద్య విద్యను ప్రైవేటు రంగానికి అప్పగించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రణభేరి మోగించింది. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు కోటి సంతకాల ఉద్యమానికి కనిగిరి నుండి ఘనంగా శ్రీకారం చుట్టారు. కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి తొలి సంతకం చేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి విద్యార్థులకు వైద్య విద్య అందుబాటులోకి తేవాలన్న ఉద్దేశంతో వైఎస్ జగన్ ప్రభుత్వం 17 ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. కానీ ప్రస్తుత చంద్రబాబు ప్రభుత్వం వాటిని పీపీపీ విధానంలో ప్రైవేటు రంగానికి అప్పగించి పేదలకు వైద్య విద్యను దూరం చేయాలని చూస్తోంది. ఇది ప్రజావ్యతిరేక నిర్ణయం అని అన్నారు. వైద్య, విద్య ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 45 రోజుల పాటు విస్తృత ఉద్యమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామం, ప్రతి వార్డులో రచ్చ బండ ఏర్పాటు చేసి ప్రజల సంతకాలు సేకరించాలని పార్టీ శ్రేణులను పిలుపునిచ్చారు. పౌరసమాజం, విద్యావేత్తలు, మేధావి వర్గాలు, ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు కూడా ఈ ఉద్యమంలో భాగస్వాములవ్వాలని కోరారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే వైఎస్సార్‌సీపీ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పరిశీలకుడు బత్తుల బ్రహ్మానందరెడ్డి, నియోజకవర్గపరిశీలకుడు కసుకుర్తి సుబ్బారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పేద విద్యార్థులకు వైద్య విద్యను అందనంత దూరం చేస్తుంది. పేదలకు వైద్యం ఖరీదైపోతుంది. ప్రజల డబ్బుతో నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటు చేయడం అన్యాయమని అన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ పథకంతో పేదలకు ఉచిత వైద్యం అందించినప్పుడు, ప్రస్తుత ప్రభుత్వం అదే పథకాన్ని ఆరోగ్యశ్రీగా మార్చి పేదలను ఆసుపత్రి మెట్లు తొక్కిస్తోందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం పేదల శ్రేయస్సు కంటే అధికారమే ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ గఫార్, మడతల కస్తూరిరెడ్డి, గాయం సావిత్రి, పులి శాంతి, కల్లూరి రామిరెడ్డి, చింతగుంట్ల సాల్మన్ రాజు, గాయం బలరామిరెడ్డి, గజ్జల వెంకటరెడ్డి, యక్కంటి శ్రీనివాసులురెడ్డి, భువనగిరి వెంకటయ్య, బత్తుల అంజయ్య, సూరసాని మోహన్‌రెడ్డి, కటికల వెంకటరత్నం, డాక్టర్ షేక్ నాయబ్ రసూల్, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, గాండ్లపల్లి ఆదినారాయణరెడ్డి, రావిపూడి మాణిక్యరావు, షేక్ గయాజ్, పల్లాలిబాస్కర్‌రెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, ఎలికా నారాయణ, మద్ది తిరుపతయ్య, గోన జేమ్స్, రుద్రపాటి సాల్మన్ రాజు, చింతగుంట్ల కిషోర్‌బాబు, తాతపూడి సురేష్‌బాబు, గాలి తిరుపతిరెడ్డి, షేక్ ఖాజా మొహిద్దీన్, డాక్టర్ షేక్ హమీద్, సూరసాని చంద్రశేఖర్‌రెడ్డి పట్టపు కొండలరావు, యువనం దిన్నె, షేక్ షకీల, మద్దిశెట్టి భరత్, ఇండ్ల భాను, మీనిగ రాధ, కస్సెటి సుబ్బారెడ్డి, యాల్ల కృష్ణారెడ్డి, బొబ్బా వెంకటరెడ్డి, షేక్ నాగూర్ వలి, మైల కొండయ్య, ఆవుల నారాయణరెడ్డి, సిద్ధపురెడ్డి వెంకట నరసయ్య, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.


## కేవీఆర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన

# మాగుంట శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు

- మాగుంట నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేసిన ఎన్డీఏ కూటమి నాయకులు



పామూరు, అక్టోబర్ 15, (ప్రభాతవార్త
సేవా కార్యక్రమాలకి, విలక్షణమైన రాజకీయాలకు, అవినీతి రహిత పాలనకు మాగుంట కుటుంబం రాష్ట్రంలో నే పేరెన్నికగలదని ప్రముఖ వ్యాపారవేత్త, ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండల మాజీ సింగిల్ విండో చైర్మన్ కాకొల్లు వెంకటరత్నం(కేవీఆర్) అన్నారు. బుధవారం స్థానిక కేవీఆర్ లాడ్జి ఆవరణలో వరికుంటపాడు మండలం, పామూరు మండలంలోని పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా మాగుంట అభిమానులు టపాకాయలు పేల్చి మాగుంట నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పోతురాజు వెంకటరత్నం, తడికమల సుబ్బారావు, కొండిశెట్టి రమణయ్య, పత్తు మస్తాన్, మొగులూరు మధు, గాజులపల్లి వెంకటరెడ్డి, నాని నాయుడు, ప్రవీణ్ నాయుడు, రఫీ, సరాబుచంద్ర తదితరులు పాల్గొన్నారు.




## ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

# ఘనంగా నిర్వహించిన షేక్ హాజీ గౌస్



పామూరు, అక్టోబర్ 15, (ప్రభాతవార్త
పామూరు స్థానిక ముస్లిం సంక్షేమ సంఘం కార్యాలయం నందు ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ హాజీ గౌస్ అధ్యక్షతన ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసిఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాజీగౌస్ మాట్లాడుతూ భారతదేశానికి 11వ రాష్ట్రపతిగా, మిసైల్ శాస్త్రవేత్త సమస్త ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన నిరాండంబరుడు, షిఫానీ పితామహుడు భారత మాజీ ప్రధమ పౌరుడు భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని షేక్ హాజీ గౌస్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కనిగిరి తాలూకా ముస్లిం సంక్షేమ సంఘం అధ్యక్షులు షేక్ హుస్సేన్,(టైలర్) కనిగిరి తాలూకా ప్రధాన కార్యదర్శి సయ్యద్ రషీద్, మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాజా రహమతుల్లా, మాజీ ఎంపీటీసీ పులి నాయబ, సీనియర్ నాయకులు కోడిగుంపల నాయబ్ రసూల్, పత్తు మస్తాన్, ఆర్ఆర్ రఫీ, షేక్ హాజీ మస్తాన్, షేక్ దిల్దర్, పఠాన్ ఖాజావలి, సలాం షేక్ ఖాజా మొహిద్దిన్, మోబినా మౌలాలి, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## మాగుంట శ్రీనివాసులురెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఆకుపాటి వెంకటేష్



పామూరు, అక్టోబర్ 15, (ప్రభాతవార్త
ఒంగోలుపార్లమెంట్ సభ్యులు మాగుంటశ్రీనివాసులురెడ్డి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య జరిగిన మాగుంట శ్రీనివాసులురెడ్డి జన్మదిన వేడుకల్లో జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుప్పాల రామ్మూర్తి, ఇండ్ల నరసింహారావు, ఆకుపాటి మిత్రబృందం పాల్గొన్నారు.

## మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలు నిర్వహించిన యారవ, బొల్ల



పామూరు, అక్టోబర్ 15, (ప్రభాతవార్త
పామూరులోని కందుకూరు రోడ్డులో గల మహాలక్ష్మీ డెయిరి నందు నిర్వహించిన 11వ మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు వారి ఆధ్వర్యంలో ఘనంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. యారవ శ్రీనివాసులు మాట్లాడుతూ భారతదేశానికి 11వ రాష్ట్రపతిగా, మిసైల్ శాస్త్రవేత్త సమస్త ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన నిరాండంబరుడు, నిస్వార్ధమైన షిఫాని, భారత మాజీ పౌరుడు భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని యారవ శ్రీనివాసులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు, సింగిల్ విండో చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు, పట్టణ అధ్యక్షులు అమీర్ బాబు, ఉపాధ్యక్షులు ఇర్రి కోటిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ గౌస్, కోడిగుంపల నాయబ్ రసూల్, కావేరి రసూల్, షేక్ హాజీ మస్తాన్, పులి నాయబ, ఆర్ఆర్ రఫీ, పత్తు మస్తాన్, మోబీనా మౌలాలి, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు మెంటా నరసింహారావు, అంచూరి వెంకటేశ్వర్లురెడ్డి, కటకం శివ ప్రసాద్, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిస్సైల్ మ్యాన్ కలాం జయంతి సందర్భంగా ఘన నివాళులు



కనిగిరి, అక్టోబర్ 15, (ప్రభాతవార్త
భారత మాజీ రాష్ట్రపతి, మిస్సైల్ మ్యాన్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా బుధవారం కనిగిరి ఐజాక్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కలాం జీవితం, సేవలు, యువతకు ఆయన చూపిన మార్గదర్శకతను స్మరించుకున్నారు. కార్యక్రమంలో కమ్యూనిటీ వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు షేక్ రహిమాన్, సంధాని(పులి), తాతపూడి ఐజాక్, బడే షరీఫ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా వ్యవహారించాలని పిలుపునిచ్చారు.

## మాగుంట శ్రీనివాసులురెడ్డికి కనిగిరి టీడీపీ నాయకుల జన్మదిన శుభాకాంక్షలు



కనిగిరి, అక్టోబర్ 15, (ప్రభాతవార్త
ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పుట్టిన రోజు సందర్భంగా బుధవారం కనిగిరి తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాగుంట శ్రీనివాసులురెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖంగా సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పైడిమర్రి వెంకట శ్రీనివాసులు, కనిగిరి మార్కెటింగ్ మాజీ వైస్ చైర్మన్ ఐవీ నారాయణ, మాచుపల్లి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా అభివృద్ధిలో మాగుంట కుటుంబం చెరగని ముద్ర

## - డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



దర్శి, అక్టోబర్ 15, (ప్రభాతవార్త
జిల్లా అభివృద్ధిలో మాగుంట కుటుంబంది చెరగని ముద్ర అనిదర్శి టీడీపీ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మీ పేర్కొన్నారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి జన్మదిన సందర్భంగా బుధవారం ఆయనను తన నివాసంలో కలుసుకొని పుష్ప గుచ్ఛం అందజేసి సత్కరించి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, డాక్టర్ కడియాల లలిత్‌సాగర్‌లు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ రాజకీయ విలువలకు నిబద్ధతకు ప్రజా సేవకు నిలువుటద్దంగా మాగుంట కుటుంబం నిలుస్తుందని, దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ వివరించారు. రాజకీయాలలో ఆనాడు మా తాతయ్య, గొట్టిపాటి హనుమంతరావు, మా నాన్న గొట్టిపాటి నరసయ్య, తెలుగుదేశం పార్టీ రాజకీయాలలో సుదీర్ఘంగా పని చేస్తూ ఉన్నాం అప్పట్లో మాగుంట కుటుంబం కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటికి కేవలం రాజకీయ వైరం తప్ప వర్గ వైశ్యమ్యాలు ఉండేవి కాదని ఆమె తెలిపారు. అభివృద్ధిలో పోటీ పడుతూ విలువలతో కూడిన రాజకీయాలు మాగుంట కుటుంబం చేసిందని గుర్తు చేశారు. మాగుంట శ్రీనివాసులురెడ్డి పార్లమెంట్‌లో గృహ పట్టణ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా నియమితులవడం గర్వంగా ఉందన్నారు.

# ముప్పా సురేష్‌కు బెయిల్ మంజూరు



నాగులుప్పలపాడు,అక్టోబర్ 15.(ప్రభాతవార్త
నాగులుప్పలపాడు మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య కేసులో ప్రధాన ముద్దాయి ముప్పా సురేష్ ఒంగోలులోని పిడిజెఎం కోర్టులో బెయిల్ మంజూరు చేస్తూ న్యాయమూర్తి తీర్పులు ఇచ్చారు హత్య కేసులో ప్రధాని నిందితులు ముప్పా సురేష్ సుప్రీంకోర్టును బెయిల్ కోసం ఆశ్రయించగా బెయిల్ పిటిషన్ కొట్టివేస్తూ కింది కోర్టులో అఫీలు చేసుకోవాలని సూచించారు. దీంతో ఆయన పోలీసులకు లొంగిపోయి ప్రస్తుతం జైలు శిక్ష అనుభవిస్తూ ఉన్నారు ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య కేసు ముద్దాయిలందరకు ఇప్పటికే బెయిలు మంజూరు అయింది ఈ కేసులో ముద్దాయిలందరిపై రౌడీ షీట్ ఓపెన్ చేస్తూ జిల్లా ఎస్పీ ఉత్తర్వులు జారీ చేసి సంగతి విధేయతమే ముప్పా సురేష్ మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరి ఇరువురిది స్వగ్రాములు అమ్మనబ్రోలు గ్రామం కావడంతో ఈ కేసు మరింత ప్రాధాన్యత సంపాదించుకుంది.

# ట్రంప్ విధానాలు దేశానికి ప్రమాదకరం




నాగులుప్పలపాడు, అక్టోబర్ 15, (ప్రభాతవార్త
అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించే సుంకాలు వలన దేశానికి ప్రమాదకరమని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కే మాబు, జిల్లా నాయకులు జే.జయంతిబాబులు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఉప్పుగుండూరు బస్టాండ్ సెంటర్‌లో అమెరికా ఆదిపత్యాన్ని ట్రంప్ సుంకాలను వ్యతిరేకిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల కార్యదర్శి టి.శ్రీకాంత్ అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 60శాతం సుంకాలతో ఆక్వా రైతులను నష్టాల్లోకి నెట్టివేస్తుందన్నారు. భారత వ్యవసాయ రంగాన్ని రైతు, కౌలు రైతు, కూలీలను, పారిశ్రామిక రంగాలను నాశనం చేస్తున్న అమెరికా సామ్రాజ్య వాద ట్రంప్ సుంకాల యుద్ధానికి వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలన్నారు. దేశం నుంచి ఎగుమతులపై సుంకాల పెంపు దిగుమతులపై సుంకాలు తొలగింపు వలన రైతాంగానికి నష్టదాయకమని విమర్శించారు. ఈ నేపథ్యంలో అమెరికా కుయుక్తులకు ప్రధాని మోడీ మోకారిల్లడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఆక్వా రంగంపై పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలం, వంటి దేశాలకు 19.20 వాతం ఈక్వెడార్‌పై 13 శాతం సుంకం విధించిన అమెరికా మన దేశంపై 60 శాతం విధించడంపై మోడీ నోరు విప్పకపోవడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. అమెరికా నుంచి మన దేశానికి దిగుమతి అయ్యే పత్తిమీద గతంలో 11 శాతం ఉన్న సుంకాన్ని అమెరికా ఒత్తిడికి తలొగ్గి మోడీ ఆ సుంకాన్ని ఎత్తివేశారన్నారు. తద్వారా అనేక కంపెనీలు తక్కువ రేటుకు దిగుమతి చేసుకుంటాయని దాంతో ఇప్పటికి పత్తిరైతులు ఆత్మథ్యలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అంతే కాకుండా రైతులు సాగు చేసిన ఏ పంటకు గిట్టుబాటు ధర లేక వ్యవసాయానికి దూర మవుతున్నారని అన్నారు. దేశానికి హానీ కలిగించే ఇటువంటి ట్రంప్ విధానాలకు అమెరికా సామ్రాజ్యవాదానికి మోడీ ప్రభుత్వం మోకరిల్లకుండా అందరూ ఐక్యంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం ట్రంప్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి.బసవపున్నయ్య, ఎన్.రామారావు, యు.వెంకటేశ్వర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బొడ్డురాయి ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న దర్శి ఎమ్మెల్యే,

# వైసీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి





ముండ్లమూరు, అక్టోబర్ 15, (ప్రభాతవార్త
ముండ్లమూరు మండలంలోని పసుపుగల్లు గ్రామంలో బుధవారం బొడ్డురాయి ప్రతిష్ఠ, కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో శ్రీ చక్ర ప్రతిష్ఠా కార్యక్రమంలో పాల్గొన్న ప్రకాశం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే ప్రకాశం జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి. ఈ సందర్భంగా బూచేపల్లికి గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొని దేవుని ఆశీర్వాదాలు అందుకున్నారు.అనంతరం వేదపండితులుతోటి బొడ్డు రాయి ప్రతిష్ఠ కార్యక్రమంలో వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించగా ఈ పూజ కార్యక్రమాలలో బూచేపల్లి వెంకాయమ్మ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిలు పాల్గొని దేవుని ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు చింతా శ్రీనివాసులురెడ్డి, వైసీపీ మహిళా విభాగం రాష్ట్ర సెక్రటరీ మేడికొండ జయంతి, వైసీపీ జిల్లా కార్యదర్శి సూదిదేవర అంజయ్య, దర్శి నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు బంక నాగిరెడ్డి, వైస్ సర్పంచ్ బిజ్జం జ్యోతి కృష్ణారెడ్డి, వైసీపీ నాయకులు గొంది అప్పిరెడ్డి, అన్నపురెడ్డి బిక్షాల్‌రెడ్డి, పుచ్చ రవీంద్రరెడ్డి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సీసాలపై క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేసిన తర్వాతనే అమ్మాలి

- ఎక్సైజ్ సీఐ కే.శ్రీనివాసరావు



దర్శి, అక్టోబర్ 15, (ప్రభాతవార్త
దర్శిలోని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అన్ని మద్యం షాపుల లైసెన్స్ దారులతో, మద్యం షాపుల్లో పని చేసే నౌకర్ నామాలతోను బుధవారం ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కే.శ్రీనివసారావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన ఏపీఎక్సైజ్ సురక్షా యాప్ ద్వారా మద్యం సీసాలపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను సదరు యాప్ ద్వారా స్కానింగ్ చేసిన తరువాత నే వినియోగదారులకు అమ్మవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఆ విధంగా స్కానింగ్ చేయడం వలన సదరు మద్యం సీసా యొక్క పూర్తి వివరాలు అనగా సదరు మద్యం సీసా ఎక్కడ తయారు చేయబడింది. ఏపీలోని ఏ బేవరేజస్ కార్పొరేషన్ యొక్కగోదాము నుండి ఏ మద్యం షాపునకు సరఫరా చేయబడింది. దాని యొక్క బ్యాచ్ నంబర్ ఎంత, దాని పరిణామం ఎంత, దాని యొక్క ప్రభుత్వం నిర్ణయించిన ధర ఎంత, దాని యొక్క నాణ్యత ప్రమాణాలు ప్రభుత్వం నిర్ణయించిన మేరకు ఉన్నాయా లేదా అన్న విషయాలు వినియోగదారులు సదరు యాప్ ద్వారా మద్యంసీసాను స్కాన్ చేసి వెంటనే తెలుసుకోవచ్చన్నారు. దీని ద్వారా వినియోగదారులకు ఎలాంటి అపోహలు లేకుండా నాణ్యమైన మద్యంను పొందవచ్చు అని తెలియజేశారు.

# ఎమ్మెల్యే బొమ్మిడిని కలిసిన కోట హనుమంతరావు



దర్శి, అక్టోబర్ 15, (ప్రభాతవార్త
నరసాపురంలో జనసేన పార్టీ ఆఫీసులో నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్‌ని బుధవారం ప్రకాశం జిల్లా మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు కోట హనుమంతరావు సీనియర్ క్లాస్‌మెట్ అయిన నరసాపురం ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కొంతసేపు చర్చించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సోదరులు ఇన్నమూరి రామాంజనేయులు, కొత్తమాసు సాయికుమార్, కొల్లా సుబ్బారావు, వెంకీ తదితరులు పాల్గొన్నారు.

## మాగుంటకి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు



దర్శి, అక్టోబర్ 15, (ప్రభాతవార్త
ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని బుధవారం ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో మాగుంట పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేయడం జరిగింది. అనంతరం దర్శి మండల అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డిని పూలమాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అంబటి చిన్న వెంకటేశ్వరరెడ్డి, పేరం పోలిరెడ్డి, మారం శ్రీనివాస్‌రెడ్డి, కాట్రెడ్డి నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెప్మా ఆధ్వర్యంలో గ్లోబల్ హ్యాండ్ వాష్ డే

చీరాల టౌన్, అక్టోబర్ 15, (ప్రభాతవార్త
ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా శుభ్రంగా ఉండాలని, ద్వాని ద్వారా మనం ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని టీడీపీ యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు అన్నారు. చీరాల మున్సిపల్ కార్యాలయంలో మెప్మా డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో గ్లోబల్ హ్యాండ్ వాష్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతను పాటించాలని అదే విధంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని తద్వారావ్యక్తిగతంగా ఆరోగ్యంగా ఉంటారని, ప్రతి ఒక్కరు శుభ్రంగా ఉండాలని, హ్యాండ్ వాష్ డే సందర్భంగా హ్యాండ్ వాష్‌చేసుకుని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు,మున్సిపల్ అధికారులు డీఈఈ,ఏఈ, డీపీవో, సీఎంఎం డొక్కా కొండయ్య, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



16-10Pg6exHMNWJQE 10 VJA_16-10Pg6exHMNWJQE.qxd 10/15/2025 11:56 PM Page 1




కారు డిక్కీలో లభ్యమైన ఎర్రచందనం దుంగలు

## రూ.14 లక్షల విలువైన ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**చిత్తూరు, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం చిత్తూరు-బెంగళూరు రహదారిలో కాటప్పగారిపల్లి వద్ద బుధవారం జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో ప్రమాదానికి గురైన కారు నుండి 14 లక్షల రూపాయల విలువైన ఎర్రచందనం దుంగలు లభ్యమయ్యాయి. వేగంగా వచ్చిన కారు ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనంను ఢీకొని అదుపు తప్పి రోడ్డు ప్రక్కన వున్న ముళ్ళ చెట్లలో దూరింది. కారులో ప్రయాణిస్తున్న దుండగులు అక్కడి నుండి పరారీ అయ్యారు. ప్రమాదం జరిగిన విషయంను స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలంకు చేరుకున్న పోలీసులు ద్విచక్రవాహనంలో గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో ప్రమాదానికి గురైన కారును పరిశీలించిన పోలీసులకు కారు డిక్కీలో 9 ఎర్రచందనం దుంగలు బయటపడ్డాయి. దీంతో ఎర్రచందనం స్మగ్లర్లు పలమనేరు వైపు నుండి చిత్తూరు వైపుకు కారులో ఎర్రచందనం దుంగలను స్మగ్లింగ్ చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. కారులో పట్టుబడ్డ 9 ఎర్రచందనం దుంగల విలు 14 లక్షల రూపాయలు వుంటుందని పోలీసులు నిరారించారు. బంగారుపాళ్యం ఎస్ఐ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ డేటా సెంటర్ రాష్ట్రానికి రావడం అభినందనీయం : మంత్రి కొల్లు రవీంద్ర



**విజయవాడ.అక్టోబరు 15,ప్రభాత వార్తప్రతినిధి:** ఏపీకి అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ డేటా సెంటర్ రావడం పట్ల లోకేష్, చంద్రబాబులను అభినందించాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సముద్రంలో నుంచి ఒక డేటా కేబుల్ రాబోతోంది.. పదేళ్ళలోపే ఏపీ స్వరూపమే మారబోతోంది. రాష్ట్రానికి అద్భుతమైన అభివృద్ధి రాబోతోంది.. మాజీమంత్రి అమర్నాథ్ కు వీటిపై మాట్లాడే అర్హత ఉందా ? అని రవీంద్ర ప్రశ్నించారు. నవంబర్ 15న కూడా ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్ విశాఖలో జరగబోతోంది. 64 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నాం.. రాష్ట్రంలో అస్థిరత తీసుకు రావాలని చూస్తున్నారు. పాస్టర్ ప్రవీణ్ మరణాన్ని మతాల మధ్య చిచ్చుగా చేయాలని చూశారని మంత్రి రవీంద్ర చెప్పుకొచ్చారు. వైఎస్సార్ సిపి నేతలు కులాల్ని మతాలని రెచ్చగొట్టాలని చూస్తున్నారని అని మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. గోరంట్ల మాధవ్ కు మాట్లాడే అర్హత ఉందా? కియా మోటార్స్ ను ఏపీకి రాకుండా చేశారు. చాలా ఇండస్ట్రీస్ పక్క రాష్ట్రాలకు వెళ్ళిపోయాయంటే గోరంట్ల మాధవ్ కారణం కాదా ? అని ఆయన ప్రశ్నించారు. బందరులో ఉన్న వైన్ షాపులన్నీ పేర్ని నాని మను షులవే.. అన్ని షాపుల ముందూ డివైజ్ పెడుతున్నాం.. సామాన్యుడు కూడా ఆ డివైజ్ లలో చెక్ చేసుకోవచ్చు.. సహజ మరణాలను కూడా లిక్కర్ మరణాలుగా చూపించాలని చూస్తున్నారు.. ప్రజలను భయాందోళనలకు గురి చేయాలని చూస్తే మీ ప్రయత్నాలు సాగవు.

# పోర్టులు, రైల్వేల కనెక్టివిటీ ద్వారా సంపద సృష్టి

## - ప్రధాని పర్యటన విజయవంతం చేయాలి : సిఎం చంద్రబాబు



**విజయవాడ,అక్టోబరు 15,పభాతవార్త ప్రతినిధి:** ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను విజయవంతం చేయాలని పార్టీ నేతలకు ఏపీ సిఎం చంద్రబాబు సూచించారు. ఈ పర్యటనపై ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. 'బడుల్ ఇంజిన్ సర్కార్ విధానాలతో రాష్ట్రానికి అనేక ప్రయోజనాలున్నాయి. ప్రధాని శ్రీశైలం,కర్నూలు పర్యటనలను విజయవంతం చేద్దాం. కేంద్రం సహకారంతో రాష్ట్రానికి పెద్ద ఎత్తున లాభం చేకూరుతోంది. గూగుల్ ఏఐ డేటా హబ్ ఏర్పాటుకు మంగళవారం ఒప్పందం చేసుకున్నాం. ఈ హబ్ రావడంలో ప్రధాని, కేంద్ర మంత్రుతల చొరవ ఉంది. గూగుల్ రావడానికి మంత్రి నారా లోకేష్ ప్రధాన పాత్ర పోషించారు. అధికారం లోకి రాగానే గూగుల్ ప్రతినిథులను సంప్రదించారు.15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టేందుకు ఆ సంస్థ ముందుకొచ్చింది. దేశం లోనే ఇది అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి. గత పాలకులు చేసిన విధ్వంసంతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. వారి తప్పులను సరిచేయడానికే చాలా సమయం పట్టింది. యోగాంధ్ర,అమరావతి రీస్టార్ట్స్ కార్యక్రమాలను విజయవంతం చేశాం.ఇప్పుడు ప్రధాని మోడీ పాల్గొనే 'సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్' విజయవంతం చేద్దాం. రాయలసీమకు పెద్దఎత్తున పరిశ్రమలు తీసుకొస్తున్నాం. గత పాలకులు సీమ లోని సాగునీటి ప్రాజెక్టులను పట్టించుకోలేదు. తిరుపతి,శ్రీశైలం,గండికోటను పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నాం. హెల్తీ,వెల్తీ,హ్యాపీ ఏపీ సాధనే లక్ష్యంగా అంతా పనిచేయాలి' అని చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. విభజనతో ఎదుర్కొన్న ఇబ్బందుల కంటే గత పాలకులు చేసిన విధ్వంసంతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని చంద్రబాబు ధ్వజమెత్తారు. పాలనాపరంగా అనేక తప్పులు చేశారని వాటిని సరిచేయడానికే చాలా సమయం పట్టిందన్నారు. యోగాంధ్ర, అమరావతి రీస్టార్ట్ లాంటి కార్యక్రమాలను విజయవంతం చేశామన్నారు. గురువారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో ఒక్కో కుటుంబానికి రూ.15 వేలు ఆదా అవుతుందని వెల్లడించారు. నెక్స్ జెన్ సంస్కరణలపై నెల రోజులుగా విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. రాయలసీమకు పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొస్తున్నామని, సీమ జిల్లాలు ఉద్యావన పంటలకు కేంద్రంగా మారాయని సీఎం చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో పోర్టులు, రైల్వేల కనెక్టివిటీ ద్వారా సంపద సృష్టి జరుగుతుందన్నారు. గత పాలకులు సీమలోని సాగునీటి ప్రాజెక్టులకు కనీసం రూ. 2 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదని ధ్వజమెత్తారు. రాయలసీమ టూరిజం డెస్టినేషన్‌గా మారుస్తామని స్పష్టం చేశారు. తిరుపతి, శ్రీశైలం, గండికోట లాంటి ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాధనే లక్ష్యంగా మనం అంతా పని చేయాలని పిలుపునిచ్చారు.ఏపీలో గూగుల్ ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేసేందుకు ఢిల్లీలో మంగళవారం ఆ సంస్థతో ఒప్పందం చేసుకున్నామని ఇది చారిత్రాత్మక నిర్ణయమన్నారు.

## కాపు, బలిజ, తెలగ కులాల విద్యార్థుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతా

### - కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు

**సచివాలయం,అక్టోబర్ 15,ప్రభాతవార్త :** విదేశీ విద్యాపథకం కింద అరుహ్లై ఉన్నత విద్య అభ్యసించేందుకు విదేశాలకు వెళ్ళి కాపు,బలిజ,తెలగ,ఒంటరి కులాలకు చెందిన విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులు బుధవారం తాడేపల్లిలోని కాపు కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు ని కలసి తమ సమస్యను వివరించారు.అనంతరం చైర్మన్‌తో వారు మాట్లాడుతూ విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసిస్తున్న అర్హులైన తమ పిల్లలకు విడుదల చేయాల్సిన విదేశీ విద్య ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలని,తమ తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి బకాయి నిధులను విడుదల చేయాల్సిందిగా చైర్మన్‌కి అర్జీలు అందించారు.ఈ సందర్భంగా చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు,విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తా_నన్నారు.

# ఆలయాన్ని దేవాదాయశాఖ అధీనంలోకి తీసుకోవాలి

## - తిరుపతిలో ప్రసన్నవెంకటేశ్వరస్వామి ఆలయం నిర్మాణం వివాదం



**తిరుపతి,అక్టోబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** భగవంతునిపై విశ్వాసం..బలమైన ఆకాంక్షతో తిరుపతి నగరంలోని ఏఐఆర్ బైపాస్‌మార్గంలో దూరదర్శన్‌కేంద్రం సమీపంలో గతంలో నిర్మించిన లక్ష్మీపద్మావతిసమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని దేవాదాయశాఖ ,టిటిడి ఆధీనంలోకి తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. ఇటీవల ఈ ఆలయం జీర్ణోద్ధారణ,కుంభాబిషేకం కార్యక్రమం చేపడుతున్నందున ఆలయంపై పలువురు రాద్ధాంతం చేయడంతో బుధవారం సాయంత్రం జనసేనపార్టీ తిరుపతి ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్, కిశోర్‌తో కలసి ఆలయాన్ని సందర్శించారు. 2016వ సంవత్సరంలో అర్బన్ తాశీల్దార్‌గా పనిచేసిన అధికారి దేవునిపై భక్తి విశ్వాసాలతో ప్రభుత్వస్థలంలో ఆలయాన్ని నిర్మించారు. ఆ ఆలయాన్ని ఇప్పుడు జీర్ణోద్ధారణ పనులు జరుగుతున్నాయి. వివాదాస్పదంగా మారడంతో వస్తున్న విమర్శలతో ఆలయాన్ని సందర్శించారు. అక్కడ అర్చకులతో మాట్లాడి ఆలయం చాలా అద్భు తంగా నిర్మించారని, తాశీ ల్దార్‌గా ఎవరు బాధ్యతలు చేపడితే వాళ్ళే ఆలయ నిర్వహణ చూస్తార న్నారు. అయితే హిందూ యేత రులు వస్తే ఆలయం పరిస్థితి ఏంటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దీనిపై టిటిడికిగానీ, దేవాదాయశాఖగానీ ఆధీనంలోకి తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కలసి విన్నవించనున్నామన్నారు. అంతేగాక సిఎం,డిసిఎం దృష్టికి తీసుకెళ్ళి శ్రీవేంకటేశ్వరస్వామి భక్తులు, హిందువుల మనోభావాలు దెబ్బతినకుండా ఆలయాన్ని నిర్వహించేలా చూడాలని కోరుతామని కిరన్‌రాయల్ తెలిపారు. ఆలయ నిర్వహణ వ్యక్తుల కన్నా భక్తులకే ప్రాధాన్యత అన్నారు.

# సీమ రైల్వేలో మరో రెండు సెక్షన్‌లలో ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థ

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 15, ప్రభాత వార్త:** రైల్వే మంత్రిత్వశాఖ ప్రతిష్టాత్మకంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపట్టిన ఆటోమేటిక్ సిగ్నల్ (ఏ బి ఎస్) వ్యవస్థను రాయలసీమలోని దక్షి ణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో మరో రెండు కీలక సెక్షన్ లలో తెచ్చేందుకు సంబంధిత ఉన్నతాధికారులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సుమారు 750 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 536.57 కిలోమీటర్ల రైలుమార్గాన్ని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వే అధికార వర్గాలు తెలిపాయి. భద్రత,సమయపాలనలను మెరుగు పరిచే చర్యల్లో భాగంగా భారతీయ రైల్వేలోనే అత్యధిక కిలోమీటర్లను ఆటోమేటిక్ సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. దక్షి ణ మధ్య రైల్వే జోన్ పరిధిలో ఈరైళ్ళ నిర్వహణలో ఎలాంటి అవరోధం,ఆలస్యం కలుగకుండా ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నల్ వ్యవస్థను డబ్లింగ్ రైలు (అప్ అండ్ డౌన్) రైలు మార్గాలను ఏకకాలంలో పూర్తి చేసేందుకు అధికార యంత్రాంగం ప్రణాళిక సిద్ధం చేసింది. గుంతకల్లు డివిజన్ లో రేణిగుంటగుంతకల్లువాడి మార్గంలో పనులను ప్రారంభించిన విషయం పాఠకులకు విధితమే. తాజాగా చెన్నైముంబైచెన్నై ప్రధాన రైలు మార్గంలోని వాడిగుంతకల్లువాడి సెక్షన్, సైదాపూర్‌లింగేరియాద్గీర్ సెక్షన్ లో 23.4 కిలోమీటర్ కిలోమీటర్లలో ఆటోమేటిక్ సిగ్నల్ వ్యవస్థను అందుబాటులో తీసుకోరానుంది. ఇందుకు సంబంధించిన నాన్‌ఇంటర్లాంకింగ్ సాంకేతిక పనులను బుధవారం చేపట్టి అదేరోజు పూర్తిచేసి ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ వ్యవస్థను అందుబాటులో తీసుకోరానున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.తద్వారా రైళ్ళనిర్వహణకు ఎలాంటి అంతరాయం లేకుండా రైళ్ళను సమర్థవంతంగా నడిపేందుకు మార్గంసుగమం అయింది.

## గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థి హఠాత్తుగా మృతి



**మక్కువ (పార్వతీపురం మన్యం జిల్లా) అక్టోబర్ 15 ప్రభాతవార్త:** ఎర్ర సామంతవలస గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థి తాడంగి చిన్నారి బుధవారం ఉదయం మృతి చెందాడు. బాలుడికి అనారోగ్యంగా ఉందని పాఠశాల సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంబరలో వైద్యం చేయించి పనసభద్ర పంచాయతీ మూలవలస గ్రామానికి చెందిన తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి ఇంటికి పంపించేశారు. తల్లిదండ్రులు పార్వతీపురం ఏరియా ఆసుపత్రికి తరలించి అక్కడ నుంచి విజయనగరం ఆసుపత్రికి తరలించి వైద్యం అందించినప్పటికీ, పరిస్థితి విషమించడంతో విశాఖ కేజీహెచ్‌కు తరలిస్తుండగా విద్యార్థి మృతి చెందాడు. బాలుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు తాడంగి ముదిరి తల్లి కాంతమ్మ మృతదేహం వద్ద రోధించారు. విద్యార్థి మరణంతో మూలవలస గ్రామం విషాదఛాయలు అలుముకున్నాయి.



## ఆర్మీ మేజర్‌కు నివాళులర్పించిన గుంటూరు కలెక్టర్, ప్రజాప్రతినిధులు

**గుంటూరు క్రైమ్,అక్టోబర్ 15,ప్రభాతవార్త :** రాజస్థాన్‌లోని సైనిక స్థావరంలో యుద్ధ విన్యాసాలు చేస్తు గుంటూరు సంగడిగుంటకు చెందిన తేజ్ భరద్వాజ్ మరణించారు.ఈ సందర్భంగా బుధవారం మేజర్ భరద్వాజ్ అంత్యక్రియలు పూర్తి అధికార లాంఛనాలతో జరిగాయి.కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పుష్పగుచ్ఛం సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. అంత్యక్రియల్లో జిల్లా కలెక్టర్‌తోపాటు స్థానిక ఎమ్మెల్యేలు మహ్మద్ నసీర్,గళ్ళా మాధవి,జిఎంసి కమీషనర్ పులి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో అసత్యాలు ప్రచారం చేస్తే కఠిన చర్యలు

### డిజిపి హరీష్‌కుమార్ గుప్తా హెచ్చరిక

**విజయవాడ,అక్టోబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** సోషల్ మీడియాలో వ్యక్తులు, వ్యవస్థల ప్రతిష్టకు భంగం కలిగించేలా, దురుద్దేశాలను ఆపాదిస్తూ, అసత్యాలను ప్రచారం చేస్తే డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తీవ్రంగా స్పందిస్తామని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా హెచ్చరించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా, అనుచిత, విద్వేషపూరిత పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసారు.ఈ మేరకు డీజీపీ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేసారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు భంగం కలిగించేలా... సోషల్ మీడియా వేదికలను దుర్వినియోగం చేస్తున్న కొంతమందిని ఇప్పటికే గుర్తించినట్లు తెలిపారు. సోషల్ మీడియాను బాధ్యతగా వినియోగించుకోవాలి. మతం, వర్గ, ప్రాంతీయ భావాలను రెచ్చగొట్టే విధంగా పోస్టులు, వీడియోలు లేదా వ్యాఖ్యలు చేస్తే చట్టపరమైన చర్యలు అనివార్యం అని డీజీపీ స్పష్టం చేశారు. అటువంటి పోస్టులు పెట్టిన వారిని గుర్తించి పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారన్నారు. తప్పుడు వార్తలు దుష్ప్రచారం చేసినా కూడా అది నేరమేనని హెచ్చరించారు. అలాగే సోషల్ మీడియా పోస్టుల ద్వారా సమాజంలో ఉద్రిక్తతలు రేపే ప్రయత్నం చేసే వారిపై పలు సెక్షన్ల క్రింద క్రిమినల్ కేసులు నమోదు అవుతాయని తెలిపారు.

## పొగాకు కంపెనీల ఆఫర్లకు దూరంగా ఉండాలి: వైద్య, ఆరోగ్యశాఖ

**విజయవాడ,అక్టోబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ శాఖలకు వైద్య ఆరోగ్య శాఖ పిలుపు పొగాకు ఉత్పత్తిదారులు, కంపెనీల చిహ్నాలు, ప్రచారం ప్రభుత్వ శాఖల్లో లేకుండా చూడాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కోరింది. సదరు సంస్థ భాగస్వామ్యంతో క్రీడలు కానీ, సాంస్కృతిక, ఇతర ఎటువంటి కార్యకలాపాలను నిర్వహించొద్దని స్పష్టంచేసింది. పొగాకు వాడకం తగ్గింపు చర్యల్లో భాగంగా పొగాకు ఉత్పత్తిదారులు, కంపెనీలతో స్పాన్సర్ షిప్, ఒప్పందాలు చేసుకోకూడదని, ఇతర నియంత్రణ చర్యలు పాటించాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేకంగా మార్గదర్శకాలు జారీ చేసింది. వీటిపై ప్రభుత్వ శాఖల అధికారులకు అవగాహన కల్పించే నిమిత్తం విజయవాడలో బుధవారం ప్రత్యేక కార్యశాలను(వర్క్ షాప్‌ను) వైద్య ఆరోగ్య శాఖ నిర్వహించింది. విజయవాడలోని బెంజి సర్కిల్లోని ఓ హోటలులో జరిగిన ఈ కార్యశాలకు పోలీసు, పంచాయతీ రాజ్, పర్యాటక, మహిళా శిశు, గిరిజన సంక్షేమ శాఖ, పాఠశాల, ఇంటర్, కళాశాల, సాంకేతిక విద్య శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ ఓ) రూపొందించిన ఎఫ్ సీటీసీ (ఫ్రేమ్ వర్క్ కన్వెన్షన్ ఆన్ టొబాకో కంట్రోల్) ఆర్టికల్ 5.3 అమలు గురించి ఈ కార్యశాలలో కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్న వైటల్ స్ట్రాటజీస్ సంస్థ ముఖ్య ప్రతినిధులు డాక్టర్ అమిత్ యాదవ్ ఉన్నారు.

## విజయవాడ మెట్రో రైల్ టెండర్ల గడువు పెంపు

**విజయవాడ,అక్టోబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ మెట్రో ప్రాజెక్టులో రూ.4,150 కోట్ల సివిల్ పనులకు సంబంధించి టెండర్లు వేసేందుకు మరోసారి గడువు పొడిగించారు. వివిధ సంస్థల నుంచి వచ్చిన విజ్ఞప్తిపై ఈ నెల 24 వరకు గడువు పెంచాలమని ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ రామకృష్ణారెడ్డి తెలిపారు. 'మెట్రో రైల్ ప్రాజెక్ట్ పనుల కోసం ముందు నిర్ణయించిన ప్రకారం మంగళవారం బిడ్లు తెరవాలి. ఎక్కువ సంస్థలు టెండర్లు వేయడం ద్వారా పోటీ పెరుగుతుందన్న ఉద్దేశ్యంతో గడువు మరో 10 రోజులు పెంచాం'అని ఎండీ వివరించారు. మెట్రో రైల్ పనులకు సంబంధించి టెండర్ల గడువు పెంచడం ఇది రెండో సారి. మొదటి టెండర్ నోటిఫికేషన్ ప్రకారం గత నెల 18న బిడ్లు తెరవాలి. గుత్తగా కాకుండా పనులు విడదీసి టెండర్లు పిలవాలన్న సంస్థల వినతి.


# తిరుమల సమాచారం

## వెంకన్న సేవలో విద్యావల్లభతీర్థస్వామి



**తిరుమల,అక్టోబర్ 15ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని బుధవారం ఉదయం ఉడిపి కణియూరుమఠం పీఠాధిపతి విద్యావల్లభతీర్థస్వామి శిష్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ మహాద్వారం వద్ద టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, బొక్కసం ఇన్‌ఛార్జి గురురాజారావు, అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోనికిచేరుకున్న విద్యావల్లభతీర్థస్వామి తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఇఒ సింఘాల్ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 22నుండి కపిలతీర్థంలో కార్తీకమాస పూజలు



**తిరుమల,అక్టోబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడికి అనుబంధంగా ఉన్న తిరు పతి లోని శైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో 22వతేదీ నుండి నవంబర్ 20వతేదీ వరకు నెలరోజులు కార్తీకమాస విశేష పూజ మహోత్సవాలు జరగనున్నాయి. 22వతేదీ హోమమహోత్సవాలకు అంకురార్పణ జరుగుతుంది. 22,23తేదీల్లో గణపతిహోమం, 24న సుబ్రమణ్యస్వామి హోమం, 27న దక్షిణామూర్తిస్వామి హోమం, 28న నవగ్రహహోమం, 29న కాలభైరవస్వామి హోమం, 30న కామాక్షి అమ్మవారి హోమం ఇలా నవంబర్ 20వతేదీ వరకు పలు రకాల హోమాలు నిర్వహిస్తారు. నవంబర్ 20వతేదీ చండికేశ్వరస్వామి హోమం,

త్రిశూలస్నానం, పంచమూర్తుల తిరువీధి ఉత్సవం ఉంటాయి. 500 రూపాయలు చెల్లించి గృహస్థభక్తులు ఒకరోజు హోమంలో పాల్గొనవచ్చునని టిటిడి తెలిపింది. గృహస్థులకు ఒక ఉత్తరీయం, ఒక రవిక, అన్నప్రసాదం అందజేస్తారు. భక్తులు సంప్రదాయ వస్త్రధారణలో హాజరుకావాలి. కార్తీకమాస హోమమహోత్సవాలకు విశేష ఆదరణ ఉంటుంది.

## అందరికి శ్రీవారి ఆశీస్సులుండాలి : ప్రముఖులు



**తిరుమల,అక్టోబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై కలగాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. బుధవారం ఉదయం తమిళనాడు రాష్ట్ర ఎమ్మెల్యేలు కె.రాధాకృష్ణన్, కదంబూరురాజు, ఎమ్మెల్యే కన్నాలక్ష్మీనారాయణ, హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ గోపాలకృష్ణారెడ్డి, ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఈశ్వరరావు, పుదుచ్చేరి ప్రభుత్వ విఫ్ ఆర్ముగం వేర్వేరుగా విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. దేవదేవుని దర్శనంతో అన్నీ శుభాలు కలుగుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. వీరికి టిటిడి ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుమలలో తప్పిపోయిన మహిళ

### - కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో వెలుగులోకి



**తిరుమల,అక్టోబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం గతనెలలో తిరుమలకు వచ్చిన ఓ భక్తబృందంలో ఓ మహిళ తప్పిపోయిన ఉదంతం ఆలస్యంగా కుటుంబసభ్యులు ఫిర్యాదుతో వెలుగుచూసింది. తిరుమల వన్‌టౌన్ సిఐ విజయకుమార్, స్టేషన్ రైటర్,ఏఎస్ఐ మోహన్‌నాయుడు వివరాలు తెలిపారు. అన్నమయ్యజిల్లా టి.సుండుపల్లిమండలం మదిలేడుకు చెందిన బుక్కే సోమ లమ్మ('59)భర్తతో కలసి గతనెల 2వతేదీ తిరుమలకు వచ్చారు. పదిరోజులు తిరుమలలోనే ఉండి సెప్టెంబర్ 12వతేదీ శ్రీవారి దర్శనం చేసుకున్నారు. అదేరోజు సాయంత్రం 4గంటలకు లడ్డూకౌంటర్‌కెళ్ళే మార్గంలో అధిక రద్దీతో ఆమె తప్పిపోయింది. తిరుమల అంతటా తిరుపతిలో వెదికినా ఆచూకీ తెలియలేదు. ఆ తరువాత కుటుంబంతో కలసి స్వగ్రామం వెళ్లారు. బంధువులు, కుటుంబసభ్యుల ఇళ్ళలో వెదికినా ఫలితం లేకపోయింది.ఇప్పటివరకుఆమె ఆచూకీ తెలియలేకపోవడంతో బుధవారం తిరుమలకు చేరుకుని వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తిరుమల సిఐ విజయకుమార్ కేసు నమోదు చేశారు. మహిళ ఆచూకీతెలిస్తే 0877-2289027,9440796769, 9440796771 నంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

# రోడ్డుప్రమాదంలో ముగ్గురు మృతి, ఒకరికి గాయాలు

**కలిగిరి (నెల్లూరు), అక్టోబర్ 15, ప్రభాతవార్త :** కలిగిరి మండలం తెల్లపాడు క్రాస్‌రోడ్డువద్ద, కొండాపురం కలిగిరి రోడ్డుపై బుదవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఒకేకుటుంబానికి చెందిన నలుగురిలో ,ముగ్గురు మృతి చెందగా ఓబాలిక గాయాలతో బయట పడింది. పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు కథనం మేరకు కలిగిరి మండలం తూర్పు దూబగుంటకు చెందిన చవలమూడి బాబు కుటుంబసబ్యులు పనిమీద కలిగిరివచ్చి తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదం జరిగింది. కలిగిరినుండి మృతుడుకుటుబం దూబగుంటకు బార్య ఇద్దరు పిల్లలతో బైక్‌పై వెళ్తుండగా మార్గమద్యంలో రోడ్డుప్రమాదం జరిగింది. ఎదురుగా వస్తున్న బోర్లు వేసే లారీని తప్పించే ప్రకమంలో రోడ్డుకిందకు దిగారని, బైక్‌ను అదుపుచేసుకోలేక రోడ్డుపై పడడంతో ఎదురుగా వస్తున్న లారీ వీరిపైకి ఎక్కింది. ఈ ప్రమాదంలో మృతుడు చవలమూడి బాబు(27) మమత(22)కూతురు చవలమూడిదుగ్గి(10) మృతిచెందగా మరోకూతురు మేఘన గాయాలతో బయటపడింది. గాయాలపాలైన బాలికను వైద్య నిమిత్తం వింజమూరు, మెరుగైన వైద్యంకోసం ఆత్మకూరు తరలించారు. బోర్లువేసే లారీ ఎదురుగా రావడంతో లారీని తప్పించే క్రమంలో రోడ్డుకిందకు బైక్ దిగిందని ఆక్రమంలోనే బైక్‌పైనుండి మృతుడు, బార్యఇద్దరు పిల్లలు రోడ్డుమీద పడ్డారు. ఎదురుగా వస్తున్నలారీ కిందపడ్డవారిపైకి దూసుకెళ్లడంతో ముగ్గురు చనిపోగా ఒక బాలికమాత్రం గాయాలతో బయట పడింది. కేసునమోదుచేసి ప్రమాదానికి కారణమైన లారీని అదుపులోకి తీసుకున్నామనిఉదయగిరి సిఐ వెంకట్రావు తెలిపారు.కాగా మృతుడు బేల్దారి పని చేసుకుంటూయ మహబూబ్‌నగర్‌లో ఉన్నాడని గ్రామంలో బందువుల వివాహానికి హాజరయ్యేందుకు దుబగుంటకు వచ్చిన వీరు కలిగిరికి పనిమీద వచ్చితిరుగు ప్రయాణంలో మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాదం జరగడంతో గ్రామంలో విషాదచాయలు నెలకొన్నాయి.ఒకేకుటుం బానికి చెందిన ముగ్గురు చనిపోవడం, ఓబాలికమాత్రం గాయాలతో పయటపడింది. ఈవార్త తెలిసిన కుటుంబ సబ్యులు బోరునవిలపిస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రదేశంలో రోడ్డుపనులు జరుగుతున్నాయి. ఎదురుగా వస్తున్న లారీని తప్పిచబోయిబైక్‌ను కంట్రోలు చేసుకోలేక రోడ్డుపైన పడడంతో ఈ ప్రమాదం సంభవించిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.

## రాష్ట్రంలో విద్యుత్ సంఘాల సమ్మె వాయిదా

**విజయవాడ, అక్టోబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో విద్యుత్ సంఘాల సమ్మె వాయిదా పడింది. సీఎస్ విజయానంద్, విద్యుత్ సీఎండీలో నిన్న విద్యుత్ సంఘాల నేతలు చర్చలో పాల్గొన్నారు. కొన్ని సమస్యలు పరిష్కారమయ్యాయని, మరికొన్ని పెండింగ్లో ఉన్నాయని జేఏసీ నేత కృష్ణయ్య తెలిపారు. ప్రధాని మోదీ పర్యటన కారణంగా సమ్మెను రెండు రోజులు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నెల 17న మధ్యాహ్నం 3 గంటలకు తిరిగి చర్చలకు హాజరై, ఆ తర్వాత సమ్మెపై తుది నిర్ణయం తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

16-10pg7exHMNWJQE 11_16-10pg7exHMNWJQE.qxd 10/15/2025 11:36 PM Page 1



# రాజమహేంద్రవరంలో తెలుగు వర్సిటీ

## ఏలూరులో అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ

- తాత్కాలిక భవనాలలో ఏర్పాటు యోచన
- ఈ ఏడాది నుంచే అడ్మిషన్లకు చర్యలు
- రాష్ట్ర ప్రభుత్వం ముమ్మర కసరత్తు
- ప్రత్యేక అధికారుల నియామకానికి ప్రతిపాదనలు




**విజయవాడ, అక్టోబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎట్టకేలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పొట్టి శ్రీరాములు తెలుగు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయాలు ప్రత్యేకంగా ఏర్పడనున్నాయి. ఈ ఏడాది నుంచే ప్రారంభించేందుకు ఏపీ ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ చర్యలు చేపట్టింది. ఉమ్మడి ఏపీలో ఏర్పాటైన ఈ రెండు విశ్వవిద్యాలయాలు హైదరా బాద్‌లో ఉన్నాయి. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం గత సంవత్సరం జూన్ 2 నాటికి 10 ఏళ్ల పూర్తయినందున అవి ఏపీలో సేవలను నిలిపివేశాయి. దీంతో రాష్ట్రంలో కొత్తగా తెలుగు విశ్వవిద్యాలయాన్ని రాజమహేంద్రవరంలో, అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యా లయాన్ని ఏలూరు జిల్లాలో ఏర్పాటు చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఇందుకోసం ఏలూరు జిల్లాలో రెండుచోట్ల భూములను పరిశీలించిన కలెక్టర్ ప్రభుత్వానికి నివేదిక పంపారు. వీటిల్లో ఒకటి ఎంపిక చేయనున్నారు. భవనాల నిర్మాణం పూర్తయ్యే వరకు అంబేద్కర్ వర్సిటీని తాత్కాలికంగా ఎక్కడో, చోట ఏర్పాటు చేసి, ప్రవేశాలు నిర్వహిస్తారు. తెలుగు విశ్వవిద్యాలయానికి శ్రీశైలం, కూచిపూడి, రాజమహేంద్రవరంలో పీఠాలు ఉన్నాయి. గత ఏడాది ప్రవేశాలు నిర్వహించనందున ఇప్పుడు రెండో ఏడాది విద్యార్థులు మాత్రమే ఉన్నారు. రాజమహేంద్రవరంలో భవనాలను ఆధునీకరించి విశ్వవిద్యాలయ కార్యకలాపాలు ప్రారంభిస్తారు. విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రారంభ బడ్జెట్ కింద రూ.20 కోట్లు, జీత భత్యాలు, మౌలిక సమపాయాల కల్పనకు మరో రూ.30 కోట్లు అవసరం కావొచ్చని ఇటీవల అధికారులు ప్రతిపాదించారు. ప్రస్తుతం హైదరాబాద్ వర్సిటీలో 22 విభాగాలు, 40 కోర్సులు ఉన్నాయి. వీటన్నింటినీ ఇక్కడ ప్రారంభించాలంటే 72 బోధన పోస్టులు, 115 బోధనేతర పోస్టులు అవసరమవుతాయి. మొదట డిమాండ్ ఉన్న కోర్సులను ప్రారంభిస్తారు.

**తాత్కాలిక భవనాల్లో అంబేద్కర్ వర్సిటీ:**
అంబేద్కర్ విశ్వవిద్యాలయం తరఫున ఏపీలో 76 దూరవిద్య కేంద్రాలున్నాయి. డిప్లొమో, డిగ్రీ, పీజీ కోర్సుల్లో కలిపి ఏటా 16 వేల మంది వరకు ప్రవేశాలు పొందుతారు. ఫీజుల రూపంలోనే విశ్వవిద్యాలయాలకు ఏపీ నుంచి రూ.21 కోట్ల ఆదాయం వస్తోంది. ఏపీ స్టడీ కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బందికి జీతాల కింద ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ.5.40 కోట్లు చెల్లిస్తోంది. రాష్ట్రంలో కొత్తగా వర్సిటీ ఏర్పాటు చేస్తే బోధన 50, బోధనేతర పోస్టులు 68 వరకు అవసరమవుతాయి. అద్దె భవనంలో దీన్ని ఏర్పాటు చేసి, వీటిని నిర్వహించేందుకు రూ.63.85 కోట్లకు పైగా కావాలని ఇటీవల అధికారులు ప్రతిపాదించారు.

**ఈ ఏడాది నుంచే ప్రవేశాలు:**
తెలుగు, అంబేద్కర్ వర్సిటీల్లో గత ఏడాది ఎలాంటి ప్రవేశాలు చేపట్టలేదు. ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రవేశాలు నిర్వహిస్తారు. అంబేద్కర్ సార్వత్రిక వర్సిటీ ఏపీలోని స్టడీ కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బందికి 10 నెలలుగా జీతాలు పెండింగ్‌లో ఉన్నాయి. గతంలో ఏపీ నుంచి జీతాల బిల్లు పంపిస్తే విశ్వవిద్యాలయాలు ఆమోదించిన తరువాత చెల్లింపులు చేసేవారు. ఇకపై ఈ పరిస్థితులు ఉండవంటున్నారు. ఇప్పటికే ప్రత్యేక అధికారులను నియమించాలని నిర్ణయించింది. తెలుగు వర్సిటీకి మునిరత్నం నాయుడు, అంబేద్కర్ వర్సిటీకి ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ విజయభాస్కర్‌ను ప్రత్యేక అధికారులుగా నియమించేందుకు ప్రభుత్వం దగ్గర ప్రతిపాదనలు ఉన్నట్లు సమాచారం. ఈ విశ్వవిద్యాలయాలు వ్యవస్థ గాడిలో పడాలంటే ప్రత్యేకాధికారులను నియమించాలనే ఆలోచనలో ఉన్నత విద్యాశాఖాధికారులు ఉన్నారంటున్నారు.



## రైల్వే స్క్వాడ్ తనిఖీలు

### ఒక్కరోజే రూ.37.06 లక్షలు వసూలు

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 15 ప్రభాతవార్త:** రాయలసీమ రైల్వే డివిజన్‌లో టిక్కెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారిపై ప్రత్యేక ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు సోదాలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుత పండుగల సీజన్‌లో నిర్వహించిన ఆకస్మిక తనిఖీలలో టిక్కెట్లు తీసుకోకుండా ప్రయాణిస్తున్న వారి నుండి ఒకరోజున రికార్డు స్థాయిలో రూ.37.06 లక్షల వసూలు చేసి సరికొత్త రికార్డును గుంతకల్లు రైల్వే డివిజన్ నెలకొల్పింది. దక్షి ణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ ఇతి పాండే, డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, సీనియర్ డిసిఎం మనోజ్ ఆదేశాలమేరకు డిసిఎం శ్రీకాంత్ రెడ్డి, ఏసిఎం ధనుంజయ్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో ప్రత్యేక స్క్వాడ్ బృందాలు మంగళవారం రైల్వే డివిజన్ వ్యాప్తంగా ఏకకాలంలో ఆకస్మిక తనిఖీలను నిర్వహించాయి. యాత్రికులు టిక్కెట్ తీసుకోకుండా/ సరైన టిక్కెట్ లేకుండా రైళ్లలో ప్రయాణిస్తున్న వారి నుండి గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ దాడులలో మంగళవారం సాయంత్రానికి రూ.28 లక్షలు వసూలు చేయగా, నిర్ణీత గడువు అర్ధరాత్రి 12:00 గంటల సమయానికి నమోదైన మొత్తం 5,343 కేసుల నుండి మొత్తం రూ.37.06 లక్షలు వసూలు [illegible] చేయడం



ఉదయపూర్‌లో లేక్‌లో పర్యటిస్తున్న మంత్రి దుర్గేష్

## ఉదయపూర్‌లో మంత్రి దుర్గేష్

### - కృత్రిమ మంచినీటి సరస్సు లేక్ పిచోలా, మాన్సూన్ ప్యాలెస్ సందర్శన

**విజయవాడ, అక్టోబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ పర్యాటక శాఖ మంత్రి మంత్రి కందుల దుర్గేష్ ఉదయపూర్‌లో పర్యటించారు. అక్కడి పర్యాటక ప్రాంతా లను సందర్శించారు. సరస్సుల నగరం ఉదయపూర్ అద్భుతంగా ఉందని ప్రశంసించిన మంత్రి దుర్గేష్, ఇక్కడ పర్యాటక ప్రాంతాల్లో అవలంబిస్తున్న విధానాలు ఏపీలో అమలు చేస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన జరిగిన కాన్ఫరెన్స్‌కు హాజరై, సమావేశం ముగిసిన అనంతరం ఉదయపూర్‌లోని ప్రఖ్యాత పర్యాటక ప్రాంతాలను మంత్రి కందుల దుర్గేష్ దర్శించారు. ఈ సందర్భంగా బోట్‌లో వెళ్లి కృత్రిమ మంచినీటి సరస్సు లేక్ పిచోలాను సందర్శించారు. అక్కడే ఉన్న జగ్ నివాస్, జగ్ మందిర్‌లను దర్శించారు. అక్కడి కోట చారిత్రక వైభవాన్ని స్థానిక గైడ్స్ ద్వారా తెలుసుకున్నారు. అనంతరం ఉదయపూర్ మాన్సూన్ ప్యాలెస్‌ను సందర్శించి కలియ తిరిగారు. అక్కడ చారిత్రక విశేషాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ భారతదేశంలోని అత్యంత అందమైన నగరాల్లో సరస్సుల నగరంగా పేరుగాంచిన ఉదయపూర్ ఒకటని కొనియాడారు. పెద్ద రాజభవనాలు, ప్రశాంతమైన సరస్సులు, చారిత్రక కోటలు ఇక్కడి వైభవాన్ని ప్రతిబింబిస్తున్నాయన్నారు. ఈ పర్యాటక పర్యటన అనంతరం ఆంధ్రప్రదేశ్‌లోని పర్యాటక ప్రాంతాల్లో ఇక్కడ అవలంబిస్తున్న విధానాలు అమలు చేస్తే బాగుంటుందని అపించిందన్నారు.

## స్కూళ్లల్లో 23 నుంచి ఆధార్ క్యాంపులు

**విజయవాడ, అక్టోబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ, వార్డు సచివాలయాల ఆధ్వర్యంలో ఈ నెల 23 నుంచి 30 వరకు రాష్ట్రంలోని పాఠశాలల్లో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నారు. ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయాల శాఖ డైరెక్టర్ కలెక్టర్లకు ఆదేశాలిచ్చారు. 5 నుంచి 15 సంవత్సరాల మధ్య వయసు గల 8,88,923 మందితో పాటు 15 ఏళ్ల పైబడిన వారు మరో 7.6 లక్షల మంది తప్పనిసరిగా తమ ఆధార్ బయోమెట్రిక్ వివరాలను అప్డేట్ చేసుకోవాల్సి ఉందన్నారు. వారి కోసం పాఠశాలల్లో క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



## రైతు సంక్షేమ పాలన

### - కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

**విడవలూరు (నెల్లూరు), అక్టోబరు 15 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో రైతు సంక్షేమ పాలన జరుగుతుందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో యూరియా కార్డుల పంపిణి కార్యక్రమానికి విడవలూరు మండల కేంద్రానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి రైతులు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో యూరియా నిల్వలు పుష్కలంగా ఉన్నాయని రైతులు ఆందోళన చెందవద్దని భరోసా యిచ్చారు. ప్రతి ఎకరాకు 3 బస్తాల చొప్పున యూరియా అందచేస్తామని హామీ యిచ్చారు. యూరియా అక్రమంగా నిల్వ చేసి కృత్రిమ కొరత సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారి చేశారు. బ్లాక్ మార్కెట్ నియంత్రించి రైతులకు పారదర్శకంగా యూరియా అందచేసే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం యూరియా కార్డులు పంపిణీకి శ్రీకారం చుట్టామన్నారు. యూరియా కొరత గురించి ప్రతిపక్షం పనికట్టుకొని దుష్ప్రచారాన్ని రైతులు నమ్మవద్దన్నారు.

## పొట్టి శ్రీరాములు విగ్రహ నమూనాలు సీఎం పరిశీలన



**విజయవాడ, అక్టోబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతిలో 58 అడుగుల ఎత్తులో నిర్మించనున్న అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహ నమూనా లను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. బుధవారం సచి వాలయంలో ఏర్పాటు చేసిన ఈ నమూనాలను సీఎం పరిశీలించారు. రాజధాని ప్రాంతంలోని శాఖమూరు లో 6.8 ఎకరాల్లో ప్రభుత్వం పొట్టిశ్రీరాములు స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తోంది. ఈ స్మృతి వనానికి గత నెల 3వ తేదీన మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. వచ్చే ఏడాది మార్చి 16న పొట్టి శ్రీరాములు 125వ జయంతి నాటికి ఈ స్మృతివనంలో 58 అడుగుల విగ్రహాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో విగ్రహ డిజైన్లను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా విగ్రహానికి స్టాచ్యూ ఆఫ్ సాక్రిఫైస్ గా నామకరణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ పారేపల్లి డూండీ రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



# అమ్మ కమ్మనైనా పాట ఇక ఆమె నోట విన్పించదు

### - రావు బాలసరస్వతి కన్నుమూత - సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం
### - తొలి గ్రామఫోన్ రికార్డు పాడింది ఆవిడే... తొలి ప్లేబ్యాక్ సింగర్ ఆవిడే... తొలిసారిగా లలిత సంగీతాన్ని ప్రారంభించింది కూడా ఆవిడే

**విజయవాడ, అక్టోబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** "కమ్మనైన అమ్మ పాట ఎంత ముధురమో....' ఈ గీతం విన్నప్పుడల్లా రావు బాల బాలసరస్వతి గుర్తు కొస్తారు. నిజానికి ఈ పాట అమ్మ పాడలేదు. అయినా అమ్మ పాటను తలుచుకుంటే బాలసరస్వతి(అమ్మ) గుర్తు కొస్తారు. తీవ్ర అడ్డంకులు, ఆంక్షలు నడుమ దుఃఖాన్ని దిగమింగుకుని అమ్మ పాడిన ప్రతి పాట హృదయరంజకమే. ఆల్‌ఇండియా రేడియోలో రావు బాలసరస్వతి పాడిన పాటలకున్న ప్రాచుర్యం చలనచిత్ర గీతాలకు రాలేదు. తెలుగు చలన చిత్ర పరిశ్రమలో తొలి మహిళా సింగర్ రావు బాలసరస్వతి దేవి (97) బుధవారం ఉదయం హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారు. వృద్ధాప్య సమస్యలతోపాటుగా అనారోగ్యంతో ఆమె గత కొంతకాలంగా ఇబ్బందులు పడుతున్నారు. 1928లో పుట్టిన ఆమె ఆరేళ్ల వయస్సు నుంచే పాటలు పాడటం మొదలు పెట్టారు. మొదటగా రేడియోలో ఆకాశవాణి కార్యక్రమంతో తెలుగువారికి పరిచయమయ్యారు.

**గుంటూరులో బాల్యం..**

మద్రాస్‌లో పుట్టిన బాల సరస్వతి, 1934 నాటికి అంటే తన ఐదవ ఏట గుంటూరుకి చేరుకున్నారు. అక్కడ వీరికి రత్న మహల్ అనే సినిమా థియేటర్ వుండేది. 1936 నాటికి ఆ థియేటర్‌ని నాటకరంగ స్థలంగా మార్చారు. అక్కడే సరస్వతి కుటుంబం పలు నాటకాలు ప్రదర్శించే వారు. ఆ నాటకాల్లో పాటల సన్నివేశాలు వచ్చినప్పుడు సరస్వతి ఆలపించే వారు. గుంటూరులోనే కర్నాటక సంగీతం సాధన చేశారు. కర్నాటక సంగీతంలో ప్రావీణ్యుడైన తండ్రి చొరవతో బొంబాయిలో హిందూస్తానీ సంగీతం కూడా నేర్చుకున్నారు. ఆరో ఏట ఒకసారి నాటకంలో పాటలు పాడుతున్న సరస్వతి గానాన్ని, హెచ్‌ఎంవి కంపెనీ గ్రామఫోన్‌లో రికార్డు చేసింది. ఆకాశవాణి కేంద్రాలు మద్రాసు, విజయవాడ స్టేషన్ల కోసం ప్రారంభగీతం పాడిన రికార్డు కూడా ఆమెదే. చిన్న వయసులో పాటలు పాడుతున్న ఈమెని బాల సరస్వతి అని పిలిచేవారు.

**సినిమాల్లో...**

సతీ అనసూయ (1936) సినిమాలో తొలిసారి సరస్వతి పాట పాడారు. తెలుగుతో పాటు తమిళ, కన్నడ, హిందీ భాషల్లోనూ అనేక పాటలు ఆలపించారు. దాదాపు రెండువేలకి పైగా పాటలు పాడిన గొప్ప చరిత్ర ఆమెది. తెలుగులో తొలి నేపథ్య గాయని రికార్డు కూడా తనదే. భక్త ధ్రువ, ఇల్లాలు, రాధిక వంటి పలు తెలుగు చిత్రాలతో పాటు తమిళ సినిమాల్లోనూ ఆమె నటించారు. 1944 నాటికి తిరిగి మద్రాసు చేరుకున్న బాలసరస్వతికి కోలంక రాజావారితో వివాహం చేశారు. పెళ్లి తరువాత కూడా తన పాటల ప్రవాహానికి అడ్డురానని మాట ఇచ్చిన భర్త ఆ తరువాత ఆమెపై నిర్బంధం పెట్టారు. సరస్వతి పాడిన హిట్‌సాంగ్స్ గురించి ప్రస్తావిస్తూ తన ఫొటోతో ఓ పత్రికలో అచ్చయ్యింది. ఆ రోజుల్లో అది అవమానంగా భావించిన రాజావారు ఆమె ఇక పాటలు పాడకూడదని షరతు పెట్టారు. పెళ్లి తర్వాత సినిమాల్లో పాడటం మానేశారు. కానీ గొంతు సవరించుకోవడం ఆపలేదు. పుట్టింటికి వచ్చినప్పుడల్లా పాటలు పాడేవారు. ప్రసిద్ధ సంగీత దర్శకులు ఎస్. రాజేశ్వరరావుతో కలిసి ఎన్నో లలిత గీతాలు పాడారు. దేవులపల్లి కృష్ణశాస్త్రి, బసవరాజు అప్పారావు, ఆరుద్ర, ఇంద్రగంటి హనుమచ్ఛాబాలాంత్రపు రజనీకాంతారావు రచించిన ఎన్నో గేయాలు రేడియోలో పాడారు. సినారె తెలుగులోకి అనువదించిన మీరాభజన్ గీతాలను ఆలపించారు. కొన్ని లలిత గీతాలను ఎంచుకుని స్వీయ సంగీత దర్శకత్వం వహించి రాధా మాధవం సీడీ విడుదల చేశారు. అలా చివరి వరకు పాడుతూనే ఉన్నారు.

ఫస్ట్ రికార్డు పాడేటప్పటికి రావు బాలసరస్వతి వయస్సు కేవలం ఆరేళ్ళు. ఆ వయసులో దక్షి ణాదిన పాడిన మొదటి గాయని సరస్వతి. ఇదొక్కటే కాదు, ఎన్నో ఘనతలు ఆమె సొంతం. తొలి గ్రామఫోన్ రికార్డు పాడింది ఆవిడే. తొలి ప్లేబ్యాక్ సింగర్ ఆవిడే. తొలిసారిగా లలిత సంగీతాన్ని ప్రారంభించింది కూడా ఆవిడే. ఇవన్నీ పదిహేనేళ్ళ వయస్సు లోపే సాధించారు.

బాలసరస్వతి మృతికి తెలుగు సినీ పరిశ్రమకు చెందిన పలువురు పెద్దలు, ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె మృతిపట్ల తెలుగు చిత్రసీమ సంతాపం వ్యక్తం చేసింది. సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, నేపథ్య గాయకులు నాగూరు బాబు, ఉపద్రష్ట సునీత, గీతామాధురి, మండలి బుద్ధప్రసాద్, గుమ్మడి గోపాలకృష్ణ తదితరులు సంతాపం వ్యక్తం చేసారు.



## తమ్ముని చావుచూసి ఆగిన అక్క గుండె

### - మరణంలోనూ వీడని అక్కాతమ్ముళ్ళ బంధం

**చౌడేపల్లి, అక్టోబరు 15 ప్రభాతవార్త:** అన్నింటికంటే పేగు బంధాన్ని ఉత్తమమైనది. నలుగురు ఆడపిల్లలకు ఒకడే మగబిడ్డని చిన్నతనం నుంచి తమ్ముణ్ని అల్లారు ముద్దుగా చూసిందా సోదరి... అలాంటి తమ్ముడు ఆకస్మికంగా మృతి చెందిన విషయాన్ని జీర్ణించుకోలేక పోయిందా అక్క... మృతదేహాన్ని చూసిన వెంటనే గుండె పగిలి అక్కడే ప్రాణాలు విడిచింది. ఈ విషాదకరమైన సంఘటన చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలం పెద్దయల్లకుంట్ల పంచాయతీ చెడుగుట్లపల్లిలో చోటు చేసుకొంది. గ్రామంలోని ఓబులప్ప, గుంటెమ్మలకు నలుగురు ఆడపిల్లలు, ఒక మగ పిల్లడు జన్మించారు. వారిలో గంగరాజు(45) చివరి వాడు. కాగా జయమ్మ(55) అందరికంటే పెద్దావిడ. తల్లిదండ్రులు మరణించడంతో అందరి బాధ్యతలను జయమ్మ మరికొందరు అక్కాచెల్లెళ్ళు చూసుకొంటూ వచ్చారు. ముఖ్యంగా గంగరాజు అంటే చిన్నతనం నుంచి వారందరికీ మమకారం ఎక్కువగా వుండేది. ఈక్రమంలో గంగరాజు క్యాన్సర్ బారిన పడ్డాడు. వ్యాధి తీవ్రత అధికం కావడంతో మరణించాడు. దీంతో సోమల మండలం సోమాదిగుట్టపల్లిలో వున్న జయమ్మ సోదరుడి మరణవార్త విని వెంటనే అమ్మగారిళ్ళు చెడుగుట్లపల్లికి చేరుకొంది. గంగరాజు మృతదేహాన్ని చూసి రోదిస్తూ కుప్పకూలి పడిపోయింది. గుర్తించిన బంధువులు ఆమెను స్థానిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మార్గమధ్యలోనే జయమ్మ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఒకే పేగును తెంచుకొని పుట్టిన బంధం చావులోనూ వీడలేదని గ్రామస్తులు, బంధువులు దుఃఖసాగరంలో మునిగిపోయారు. కాగా జయమ్మ మృతదేహానికి సోమాదిగుట్టపల్లిలో అంత్యక్రియలు నిర్వహించారు.

## అమరావతిలో రాజభవన్ నిర్మాణం రూ.212 కోట్లు మంజూరు

**విజయవాడ, అక్టోబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతిలో రాజ్‌భవన్ నిర్మాణానికి రూ.212.22 కోట్లు మంజూరుచేస్తూ మున్సిపల్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 8న జరిగిన సీఆర్డీఏ 53వ అథారిటీ సమావేశంలో ఆ మేరకు నిర్ణయం తీసుకున్నారు. అనంతరం సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రి మండలి సమావేశంలోను ఈ అంశంపై ఆమోదం లభించింది,. గవర్నర్ రెసిడెన్స్ కాంప్లెక్స్ లో గవర్నర్ నివాస సముదాయం, సమావేశ మందిరం, గవర్నర్ కార్యాలయం, రెండు అతిథి గృహాలు, ఆరు ఆఫీసు క్వార్టర్ల నిర్మాణాలు చేపట్టనున్నారు. రాజ్‌భవన్‌ను కుడా నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

## కోనసీమలో దారుణం

### ఇద్దరు పిల్లలను చంపి తండ్రి ఆత్మహత్య

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 15 ప్రభాతవార్త:** అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆలమూరు మండలం, మడికి శివారులోని చిలకపాడు గ్రామంలో బుధవారం రాత్రి హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. స్థానికంగా సెలూన్ షాప్ నిర్వహిస్తున్న పావులూరి కామరాజు అలియాస్ చంటి (36) తన ఇద్దరు చిన్నారులను విషం తాగించి, అనంతరం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చంటి భార్య నాగదేవి ఐదేళ్ల క్రితం ఆత్మహత్య చేసుకుంది. ఆ ఘటనపై అప్పటినుంచి కోర్టులో కేసు నడుస్తుండగా, ఇటీవలే రాజీ కుదిరిందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఏమైందో తెలియదు కానీ, బుధవారం రాత్రి అయిదవ తరగతి చదువుతున్న కుమారుడు అభిరామ్ (11), ఒకటవ తరగతి చదువుతున్న త్రినాథ్ గౌతమ్ (8)లకు పురుగుమందు తాగించి, అనంతరం ఫ్యాన్‌కు ఉరివేసుకుని చంటి ప్రాణాలు తీసుకున్నాడు. ఈ ఘటనకు సంబంధించి చంటి ఓ వీడియో రికార్డు చేసినట్లు సమాచారం. విషయం తెలిసిన వెంటనే రావులపాలెం రూరల్ సిఐ సి.హెచ్. విద్యాసాగర్, ఆలమూరు ఎస్సై జి.నరేష్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఐద్వా రాష్ట్ర కార్యదర్శిగా సావిత్రి ఏకగ్రీవ ఎన్నిక




**అనంతపురం, అక్టోబరు 15 ప్రభాతవార్త బ్యూరో:** మహిళా సమస్యలపై సమస్యల పోరాటాల నిర్వహించిన మహిళా నాయకురాలు సావిత్రి ఐద్వా రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతపురానికి చెందిన సావిత్రి రాష్ట్ర కార్యదర్శి పదవికి ఎంపిక కావడం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనంతపురం ఎంకేఎం ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన ఐద్వా 16వ రాష్ట్ర మహాసభలు సందర్భంగా 57 మందితో నూతన రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయింది. కరువు జిల్లా అనంతపురం నుండి నూతన రాష్ట్ర కార్యదర్శిగా సావిత్రి ఎన్నికైన శుభ సందర్భంగా మహిళా నాయకులు, ప్రజా సంఘాల నాయకులు ఉద్యమ అభినందనలు తెలియజేశారు.

## దుర్గమ్మవారి ఆలయంలో ఆధ్యాత్మికతకు ప్రాధాన్యం



**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 15 ప్రభాతవార్త:** దుర్గమ్మవారిని దర్శించుకోవటానికి వచ్చే భక్తులకు ఆధ్మాత్మిక వాతావరణ వెల్లివిరిసేలా చర్యలు తీసుకుంటున్నామని ఇఒ వికె శీనా నాయక్ తెలిపారు. బుధవారం ఆయన ఆలయ ప్రాంగణ మంతా పర్యటించారు. ఈ సందర్భంగా రాజగోపురం వద్ద వున్న ప్రథమ వైద్య కేంద్రం అభివృద్ధికి చర్యలు తీసుకో వాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. అలాగే యాగశాల వద్ద అన్ని రకాల పూజాదికాలు నిర్వహించడానికి తగు చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. రాబోయే కార్తీక మాసానికి సంబంధించిన పూజలన్నీ లక్షకుంకుమార్చన సహా పూజామండపంలో నిర్వహిస్తామన్నారు. భక్తులు కొబ్బరికాయలు కొట్టే చోటును శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయం వద్దకు మార్పు చేశామన్నారు. ప్రస్తుతం కొబ్బరికాయలు కొట్టేచోట కొంత దుర్వాసన వస్తున్నట్లు భక్తులు అసౌకర్యానికి గురవుతున్నట్లు చేసిన సూచనలప్రకారం ఈ మార్పు చేశామన్నారు. శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయం మరింత సుందరంగా తీర్చిదిద్దటానికి ఇఒ పలు సూచనలు చేశారు. మరింత ఆధ్యాత్మిక శోభలీనేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. దుర్గమ్మవారి ఆలయంలోజరిగే నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన జి మంగపతి దంపతులు రూ.1,01,116ల విరాళాన్ని బుధవారం అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం దుర్గమ్మవారి ప్రసాదాలు, జ్ఞాపిక, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలందించారు.

## ఎసిబికి పట్టుబడ్డ ఆడిటింగ్ సిబ్బంది




**అనంతపురం, అక్టోబరు 15 ప్రభాతవార్త బ్యూరో:** పెన్షనర్ నుంచి లంచం తీసు కుంటూ ఆడిటింగ్ సిబ్బంది ఎసిబికి పట్టు బడ్డారు. అనంతపురం జిల్లా పరిషత్ ప్రాంగ ణంలో ఆడిటింగ్ విభాగంలో సీనియర్ ఆడిటర్ లక్ష్మినారాయణ, అటెండర్ నూర్‌లు బుధ వారం ఎసిబి అధికారులకు పట్టు బడ్డారు. ఎసిబి డిఎస్పీ సోమన్న తెలిపిన వివరాల మేరకు.. నగరంలోని రాజేంద్ర మున్సిపల్ హైస్కూల్‌లో సీనియర్ అసి స్టెంట్‌గా పనిచేస్తున్న శ్రీనివాసులు మే 31న రిటైర్డ్ అయ్యారు. తన పెన్షన్ ఫైల్ జడ్పి ప్రాంగణంలోని ఆడిటింగ్ విభాగానికి చేరగా ఫైల్ క్లియర్ చేసేందుకు సీనియర్ ఆడిటర్ లక్ష్మినారాయణ రూ.10 వేలు డిమాండ్ చేశారు. తన ఆరోగ్య పరిస్థితిని వివరించినా లక్ష్మినారాయణ డబ్బు ఇస్తేనే పని జరుగు తుందంటూ డిమాండ్ చేసి చివరకు రూ.8 వేలు చెల్లించాలన్నారు. దీంతో బాధితుడు శ్రీనివాసులు లంచం ఇచ్చేందుకు ఇష్టపడక, తమను సంప్ర దించారన్నారు. మధ్యవర్తుల సమక్షంలో బుధవారం సాయంత్రం బాధితుడు శ్రీనివాసులు లక్ష్మినారాయణకు డబ్బు ఇచ్చేందుకు వెళ్లగా అటెండర్ నూర్‌కు ఇవ్వాలని సూచించారన్నారు. అటెండర్ నూర్ తీసుకుని సీనియర్ ఆడిటర్ లక్ష్మినారా యణకు అందజేస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా ఇద్దరిని పట్టుకున్నా మన్నారు. నిందితులను విచారణ అనంతరం ఎసిబి కోర్టుకు హాజరు పరుస్తామని ఆయన పేర్కొన్నారు. దాడుల్లో ఎసిబి ఎస్‌ఐలు హమిద్‌ఖాన్, జయమ్మ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# సహజ సంచలనం

## యుఎస్ ఓపెన్ మాజీ చాంప్ ఓటమి

**న్యూఢిల్లీ:** యూఎస్ ఓపెన్ మాజీ చాంపియన్‌పై భారత్‌కు చందిన యామలపల్లి సహజ సంచలన విజయం సాధించింది. బుధవారం జరిగిన డబ్ల్యూటిఏ 125 అబిర్తో టాంపికో తొలి రౌండ్‌లో భారత క్రీడాకారిణి సహజ మాజీ యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ ఛాంపియన్ స్లోన్ స్టీఫెన్స్‌ను ఓడించింది.

ప్రపంచ ర్యాంక్‌లో 347వ స్థానంలో ఉన్న సహజ, మాజీ ప్రపంచ ర్యాంక్‌లో 3వ స్థానంలో గల స్లోన్‌పై 6-2, 6-2 తేడాతో వరుస సెట్లలో విజయం సాధించింది. 24 ఏళ్ల భారత క్రీడాకారిణి మొదటి సెట్‌లోని రెండవ గేమ్‌లోనే స్టీఫెన్స్ సర్వీస్‌ను బ్రేక్ చేస్తూ ఆధిపత్యం చెలాయించింది. నాల్గవ గేమ్‌లో ఆమె మళ్ళీ బ్రేక్ చేసి 4-0 ఆధిక్యంలో నిలిచింది. ఐదవ గేమ్‌లో స్టీఫెన్స్ ఒక గోల్ సాధించగలిగింది. ఎనిమిదో గేమ్‌లో సహ జా మళ్లీ బ్రేక్ చేసి మొదటి సెట్‌ను 6-2 తేడాతో గెలుచుకుంది. కాగా 2017యుఎస్ ఓపెన్ ఛాంపియన్ సహజ ఒకదాన్ని వెనక్కి తీసుకునే ముందు 5-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లడంతో రెండవ సెట్ కూడా ఇదే తరహాలోసాగింది.సహజా ఎనిమిదోగేమ్‌లో మరోసారిబ్రేక్ పాయింట్‌ను గెలుచుకుని, రెండవ సెట్‌ను 6-2 తేడాతో గెలుచుకుంది మరియు మ్యాచ్‌ను గంటా 12 నిమిషాల్లో ముగించింది. సహజా తదుపరి మ్యాచ్‌లో గురువారం రెండో సీడ్ పెట్రా మార్కింకోతో తలపడనుంది.



# ఫిఫా వరల్డ్ కప్ క్వాలిఫయర్స్‌లో..

## ఆల్ టైమ్ లీడింగ్ స్కోరర్‌గా రొనాల్డో



**న్యూఢిల్లీ:** ప్రపంచ కప్ క్వాలిఫయర్స్‌లో క్రిస్టియానో రొనాల్డో ఆల్ టైమ్ టాప్ స్కోరర్‌గా నిలిచాడు. పోర్చుగల్ స్ట్రైకర్ క్రిస్టియానో రొనాల్డో బుధవారం నాడు హంగేరీతో జరిగిన 2026 క్వాలిఫైయర్‌లో రెండుసార్లు గోల్ చేయడం ద్వారా ఫిఫా ప్రపంచ కప్ క్వాలిఫైయింగ్ చరిత్రలో ఆల్ టైమ్ లీడింగ్ గోల్ స్కోరర్‌గా నిలిచాడు. రొనాల్డో 22వ నిమిషంలో నెల్సన్ సెమెడో ఇచ్చిన క్రాస్‌ను ముగించి, పోర్చుగల్‌ను సమం చేశాడు, ఆ తర్వాత నునో మెండిస్ గోల్ చేసి ఆతిథ్య జట్టును 2-1 ఆధిక్యంలో ఉంచాడు. దీంతో 40 ఏళ్ల ఫార్వర్డ్ తన 40వ మరియు 41వ క్వాలిఫైయింగ్ గోల్స్ సాధించి, 1998 నుండి 2016 మధ్య 39 గోల్స్ చేసిన మాజీ గ్వాటెమాల అంతర్జాతీయ కార్లోస్ రూయిజ్‌ను అధిగమించాడు. ప్రపంచ కప్ క్వాలిఫయర్స్ చరిత్రలో టాప్ 3 గోల్స్ చేసిన ఆటగాళ్ల జాబితాలో క్రిస్టియానో రొనాల్డో, పోర్చుగల్ 41 గోల్స్, కార్లోస్ రూయిజ్ గ్వాటెమాల 39 గోల్స్, లియోనెల్ మెస్సీ, అర్జెంటీనా 36 గోల్స్‌తో ఉన్నారు.

# టెస్ట్‌లో పాకిస్థాన్ గెలుపు

## 93 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా ఓటమి


**న్యూఢిల్లీ:** 2025-27 సీజన్‌లో పాకిస్తాన్ శుభారంభం చేసింది. సొంతగడ్డపై దక్షిణాఫ్రికాతో తొలి టెస్ట్ మ్యాచ్‌లో ఘన విజయం సాధించింది. లాహోర్‌లో బుధవారం జరిగిన తొలి టెస్టులో స్పిన్‌కు అనుకూలించే పిచ్‌పై రాణించి పర్యాటక సఫారీ జట్టును 93 పరుగుల తేడాతో ఓడించి తద్వారా డబ్ల్యూటిసి తాజా ఎడిషన్‌లో తొలి గెలుపు నమోదు చేసింది.



విజయానికి 277 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించిన ఆతిథ్య జట్టు, ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ నాలుగో రోజు 183 పరుగులకు ఆలౌటైంది. రెండు జట్ల నుండి స్పిన్నర్లు 34 వికెట్లు పడగొట్టారు. కేవలం ఆరు వికెట్లు మాత్రమే ఫాస్ట్ బౌలర్లకు దక్కాయి. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా ఎడమచేతి వాటం బౌలర్ సెనురాన్ ముత్తుసామి 174 పరుగులకు 11 వికెట్లు తీసుకున్నాడు. పాకిస్తాన్ తన తొలి ఇన్నింగ్స్‌లో 378 పరుగులు చేయగా, దక్షిణాఫ్రికా 269 పరుగులు చేసింది. ఆతిథ్య జట్టు తన రెండవ ఇన్నింగ్స్‌లో 167 పరుగులకు కుప్పకూలింది. లంచ్ సమయానికి టూరిస్ట్ ఆరు వికెట్లకు 137 రన్స్ చేసిన తదుపరి సాజిద్ ఖాన్ ముత్తుసామిని 6 రన్స్‌కు అవుట్ చేశాడు. పేసర్ షాహీన్ షా అఫ్రిది కైల్ వెర్రెయిన్ (19), ప్రెనెలన్ సుబ్రాయెన్ (8), కగిసో రబాడ (6)లను అవుట్ చేసి 33 పరుగులకు 4 వికెట్లు పడగొట్టాడు. బ్రెవిస్ 6 ఫోర్లు, 2 సిక్సర్లతో దూకుడుగా కెరీర్‌లో అత్యుత్తమ 54 రన్స్‌కు చేరుకున్నాక నోమన్ అతనిని బౌల్డ్ చేశాడు. సాజిద్ లంచ్ ముందు 45 పరుగులు చేసి బద్దలు కొట్టాడు. పాకిస్తాన్ జట్టు తొలి ఓవర్లోనే ఫాస్ట్‌బౌలర్ షాహీన్ ద్వారాదెబ్బకొట్టింది. అతను టోనీ డిజోర్జిని 16పరుగులవద్ద ఔట్ చేశాడు.

# ఆసిస్ పర్యటనకు టీమిండియాలో కొత్త ప్లేయర్లు

## తొలిసారి అంతర్జాతీయ అరంగేట్రం



**న్యూఢిల్లీ:** భారత్, వెస్టిండీస్ మధ్య టెస్ట్ సిరీస్ ముగిసింది. టీం ఇండియా ఇప్పుడు ఆస్ట్రేలియా పర్యటనకు బయలు దేరనుంది. రెండు జట్లు అక్టోబర్ 19 నుండి ప్రారంభమయ్యే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో ఆడతాయి. తర్వాత ఐదు టి20 అంతర్జాతీయ మ్యాచ్‌లు కూడా జరుగుతాయి. రెండు సిరీస్‌లకు భారత జట్టును ప్రకటించారు. ఈ పర్యటనలో అంతర్జాతీయ మ్యాచ్ ఆడని ఆరుగురు భారతీయ ఆటగాళ్ల తొలిసారి ఆస్ట్రేలియాలో అడుగుపెడుతున్నారు. వీరిలో తిలక్ వర్మ టీ20 క్రికెట్‌లో భారత జట్టుకు కీలక బ్యాట్స్‌మన్‌గా మారాడు. ఆసియా కప్ ఫైనల్‌లో భారత దేశం తరపున మ్యాచ్‌విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడాడు. ఈ ఫార్మాట్‌లో అతను రెండు సెంచరీలు కూడా చేశాడు. అయితే, ఇది అతని మొదటి ఆస్ట్రేలియా పర్యటన అవుతుంది. రింకు సింగ్ ఇంతకు ముందు ఆస్ట్రేలియాతో ఆడాడు, కానీ ఇది అతని మొదటి పర్యటన అవుతుంది. రింకు 2023లో టీమిండియాలో అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత జట్టు టెస్ట్ సిరీస్ ఆడటానికి ఆస్ట్రేలియాకు వెళ్లినా రింకు ఇంకా ఆ ఫార్మాట్‌లో అరంగేట్రం చేయలేదు. ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్‌కు వరుణ్ చక్రవర్తి గట్టి పోటీ ఇస్తాడు. అతను కేవలం 24 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లోనే 40 వికెట్లు పడగొట్టాడు. ఆసియా వెలుపల, అతను దక్షిణాఫ్రికాలో మాత్రమే అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. అక్కడ అతను నాలుగు టీ20లలో 12 వికెట్లు పడగొట్టాడు. అభిషేక్ శర్మ ప్రస్తుతం ప్రపంచ నంబర్ వన్ టీ20 బ్యాట్స్‌మన్ కాకుండా మొదటి బంతి నుంచే దాడి చేస్తాడు. బౌలర్లలో అతన్ని భయంకరమైన లక్ష్యంగా మారుస్తాడు. అయితే ఆస్ట్రేలియా పెద్ద మైదానాల్లో సిక్సర్లు కొట్టడం అభిషేక్‌కు సవాలుగా ఉంటుంది. అలాగే జితేష్ శర్మ భారత టీ20 జట్టులో బ్యాకప్ వికెట్ కీపర్‌గా పనిచేస్తున్నాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఐపీఎల్ విజయంలో జితేష్ కీలక పాత్ర పోషించాడు. అయితే, అతను జనవరి 2024 నుండి భారతదేశం తరపున టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో ఆడలేదు. శివం దూబే 2019 లో భారత జట్టులోకి అరంగేట్రం చేశాడు. అయినప్పటికీ, అతను ఇంకా ఆస్ట్రేలియాలో ఆడలేదు. 41 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో, దూబే 419 పరుగులు చేసి 18 వికెట్లు పడగొట్టాడు.

# వరల్డ్ ఛాంపియన్‌షిప్ ప్రీక్వార్టర్ ఫైనల్స్‌కు తన్వీ, రక్షిత, ఉన్నతి

**న్యూఢిల్లీ:** ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్-2025లో భారత్ మహిళా షట్లర్లు టాప్ సీడ్ తన్వి శర్మ, ఉన్నతి హుడా, రక్షిత శ్రీ రామ్‌రాజ్ 16వ రౌండ్‌కు దూసుకెళ్లారు. పురుషుల సింగిల్స్ విభాగంలో ప్రీక్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించిన ఏకైక భారత షట్లర్‌గా తలసిల జ్ఞాన దత్తు నిలిచాడు. గౌహతిలో బుధవారం జరిగిన ఈ ఛాంపియన్‌షిప్‌లో తన్వి, ఉన్నతి, రక్షిత ప్రీక్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. తన్వి ఇండోనేషియాకు చెందిన ఓయి వినార్టోను 15-12, 15-7 తేడాతో, ఉన్నతి 15-8, 15-5 తేడాతో అమెరికాకు చెందిన అలిస్ వాంగ్‌ను, రక్షిత సింగపూర్‌కు చెందిన ఆలియా జకారియాపై 11-15, 15-5, 15-8 తేడాతో గెలిచారు. బాలుర సింగిల్స్ విభాగంలో జ్ఞాన దత్తు మాత్రమే భారత్‌కు ఆశాకిరణంగా నిలిచాడు. అతడు 15వ సీడ్ సూర్యాక్ష్ రావత్‌ను 32 మందితో కూడిన ఆల్ ఇండియన్ రౌండ్‌లో 11-5, 15-6, 15-11 తేడాతో ఓడించాడు. అలాగే మిక్స్‌డ్ డబుల్స్‌లో భవ్య ఛబ్రా-విశాఖ టోప్పో జోడీ కూడా తదుపరి రౌండ్‌కు చేరుకుంది. 14వ సీడ్ భారత ద్వయం డెన్మార్క్‌కు చెందిన అస్కే రోమర్-జాస్మిన్ విల్లిస్ జోడీల చివరి పోరాటాన్ని 15-13, 15-11తో ఓడించాల్సి వచ్చింది. తదుపరి రక్షిత జకారియా 2-12 ఆధిక్యాన్ని నిలిపింది. 18 ఏళ్ల ఆమె ఆ తర్వాత అంతరాన్ని తగ్గించగలిగింది. తనకు అనుకూలంగా ఉండటంతో రక్షిత ఆటను తన ఆధీనంలోకి తీసుకుని తదుపరి రెండు గేమ్‌లను చాలా సులభంగా గెలిచి 32 నిమిషాల్లో మ్యాచ్‌ను ముగించింది.



# ఆర్బీఐ ఆదేశించినా తీరుమారని చెక్కుల క్లియరెన్స్!

వాణిజ్యం



**న్యూఢిల్లీ, అక్టోబరు 15:** చెక్కులను ఒక్క రోజులోనే క్లియర్ చేసి ఖాతాదారులకు వేగవంతమైన సేవలు అందించాలన్న ఆర్‌బీఐ సదుద్దేశం బెడిసికొట్టింది. ఈ నెల 4వ తేదీ నుంచి అమల్లోకి తెచ్చిన కొత్త చెక్ ట్రంకేషన్ సిస్టమ్ (సీటీఎస్) సాంకేతిక సమస్యలతో విఫలమై, దేశవ్యాప్తంగా ఖాతాదారులకు తీవ్ర ఇబ్బందులు సృష్టిస్తోంది. రోజుల తరబడి చెక్కులు క్లియర్ కాకపోవడంతో ఏపీ, తెలంగాణ సహా దేశవ్యాప్తంగా వేల కోట్ల రూపాయల లావాదేవీలు స్తంభించిపోయాయి. గతంలో చెక్కు క్లియరెన్స్‌కు రెండు రోజులు పట్టేది. అయితే, సీటీఎస్ విధానంతో అదే రోజు క్లియరింగ్ పూర్తవుతుందని ఆర్బీఐ ప్రకటించడంతో అంతా హర్షం వ్యక్తం చేశారు. కానీ, ఆచరణలో పరిస్థితి తలకిందులైంది. చెక్కు జారీ చేసిన వారి ఖాతా నుంచి డబ్బు డెబిట్ అవుతున్నా, స్వీకరించాల్సిన వారి ఖాతాల్లో ఐదారు రోజులైనా జమ కావడం లేదని వినియోగదారులు లబోదిబోమంటున్నారు. దీనిపై బ్యాంకులను సంప్రదిస్తే, సాఫ్ట్‌వేర్ అప్‌డేషన్ జరుగుతోందంటూ ఎస్ఎంఎస్‌లు పంపి చేతులు దులుపుకుంటున్నాయని వారు ఆరోపిస్తున్నారు. ఈ గందరగోళానికి ప్రధాన కారణం బ్యాంకుల సాఫ్ట్‌వేర్‌కు, సీటీఎస్ వ్యవస్థకు మధ్య సరైన అనుసంధానం లేకపోవడమేనని తెలుస్తోంది. చెక్కులపై ఉన్న కొన్ని అంకెలు, కోడ్‌లను కొత్త సిస్టమ్ సరిగ్గా గుర్తించలేకపోతోంది. దీంతో సిబ్బంది వాటిని మళ్లీ మాన్యువల్‌గా పరిశీలించి ప్రాసెస్ చేయాల్సి వస్తుండటంతో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీనికి తోడు, ఈ కొత్త విధానంపై బ్యాంకు సిబ్బందికి పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వకపోవడం కూడా సమస్యను మరింత జఠిలం చేసింది. ఈ ఇబ్బందులతో విసిగిపోయిన వ్యాపార సంస్థలు చెక్కులను నిరాకరించి, నెఫ్ట్ లేదా ఆర్‌టీజీఎస్ ద్వారా చెల్లింపులు చేయాలని ఖాతాదారులను కోరుతున్నాయి. మొత్తం మీద, వేగవంతమైన సేవలే లక్ష్యంగా ప్రవేశపెట్టిన సీటీఎస్ ప్రస్తుతం ఖాతాదారులకు చుక్కలు చూపిస్తూ, బ్యాంకింగ్ వ్యవస్థకు పెను సవాలుగా మారింది. కొన్ని బ్యాంకుల్లో అయితే చెక్కుల క్లియరెన్స్ పక్షం రోజులు దాటినా కావడంలేదు.

# రెండురోజుల నష్టాలనుంచి లాభాల్లోకి సెన్సెక్స్ నిఫ్టీ

**ముంబయి, అక్టోబరు 15:** రెండురోజుల నష్టాలనుంచి స్టాక్ మార్కెట్లు లాభాల్లోకి మారాయి. గ్లోబల్ సెంటిమెంట్ బలపడటం, దేశీయంగా ద్రవ్యోల్బణం దిగిరిఆవడం వంటి సెన్సెక్స్,నిఫ్టీలకు మద్దతునిచ్చాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 575.45 పాయింట్లు పెరిగి 82,605.43 వద్దముగిస్తే నిఫ్టీ 50 సూచీ 178.05 పాయింట్లుపెరిగి 25,323.55 వదనద స్థిరపడింది. గడచిన రెండు సెషన్లలో సెన్సెక్స్ 0.57శాతం, నిఫ్టీ 0.55శాతం క్షీణించిన సంగతి తెలిసిందే. ఆర్థికరంగ షేర్లు భారీగాపెరిగాయి. బజాజ్‌ఫైనాన్స్ 4.03శాతం, బజాజ్ ఫిన్‌సెర్వ్ 3.18శాతం, ఎల్అండ్‌టి 2.23శాతం వంటివినిఫ్టీలో పెరిగాయి. మార్కెట్‌పరంగా బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచీ 1.07శాతం పెరిగింది. స్మాల్‌క్యాప్ సూచీ కూడా 0.78శాతంపెరిగినట్లు స్పష్టం అవుతోంది.








# వడ్డీరేట్లు సవరించిన ఎస్‌బిఐ

**ముంబయి, అక్టోబరు 15:** దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్‌భారతీయ స్టేట్ బ్యాంక్ అక్టోబర్ నెలకు సంబంధించి కీలక రుణ రేట్లను ప్రకటించింది. ఇది అంతకుముందుతో పోలిస్తే ఏం మారలేదు. ఇక్కడ రెపో లింక్డ్ లెండింగ్ రేట్లకు సంబంధించి.. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్లు ఎంటే వ్యయాధారిత రుణవడ్డీరేటు, ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లింక్డ్ రేట్లను మార్చలేదు. స్థిరంగానే ఉంచుతున్నట్లు వెల్లడించింది. ఈ వడ్డీ రేట్లు ఇప్పుడు అక్టోబర్ 15 నుంచే అమల్లోకి వస్తున్నట్లు బ్యాంక్ తన వెబ్‌సైట్‌లో పేర్కొంది. ఆర్బీఐ ఇటీవల కీలక రెపో రేట్లను యథాతథంగానే ఉంచిన సంగతి తెలిసిందే. దీంతో బ్యాంకులు కూడా రుణ రేట్లను పెద్దగా మార్చట్లేదు. ఎస్బీఐ రుణ ఆధారిత వడ్డీ రేట్లు ఎంసీఎల్ఆర్ 7.90 శాతం నుంచి 8.85 శాతంగా ఉన్నాయి. ఓవర్‌నైట్, ఒక నెల ఎంసీఎల్ఆర్ 7.9 శాతంగా ఉంది. 3 నెలల ఎంసీఎల్ఆర్ 8.30 శాతంగా ఉంది. 6 నెలల ఎంసీఎల్ఆర్ 8.65 శాతంగా ఉంది. ఇక బ్యాంక్ ఏడాది ఎంసీఎల్ఆర్ 8.75శాతంగా ఉంది. చాలావరకు కన్జూమర్‌లోన్స్ ఈ ఏడాది ఎంసీఎల్ఆర్‌తోనే లింక్ అయి ఉంటాయి. రెండేళ్ల ఎంసీఎల్ఆర్ 8.8 శాతంగా ఉండగా.. మూడేళ్ల ఎంసీఎల్ఆర్ 8.85 శాతంగా ఉంది. ఆర్బీఐ తన ఎంపిసి 3 సమీక్షల్లో కలిపి ఏకంగా 100 బేసిస్ పాయింట్లు వడ్డీ రేట్లు తగ్గించింది. దీంతో 6.50 శాతం నుంచి 5.5 శాతానికి చేరింది. ఇప్పటికీ కొన్ని బ్యాంకులు, ఇతర స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గిస్తున్నా యి. ఎంసీఎల్ఆర్ అంటే వేర్వేరు ఫ్లోటింగ్ రేట్ లోన్లపై వడ్డీ రేట్లను నిర్ణయించేందుకు ఉద్దేశించింది.ముఖ్యంగా పర్సనల్‌లోన్, హోంలోన్, వెహికిల్‌లోన్స్ వడ్డీరేట్లను ఇదే నిర్ణయిం చింది. అన్ని బ్యాంకులు ఒకే విధానాన్ని పాటించాలన్న ఉద్దేశంతో ఆర్బీఐ.. ఎంసీఎల్ఆర్ విధానం తీసుకొచ్చింది. ఇక్కడ ఎంసీఎల్ఆర్ అంటే బ్యాంకులు లోన్లపై వసూలు చేసే కనీస వడ్డీరేటు అన్నమాట. ఇంతకంటే తక్కువ వడ్డీకి లోన్లు ఇవ్వకూడదు. ఎస్బీఐ హోం లోన్ వడ్డీ రేట్లు 7.50% ాతం నుంచి 8.70 శాతంగా ఉన్నాయి. టాప్ అప్ హోం లోన్ వడ్డీ రేట్లు 8 10.75 శాతంగా ఉన్నాయి. ఇవిఆగస్ట్1 నుంచే అమల్లో ఉన్నాయి.హోంలోన్ ప్రాసెసింగ్ ఫీజు లోన్ మొత్తంలో 0.35%గా ఉంది.కనీసం రూ.3వేలు గరిష్టంగా 12వేలు ప్లస్‌జీఎస్టీగా ఉంది.

# హెచ్‌ఆర్ విభాగంలో అమెజాన్ ఉద్వాసనకు రెడీ!

## ఎఐ వినియోగంపై భారీ పెట్టుబడులే కారణం



**ముంబయి, అక్టోబరు 15:** ప్రముఖ ఈకామర్స్ దిగ్గజం అమెజాన్ మరోసారి ఉద్యోగుల తొలగింపునకు సిద్ధమవుతున్నది. ఈసారి సంస్థలోని మానవ వనరుల (హెచ్ఆర్) విభాగంలో దాదాపు 15 శాతం మంది ఉద్యోగులపై వేటు వేయాలని యోచిస్తున్నట్లు సమాచారం. కృత్రిమ మేధ (ఏఐ) టెక్నాలజీపై భారీగా పెట్టుబడులు పెడుతున్న నేపథ్యంలో, ఖర్చులను తగ్గించుకునే చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. అమెజాన్‌లో హెచ్ఆర్ విభాగాన్ని పీపుల్ ఎక్స్‌పీరియన్స్ టెక్నాలజీ గ్రూప్‌గా పిలుస్తారు. ప్రపంచవ్యాప్తంగా ఈ విభాగంలో 10,000 మందికి పైగా పనిచేస్తున్నారు. తాజా తొలగింపుల ప్రభావం ప్రధానంగా వీరిపైనే ఉండనుంది. హెచ్ఆర్‌తో పాటు ఇతర వినియోగదారుల వ్యాపార విభాగాల్లోనూ ఉద్యోగాల కోత ఉండే అవకాశం ఉందని సంస్థ అంతర్గత వర్గాలు వెల్లడించాయి. అయితే ఈ వార్తలపై స్పందించేందుకు అమెజాన్ ప్రతినిధి కెల్లీ నాంటెల్ నిరాకరించారు. కంపెనీ కార్యకలాపాల్లో ఏఐ వాడకాన్ని పెంచేందుకు అమెజాన్ భారీగా సన్నాహాలు చేస్తోంది. ఏఐ ఆధారిత డేటా సెంటర్లు, క్లౌడ్ కంప్యూటింగ్ సౌకర్యాల కోసం 2025లో 100 బిలియన్ డాలర్లకు పైగా ఖర్చు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ పెట్టుబడులకు అనుగుణంగా ఉద్యోగుల ఖర్చులను తగ్గించుకొని, సామర్థ్యాన్ని పెంచుకోవడమే లక్ష్యంగా ఈ లేఆఫ్స్‌కు శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. సీఈవో ఆండీ జెస్సీ నేతృత్వంలో 2022 చివరి నుంచి ఇప్పటివరకు కార్పొరేట్ కార్యాలయాల్లో సుమారు 27,000 మంది ఉద్యోగులను అమెజాన్ తొలగించింది. మెటా, గూగుల్ వంటి ఇతర టెక్ దిగ్గజాలు కూడా ఇదే బాటలో నడిచిన విషయం తెలిసిందే. గత జూన్‌లో ఉద్యోగులకు పంపిన ఒక మెమోలో సీఈవో ఆండీ జెస్సీ ఏఐ ప్రాధాన్యతను నొక్కిచెప్పారు. ఏఐని అందిపుచ్చుకుని, దాని సామర్థ్యాలను మెరుగుపరచడంలో సహాయపడే వారు కంపెనీని పునర్నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తారు. ఏఐ వాడకం పెరిగేకొద్దీ మా కార్పొరేట్ ఉద్యోగుల సంఖ్య తగ్గుతుందని భావిస్తున్నాం" అని ఆయన స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, రానున్న పండుగల సీజన్ కోసం అమెజాన్ సుమారు 2,50,000 మంది తాత్కాలిక సిబ్బందిని నియమించుకోనుంది. ఫుల్‌టైమ్, పార్ట్‌టైమ్, సీజనల్ పద్ధతుల్లో ఈ నియామకాలు చేపట్టనుంది. వీరికి గంటకు సగటున 19 డాలర్లు చెల్లించనున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps